# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

గురువారము, మార్చి 28, 2002

11శా. స. VII స. వాల్యూం -- V నంబరు -- 4

శక సంవత్సరము - 1923, చైత్రం - 7

## FRIDAY, THE 28th MARCH , 2002

**11 L.A. VII S. VOL-- V No. - 4**

7 - CHAITRA , 1923 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా. కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎం .ఎ.సిద్దిఖి |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ డి . నరసింహులు |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ యం .పాండురంగాచార్య |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

( ఏడవ సమావేశము : ఇరవై ఎనిమిదవరోజు )

**గురువారము, మార్చి 28, 2002**

సభ ఉ. **8** గం.**30** ని. లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

----------

### విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు

4. సభా సమవక్షంలో ఉంచిన పత్రములు

    1. కృష్ణా జిల్లా, విజయవాడ మహిళా పోలీస్ స్టేషన్‌లో 6.5.1999వ తేదీన శ్రీమతి కోన కృష్ణకుమారి కస్టడీలో మరణించడంపై విచారణా సంఘం నివేదిక ప్రతి
    2. 2000-2001 సంవత్సరానికి ప్రాగాటూల్స్ లిమిటెడ్ యొక్క 37వ వార్షిక నివేదిక ప్రతి
    3. 1998-99, 1999-2000 సంవత్సరాలకు గాను హైదరాబాదు నగరపాలక సంవస్థ యొక్క పరిపాలనా నివేదికల ప్రతులు

5. కమిటీల నివేదికల సమర్పణ

    1. అనుగతచట్ట నిర్మాణ కమిటీ నివేదిక
    2. ప్రభుత్వ హామీల కమిటీ నివేదిక

6. 2002-2003వ సం .పు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

| | | | | |
|---|---|---|---|---|
| అభ్యర్థన నెం . | II | (02) | - | గవర్నరు మరియు మంత్రిమండలి |
| అభ్యర్థన నెం . | VI | (04) | - | ఎన్నికలు |
| అభ్యర్థన నెం . | XI | (11) | - | సాధారణ పరిపాలన |
| అభ్యర్థన నెం . | XXVIII | (28) | - | సమాచారం మరియు ప్రచారం |
| అభ్యర్థన నెం . | LV | (55) | - | సమాచార సాంకేతిక విజ్ఞానము మరియు కమ్యూనికేషన్లు |
| అభ్యర్థన నెం . | I | (01) | - | రాష్ట్ర శాసనమండలి |
| అభ్యర్థన నెం . | LII | (52) | - | టూరిజం |

(ప్రతిపాదించబడినవి)

7. ప్రకటనలు

    1. బి.జె.పి. శాసనసభాపక్షం ఆఫీసు బేరర్ల ఎంపిక గురించి
    2. 74వ మరియు 304వ నిబంధన క్రింద ప్రస్తావించబవలసిన అంశాల వాయిదా గురించి

8. 2001-2002 సం . నకు వ్యయపు అనుబంధ అంచనాలు

9. విద్యుత్ ఛార్జీల విషయంలో ఇంధనశాఖామంత్రి క్లారిఫికేషన్

10. ప్రభుత్వ ప్రతిపాదన

    శ్రీ నోముల నర్సింహయ్య మరియు శ్రీ సున్న రాజయ్య సస్పెన్షన్ల గురించి

11. ప్రభుత్వ ప్రతిపాదన

    శ్రీ నోముల నర్సింహయ్య మరియు శ్రీ సున్న రాజయ్య సస్పెన్షన్ల ఉపసంహారణ గురించి

12. స్పెషల్ మెన్షన్స్

    విద్యుత్ చౌర్యానికి పాల్పడిన వారిపై చర్య తీసుకోవడం, గౌరవ సభ్యురాలు శ్రీమతి కొండా సురేఖ భర్తకు భద్రత ఏర్పాటు చేయడం మరియు తదితర అంశాల గురించి

13. 2002-2003 సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

    అభ్యర్థన నెం . XVI (16) - ఇంటర్మీడియట్ విద్య

| | | | |
|---|---|---|---|
| అభ్యర్థన నెం . XVII | (17) | – | కళాశాల విద్య |
| అభ్యర్థన నెం . XVIII | (18) | – | ఉన్నత విద్య |
| అభ్యర్థన నెం . XV | (15) | – | పాఠశాల విద్య |
| అభ్యర్థన నెం . XIX | (19) | – | సాంకేతిక విద్య |
| అభ్యర్థన నెం . XX | (20) | – | క్రీడలు, కళ, సంస్కృతి |
| అభ్యర్థన నెం . V | (05) | – | రెవెన్యూ, జిల్లా పరిపాలన |
| అభ్యర్థన నెం . VI | (06) | – | స్టాంపులు, రిజిస్ట్రేషను |
| అభ్యర్థన నెం . XXXVI | (36) | – | ప్రకృతి వైపరీత్యాల కారణంగా సహాయం |
| అభ్యర్థన నెం . LIII | (53) | – | ప్రణాళిక, సర్వేలు, గణాంకములు |
| అభ్యర్థన నెం . VII | (07) | – | ఆబ్కారీ నిర్వహణ |
| అభ్యర్థన నెం . XXXVII | (37) | – | మతసంబంధ దేవాదాయాల నిర్వహణ |
| అభ్యర్థన నెం . VIII | (08) | – | వాణిజ్య పన్నుల నిర్వహణ |
| అభ్యర్థన నెం . XXXIII | (33) | – | అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం |
| అభ్యర్థన నెం . XXX | (30) | – | సాంఘిక సంక్షేమం |
| అభ్యర్థన నెం . XXXI | (31) | – | గిరిజన సంక్షేమం |
| అభ్యర్థన నెం . XXXIV | (34) | – | వికలాంగుల సంక్షేమం |
| అభ్యర్థన నెం . XXXII | (32) | – | వెనుకబడిన తరగతుల సంక్షేమం |
| అభ్యర్థన నెం . XXXV | (35) | – | మహిళా, శిశు సంక్షేమం |
| అభ్యర్థన నెం . XXIV | (24) | – | ప్రజారోగ్యం |
| అభ్యర్థన నెం . XXVI | (26) | – | పట్టణాభివృద్ధి |
| అభ్యర్థన నెం . XXVII | (27) | – | పురపాలన |
| అభ్యర్థన నెం . XXV | (25) | – | గృహనిర్మాణం |
| అభ్యర్థన నెం . XVIV | (44) | – | పంచాయితీరాజ్ |
| అభ్యర్థన నెం . XLV | (45) | – | గ్రామీణాభివృద్ధి |
| అభ్యర్థన నెం . III | (03) | – | న్యాయపరిపాలన |
| అభ్యర్థన నెం . XII | (12) | – | హోం శాఖ |
| అభ్యర్థన నెం . XIII | (13) | – | జైళ్ల నిర్వహణ |
| అభ్యర్థన నెం . X | (10) | – | విత్త నిర్వహణ |
| అభ్యర్థన నెం . XLII | (42) | – | అడవులు |
| అభ్యర్థన నెం . XLIII | (43) | – | సహకారం |
| అభ్యర్థన నెం . LIV | (54) | – | పౌరసరఫరాల నిర్వహణ |
| అభ్యర్థన నెం . XXXVIII | (38) | – | వ్యవసాయం |
| అభ్యర్థన నెం . XL | (40) | – | పశుసంవర్థన, పాడిపరిశ్రమాభివృద్ధి |
| అభ్యర్థన నెం . XLI | (41) | – | మత్స్యగారములు |
| అభ్యర్థన నెం . XXXIX | (39) | – | ఉద్యానవనాలు |
| అభ్యర్థన నెం . XXI | (21) | – | వైద్య, ఆరోగ్యములు |
| అభ్యర్థన నెం . XXII | (22) | – | ప్రాథమిక ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం |

| | | | | |
|---|---|---|---|---|
| అభ్యర్థన నెం . | XXIII | (23) | – | వైద్య, విద్య |
| అభ్యర్థన నెం . | L | (50) | – | పరిశ్రమలు |
| అభ్యర్థన నెం . | LVI | (56) | – | పబ్లిక్ ఎంటర్ ప్రయిజస్ |
| అభ్యర్థన నెం . | XXIX | (29) | – | కార్మిక ఉపాధికల్పన |
| అభ్యర్థన నెం . | IX | (9) | – | రవాణా శాఖ నిర్వహణ |
| అభ్యర్థన నెం . | XIV | (14) | – | రోడ్లు, భవనాలు మరియు ఓడరేవులు |
| అభ్యర్థన నెం . | II | (02) | – | గవర్నరు మరియు మంత్రిమండలి |
| అభ్యర్థన నెం . | VI | (04) | – | ఎన్నికలు |
| అభ్యర్థన నెం . | XI | (11) | – | సాధారణ పరిపాలన |
| అభ్యర్థన నెం . | XXVIII | (28) | – | సమాచారం మరియు ప్రచారం |
| అభ్యర్థన నెం . | LV | (55) | – | సమాచార సాంకేతిక విజ్ఞానము మరియు కమ్యూనికేషన్లు |
| అభ్యర్థన నెం . | I | (01) | – | రాష్ట్ర శాసనమండలి |

(ఆమోదించబడినవి)

14. 2001–2002 సం . నకు వ్యయపు అనుబంధ అంచనాలు

15. ప్రకటనలు

1. ప్రభుత్వ లెక్కల కమిటీకి (2002–2003) ఎన్నికైన సభ్యుల గురించి
2. అంచనాల కమిటీకి (2002–2003) ఎన్నికైన సభ్యుల గురించి
3. ప్రభుత్వరంగ సంస్థల కమిటీకి (2002–2003) ఎన్నికైన సభ్యుల గురించి

–––––––

## సభా కార్యక్రమము

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రెకల్) : అధ్యక్షా, లిఫ్ట్ రైతులపై యూనిట్ విద్యుత్ ఛార్జీలను పెంచారు. దానిని తగ్గించాలి....

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం): 438 శాతం పెంచారు ......రైతుల్ని ఆదుకోవడానికి బదులు దోచుకుతింటున్నారు....

MADAM SPEAKER : Let me first read out the Adjournment Motions. This day I have received one Adjournment Motion, given notice of by Sri Nomula Narasimhaiah and Sri Sunnam Rajaiah, regarding the " Increase of unit rates from Thirty Five Paise to One Rupee Seventy Five Paise on Lift Irrigvation farmers and collection of charges in the name of Regulatory Commission, leading to suicides, particularly for Devadula Lift Irrigation Scheme being commenced in Nalgonda and Karimnagar Districts."

This Adjournment Motion has been disallowed.

శ్రీ నోముల నర్సింహయ్య : ఇది చాల ఇంపార్టెంట్ సమస్య అధ్యక్షా.

మేడమ్ స్పీకర్ : క్వశ్చన్ నంబర్ 4547 మినిస్టర్ ఫర్ పంచాయితీరాజ్ ...

శ్రీ పోచారం శ్రీనివాసులరెడ్డి : అధ్యక్షా ఏ ప్రశ్నకు సమాధానం .....

(అంతరాయం )

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఇది చాల దయనీయమైన పరిస్థితి. ఈ విషయంలో మంత్రిగారిని క్లారిఫికేషన్ ఇవ్వమనండి. యూనిట్ విద్యుత్ ఛార్జీను 35 పైసల నుండి 178 పైసలకు అంటే 438 శాతం ఛార్జీలు పెంచారు . ....

MADAM SPEAKER : This subject has already been discussed at length.

శ్రీ నోముల నర్సింహయ్య : మంత్రిగారిని చిన్న క్లారిఫికేషన్‌ను ఇవ్వమనండి. మాకేమి ఇంకా అక్కర్లేదు. ....

MADAM SPEAKER : No, I am not allowing. You have already discussed it.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి (మడకశిర):- ఛైర్‌కు ఒక చిన్న సబ్మిషన్ మేడమ్.

(అంతరాయం )

MADAM SPEAKER : I will not allow anybody in this regard. I have already allowed you.

( "లిఫ్ట్ రైతులపై 35 పైసల యూనిట్ నుండి 178 పైసలకు పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని " వ్రాసిన ప్లకార్డులను శ్రీ నోముల నరసింహయ్య , శ్రీ సున్నం రాజయ్యలు ప్రదర్శిస్తూ, పోడియం ముందుకు వచ్చారు )

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి (పులివెందుల): ఒక సజేషన్ అమ్మా ! నోముల నరసింహయ్యగారు మాట్లాడుతున్న సబ్జెక్టు ఏమిటంటే 35 పైసలు ఉన్న దానిని 178 పైసలకు పెంచారు .......

మేడమ్ స్పీకర్ : సబ్జెక్టులోకి వెళ్లవద్దండీ .

డా. వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : అధ్యక్షా, ఐ యామ్ నాట్ గోయింగ్ ఇన్ టు ది సబ్జెక్టు . పెంచినది అవునా , కాదా అని మంత్రిగారిని క్లారిఫికేషన్‌ను ఇవ్వమనండి. ఇప్పుడు కాకపోయినా డ్యూరింగ్ ది కోర్స్ ఆఫ్ ది సెషన్ అయినా జీరో అవర్‌లో కాని, ఎప్పుడైనా కాని సుబ్బారాయుడిగారిని ఈ విషయం క్లారిఫై చేయమనండి.

(ఈ దశలో శ్రీ టి. దేవేందర్ గౌడ్ చెప్పబోతుండగా )

MADAM SPEAKER : The Minister for Home want to say something. Let him clarify.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : వారు క్లారిఫికేషన్ అడుగుతున్నారు. దాని గురించి జీరో అవర్‌లో రేయిజ్ చేస్తే , మంత్రిగారు క్లారిఫికేషన్ ఇస్తారు.

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి :ఓ .కె.

శ్రీ నోముల నర్సింహయ్య : ఓన్లీ వన్ మినిట్ అమ్మా ! ఇది గవర్నమెంట్ ఇచ్చిన సర్క్యులర్ . అందులోని విషయాలు గురించే చెపుతున్నాను. నా స్వంతంగా చెప్పడం లేదు. మీరు మొత్తం రైతుల్ని దోచుకుతింటున్నారు. ఇది మా ఆందోళన కాదు ప్రజల ఆందోళన . ప్రజల ఆందోళనను మీ ద్వారా ప్రతిబింబిస్తున్నాం . కాబట్టి ఇది మాకు సంబంధించిన సమస్య కాదు అనడానికి వీల్లేదు. రెగ్యులేటరీ కమీషన్ చెప్పిన తరువాత పెంచిన ఛార్జీలు ఇవి. 438 శాతం పెంచడం న్యాయమా అధ్యక్షా?

MADAM SPEAKER : No, I will not allow anything on this subject now.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మా నల్గొండ, కరీంనగర్ జిల్లాల్లోని రైతులు లిఫ్ట్ మీద ఆధారపడి వ్యవసాయం చేసుకొంటారు. దీనిమీదే ఆధారపడి బ్రతుకుతున్నారు. కాబట్టి ఖచ్చితంగా పెంచిన ధరల్ని తగ్గించాలి. క్లారిఫికేషన్ ఎప్పుడు ఇస్తారో చెప్పమనండి.

మేడమ్ స్పీకర్ : మినిస్టర్ ఫర్ హోమ్ ఏమి చెప్పారో మీరు వినలేదా? మంచి చెప్పినా మీరు వినరేమిటి?

శ్రీ నోముల నర్సింహయ్య : నేను విన్నాను అమ్మా. కాని ఇది ప్రభుత్వం ఇచ్చిన సర్క్యులరే.

మేడమ్ స్పీకర్ : ఇది క్వశ్చన్ అవర్. క్వశ్చన్ అవర్‌లో అలా చేయను.

శ్రీ నోముల నర్సింహయ్య : ఇది ప్రజల సమస్య మేడమ్. మిమ్మల్ని ప్రార్థిస్తున్నాను.

మేడమ్ స్పీకర్ : క్లారిఫికేషన్ ఇస్తారని చెప్పారు కదా ! ఈ హౌస్‌ను ఇట్లా స్టాల్ చేయడం మంచిది కాదు. ప్లీజ్ గో అండ్ రెస్యూమ్ యువర్ సీట్స్ .

(శ్రీ నోముల నర్సింహయ్య, శ్రీ ఎస్.రాజయ్యలు తిరిగి తమ తమ స్థానాలవద్దకు వెళ్లారు )

శ్రీ నోముల నర్సింహయ్య : క్లారిఫికేషన్ ఎప్పుడిస్తారో చెప్పమనండి మేడమ్

మేడమ్ స్పీకర్ : చెప్పారు కదండీ ! చెప్పిన తరువాత కూడ మళ్లీ అడుగుతారేమిటి?

ఉ.8.40

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## త్రాగునీటి కార్యక్రమాలకు కేంద్ర నిధులు

ప్రశ్న నెం.**267(4547)**

**శ్రీ జి. బుచ్చయ్య చౌదరీ (రాజమండ్రి), శ్రీమతి హైమావతిదేవి శోభ(శృంగవరపుకోట)** – గౌ.పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా?

అ)రంగం వారీ సంస్కరణల క్రింద రాష్ట్రంలోని నెల్లూరు, ప్రకాశం, చిత్తూరు, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో త్రాగునీటి ఎద్దడి సమస్యను తీర్చడానికి కేంద్ర ప్రభుత్వం రూ. 200 కోట్లను మంజూరు చేసిన విషయం వాస్తవమేనా?
ఆ)కేంద్ర ప్రభుత్వం నుండి మరిన్ని నిధులను పొంది సదరు కార్యక్రమాన్ని ఇతర జిల్లాలకు విస్తరింప చేయడానికి ప్రభుత్వం వద్ద ఏదేని ప్రతిపాదన ఉన్నదా?
ఇ)ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ స్పందన ఏమిటి?

పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ పోచారం శ్రీనివాసులరెడ్డి ):-

అ)కేంద్ర ప్రభుత్వం రంగం వారీ సంస్కరణల క్రింద అయిదు జిల్లాలకు రూ. 197.53 కోట్లను మంజూరు చేసింది.
ఆ) మూడు జిల్లాలు అంటే గుంటూరు, తూర్పు గోదావరి, రంగారెడ్డి జిల్లాల కోసం అదనపు ప్రాజెక్టు ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి పంపడమయింది.
ఇ)కేంద్ర ప్రభుత్వ నిర్ణయం అందవలసి ఉంది.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి : అధ్యక్షా, రాష్ట్రంలోని సమస్యాత్మక గ్రామాల మంచి నీటి సమస్య పరిష్కారం కోసం ముఖ్యంగా ఉప్పునీరు, ఫ్లోరైడ్ బాధిత గ్రామాలకు సహాయం చేయడం కోసం సెక్టరోల్ రిఫామ్స్ క్రింద 8 జిల్లాలకు గాను 5 జిల్లాలకు ఆల్‌రెడీ శాంక్షన్ అయిందని చెప్పారు. ఏయే జిల్లాలకు శాంక్షన్ జరిగింది? దీనివల్ల ఎన్ని గ్రామాలు లబ్ధి పొందాయి? ఎంత మంది ప్రజలు దీని వల్ల లబ్దిపొందారు? ఈ పథకం క్రింద సుమారు 200కోట్ల రూ.లు శాంక్షన్ అయిందన్నారు. ఇందులో నుండి ట్రెయినింగ్ క్రింద ఎంత ఖర్చు పెడుతున్నారు? హార్డ్‌వేర్ కాంపోనెంట్ క్రింద ఎంత ఖర్చు పెడుతున్నారు? ఫిజికల్ వర్క్‌కు ఎంత ఖర్చు అవుతున్నది? ఈ విధంగా ఈ స్కీమ్ క్రింద వివిధ అంశాల క్రింద ఎంతెంత ఖర్చు పెడుతున్నారు? అలాగా రాష్ట్రంలో ఇంకా అనేక సమస్యాత్మక జిల్లాలు ఉన్నాయి. వాటిని కూడ ఈ స్కీమ్‌లో ఇన్‌క్లూడ్ చేసి కేంద్రానికి ప్రతిపాదనలు పంపిస్తారా లేదా తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాసులరెడ్డి :- అధ్యక్షా, ఇంతవరకు ఈ ప్రోగ్రామ్ క్రింద చిత్తూరు, ఖమ్మం, ప్రకాశం, నల్గొండ, నెల్లూరు జిల్లాలకు మంజూరు చేయడమయింది. అదే విధంగా ప్రాజెక్టు ప్రిపరేషన్ సందర్భంగా ప్రాబ్లమేటిక్ విలేజ్‌స్‌ను ఐడెంటిఫై చేసి ప్రతిపాదనలు పంపించడం జరిగింది. చిత్తూరు జిల్లాలో 799 గ్రామాలు, ఖమ్మం జిల్లాలో 191 గ్రామాలు, ప్రకాశం జిల్లాలో 225 గ్రామాలు, నల్గొండ జిల్లాలో 242 గ్రామాలు, నెల్లూరు జిల్లాలో 418 గ్రామాలను గుర్తించడం జరిగింది. ఈ అయిదు జిల్లాలకు గాను. రూ.197.53 కోట్లు శాంక్షన్ అయితే, అందులో ప్రతి జిల్లాకు ఫస్ట్ ఫేజ్ క్రింద 11 లక్షల 22 వేల రూ.లు చొప్పున మొత్తం 55 కోట్ల 41 లక్షల రూ.లను అయిదు జిల్లాలకు రిలీజ్ చేయడమయింది. ఈ ప్రాజెక్టు క్రింద దేనికెంత ఖర్చు పెట్టారని గౌ.సభ్యులు అడిగారు. ఒక పర్సెంట్ ఇనీషియల్ డేటా ప్రోగ్రామ్ క్రింద ఖర్చు పెట్టాం . 10 పర్సెంట్ ప్రజల కాంట్రిబ్యూషన్‌తో ఈ స్కీమ్ ఇంప్లిమెంట్ చేయబడుతుంది. ఆ తరువాత 100 పర్సెంట్ మేయిన్‌టెనన్స్ లబ్దిదారులే చేసుకోవాలి. కాబట్టి ఈ స్కీమ్ గురించి ప్రజల్లో అవేర్‌నెస్ తీసుకొని రావలసి ఉంటుంది. కాబట్టి ప్రజల్లో అవేర్‌నెస్ తీసుకొని వచ్చేందుకు గాను దాని క్రింద 10 పర్సెంట్ ఖర్చు పెట్టడం అవుతుంది. ట్రైనింగ్ కాంపోనెంట్ క్రింద 5 పర్సెంట్. ప్రాజెక్టు ప్రిపరేషన్ కోసం ఒక పర్సెంట్. స్కూల్స్‌లో శానిటేషన్ కొరకు 3 పర్సెంట్, వాటర్ కలెక్టింగ్ మానిటర్ కోసం 1 పర్సెంట్, మానిటరింగ్ అండ్ ఎవాల్యుయేషన్ ఆఫ్ డాక్యుమెంటేషన్ కొరకు 2 పర్సెంట్ , అడ్మినిస్ట్రేటివ్ ఛార్జెస్ క్రింద 2 పర్సెంట్ , హార్డ్‌వేర్ కాంపోనెంట్ క్రింద 75 పర్సెంట్ ఈ విధంగా ఈ ప్రోగ్రామ్ క్రింద ఖర్చుపెడుతున్నాం . మిగతా మూడు జిల్లాల గురించి ప్రతిపాదనలు పంపాం . అయితే నిన్ననే గుంటూరు జిల్లాను కేంద్ర ప్రభుత్వం ఆమోదించినట్లుగా సమాచారం అందింది.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : మేడమ్, పంచాయితీరాజ్ శాఖ మంత్రిగారు మా జిల్లాకుఇన్‌ఛార్జ్ మంత్రి కూడ . అనంతపురం జిల్లా దక్షిణ తాలుకాల్లో ముఖ్యంగా మడకశిర, హిందూపూర్ తాలూకాల్లోని ప్రజలు స్లో పాయిజన్ అయిన ఫ్లోరైడ్ వాటర్ త్రాగుతున్నారు. కదిరి మొదలైన ప్రాంతాల ప్రజల మోకాళ్ళు, చేతులు వంకర్లు తిరిగిపోతున్నాయి. 40 సంవత్సరాలకే నడవలేని పరిస్థితి ఏర్పడుతున్నది. చెప్పుకోవాలంటే సిగ్గుగా ఉంది. సందర్భం వచ్చింది కాబట్టి చెపుతున్నాను. ఆ ఫ్లోరైడ్ వాటర్ త్రాగటం వల్ల నాకు కూడ మోకాళ్ల సమస్య మొదలైంది. మా వేణుగోపాల్‌రెడ్డిగారకయితే ఇప్పటికే నడవలేని పరిస్థితి వచ్చింది. జిల్లాలో రక్షిత

మంచినీటిని అందించేందుకు అయ్యే ఖర్చును ఇవ్వడానికి సత్యసాయిబాబాగారు తయారీగా ఉన్నారు. ఇక్కడ ముఖ్యమంత్రిగారు కూడ హామీ ఇచ్చారు. సత్యసాయిబాబాగారితో మాట్లాడతామన్నారు. 103 కోట్ల రూ.లు వ్యయం కాగల పథకం తయారీగా ఉంది. దాని పరిస్థితి ఏమిటి? పిఎబిఆర్ నుండి నీళ్లు తీసుకొంటామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. దాని పరిస్థితి ఏమిటి? మరో ప్రక్క హిందూపూర్‌లోని ఇండస్ట్రీయల్ ఏరియాకు వాటర్ కావాలని మీ ద్వారా రూల్ 74 క్రింద గతంలోఅడిగితే, తమరి ద్వారా నాకు ఇండస్ట్రీ మినిస్టర్ దగ్గర నుండి రిటన్ రిప్లయ వచ్చింది . ఏమిటంటే, డబ్బులకు కొదవే లేదు, నీళ్లే ప్రాబ్లమ్‌గా ఉందని. ముఖ్యమంత్రిగారేమో నీళ్లకు ప్రాబ్లమ్ లేదు, సత్యసాయిబాబాతో మాట్లాడి డబ్బులు తెచ్చుకోవడమే అని అంటారు. మరోప్రక్క విధ్యాధరరావుగారు ఇట్లా అంటారు. ఆ స్కీమ్‌ను ఏ స్కీమ్ క్రింద టేకప్ చేస్తారో దయచేసి చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఫ్లోరైడ్ సమస్య నుండి మమ్మల్ని ఎప్పుడు విముక్తుల్ని చేస్తారో దయచేసి తెలుపవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట): అధ్యక్షా, ఈసెంట్రల్ గవర్నమెంట్ స్కీమ్ టోటల్‌గా సెంట్రల్ గవర్నమెంట్ స్కీమ్‌నే? దీనికి అడిషన్‌గా 10 పర్సెంట్ లోకల్ కాంట్రిబ్యూషన్ అన్నారు. అంటే అది పబ్లిక్ కాంట్రిబ్యూషనా? రంగారెడ్డి జిల్లా చుట్టుప్రక్కల బాగా పాప్యులేషన్ ఉన్న గ్రామాల్లో అండర్ గ్రౌండ్ డ్రెయినేజ్, డ్రికింగ్ వాటర్ కలిపి తీసుకోమని చెప్పారు. దానిని కూడ మీరు ఇన్‌క్లూడ్ చేసి తీసుకొంటారా? అదే విధంగా మా దగ్గర ఉన్నటువంటి జిల్లెలగూడ, మీర్‌పేట గ్రామాల్లో ఇప్పటికే 50 వేల పాప్యులేషన్ ఉంది. కాబట్టి ఆ గ్రామాలను కూడ ఈ స్కీమ్‌లో ఇన్‌క్లూడ్ చేసి ప్రపోజల్స్ పంపిస్తారా?

శ్రీ ఇ. దయాకర్‌రావు (వరదన్నపేట): అధ్యక్షా మా వరంగల్ జిల్లాలో ఫ్లోరైడ్ శాతం బాగా ఎక్కువగా ఉందని సర్వే రిపోర్టులో తేలింది. దానిని దృష్టిలో పెట్టుకుని మూడు సంవత్సరాల క్రితం వర్ధన్నపేట , ఘనాపూర్, చేర్యాల, ములుగు నియోజకవర్గాలకు రక్షిత మంచి నీటిని అందించడానికి గాను కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న ఎర్రంనాయుడు ఉన్నప్పుడు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రపోజల్ పంపించింది. దానిని టేకప్ చేస్తామని వారు హామీ ఇవ్వడం జరిగింది. ఈ మధ్యనే కేంద్ర ప్రభుత్వం ఈ స్కీమ్ మా వల్ల కాదు, స్టేట్ గవర్నమెంటే టేకప్ చేయాలని ఆర్డర్స్ పంపడం జరిగింది. కాబట్టి మన స్టేట్ గవర్నమెంట్ అయినా ఈ నాలుగు నియోజకవర్గాలకు మంచినీటిని అందించేందుకు చర్యలు తీసుకొనే అవకాశం ఉందా? వర్ధన్నపేట నియోజకవర్గంలో చాల ప్రాంతాల గుండా ఎస్.ఆర్.ఎస్.పి. ప్రక్క నుండే పోతుంటుంది. అయితే అక్కడ నీళ్లు దాదాపు 20 అడుగుల్లోకి అడుగంటిపోయాయి. దాని వల్ల బోర్లు కూడ పెట్టే పరిస్థితి లేదు. కాబట్టి వర్ధన్నపేట నియోజకవర్గానికి సంబంధించి ఎప్పటిలోగా చర్యలు తీసుకొంటారు?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య(జనగాం) : మేడమ్ స్పీకర్, జనగాము నియోజకవర్గంలోనూ, అలాగే వరంగల్ జిల్లాలోని అనేక ప్రాంతాల్లో ఫ్లోరైడ్ శాతం పర్మిజబుల్ లెవల్ కన్నా ఎక్కువగా ఉందనే విషయం మంత్రిగారికి కూడ తెలుసుననే భావిస్తున్నాను. అదే విధంగా మున్సిపల్ ప్రాంతాలో ఉప్పునీటి సమస్య కూడ ఉంది. కాబట్టి గ్రామిణ, మున్సిపల్ ప్రాంతాల్లో ఎక్కడయితే ఇటువంటి సమస్యలున్నాయో ఆ ప్రాంతాల్ని కూడ ఈ స్కీమ్‌లో ఇన్‌క్లూడ్ చేస్తారా, లేదా? కేంద్రప్రభుత్వం ఒకవేళ ఒప్పుకోకపోతే, రాష్ట్ర ప్రభుత్వం అయినా వెంటనే కొన్ని నిధులు కేటాయించి పనులు చేపడతారా?

శ్రీ పి. బ్రహ్మయ్య (రాజంపేట): అధ్యక్షా, కడప జిల్లాలో అసంపూర్తిగా ఉన్న మంచినీటి స్కీమ్స్ అనేకం ఉన్నాయి. అందులో ఒకటి వంటిమిట్ట స్కీమ్. దానిని పూర్తి చేసేందుకు కేంద్రంతో మాట్లాడి నిధులు తెప్పిస్తారా? మా దగ్గర ఉన్న ఎస్.సి., ఎస్.టి. ప్రాంతాల్లో 20 శాతం ప్రజలు కాంట్రిబ్యూషన్ ఇచ్చి, పంచాయితీరాజ్ మినిస్టర్‌గారు అక్కడకు వచ్చిన సందర్భంగా రిప్రజెంట్ చేసుకోవడం అయింది. కాబట్టి దానిని కూడ ఈ సెంట్రల్ గవర్నమెంట్ స్కీమ్‌లో కాని లేదా ఇతర ఏ స్కీమ్‌లోనైనా కూడ ఇన్‌క్లూడ్ చేసి ఎస్.టి. ఏరియాలకు మంచినీటిని అందించేందుకు చర్యలు తీసుకొంటారా?

డా.పి. శంకర్‌రావు (షాద్‌నగర్): What measures the Government is going to take for the flouride affected areas? దీని విషయంలో ప్రత్యేకంగా చెప్పాలి. మహబూబ్‌నగర్ జిల్లాలోని షాద్‌నగర్‌తోపాటు అనేక నియోజకవర్గాల్లో ఫ్లోరైడ్ సమస్య ఎక్కువగా ఉంది. దాని గురించి గతంలో మంత్రిగారికి రిప్రజెంటేషన్ కూడ ఇచ్చాం . మరి మహబూబ్‌నగర్‌జిల్లాను ఎందుకు ఈ స్కీమ్‌లో ఇన్‌క్లూడ్ చేయలేదు? ఇన్‌క్లూడ్ చేసేందుకు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ఇప్పటికే జిల్లాలో గ్రౌండ్ వాటర్ టేబుల్ పడిపోయింది.

ఉ.8.50

శ్రీ కె.అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం): అధ్యక్షా, 1997-98, 98-99 సంవత్సరాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఈ ఫ్లోరైడ్ ఏరియాలలోను, అదే విధంగా ఉప్పునీటి ఏరియాలలో చాలా ప్రాజెక్టులు మంజూరు చేశారు. అయితే కేంద్ర ప్రభుత్వం నిధులను నిలుపుదల చేయడం వల్ల ఆ ప్రాజెక్టులన్నీ కూడా మధ్యలో ఆగిపోయాయి. అలాంటి ప్రాజెక్టులు ఈ రాష్ట్రంలో ఎన్ని వున్నాయి? వాటిని ఎలా పూర్తి చేస్తారు? శ్రీకాకుళం జిల్లాలో కోలాకి, సంతబొమ్మాని, టెక్కలి అనే ఈమూడు మత్స్యదారి మండలాలలో రూ. 32కోట్లతో వంశధార ఫేజ్-2ను మంజూరు చేశారు. కాని ఇంతవరకు ప్రారంభించలేదు. ఎప్పుడు ప్రారంభిస్తారు?

శ్రీ కె. పెద్ద కొండారెడ్డి(మార్కాపురం): అధ్యక్షా, ప్రకాశం జిల్లా, మార్కాపురం నియోజకవర్గంలో పుల్లల చెరువు మండలంలో ఫ్లోరైడ్ కాంటెంట్ క్రింద ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు రూ. 20కోట్లతో నాగార్జున స్కీము క్రింద ఒక స్కీమును ప్రతిపాదించి రాష్ట్ర ప్రభుత్వానికి పంపిన మాట వాస్తవమేనా? త్వరలో చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

డా. ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి (అలంపూర్): అధ్యక్షా, సెక్టోరియల్ రీఫార్మ్స్ క్రింద మహబూబ్‌నగర్ జిల్లా ఎంపిక అయిన తర్వాత కేంద్ర, రాష్ట్ర మంత్రుల ఇంటర్‌వెన్షన్ వల్ల ఈ జిల్లాను తొలగించి వేరే జిల్లాను పెట్టినట్లు తెలిసింది. అది వాస్తవమా? కాదా? ఈమధ్య కాలంలో సుప్రీంకోర్టు ఒక జడ్జిమెంటు ఇచ్చింది. ఎక్కడైతే ఫ్లోరైడ్ ఎఫెక్టెడ్ విలేజెస్ వున్నాయో, ఎక్కడైతే ఫ్లోరైడ్ కాంటెంట్ అడ్మిసిబుల్ క్వాంటిటీ కన్నా ఎక్కువ వుండే ప్రాంతానికి పాటబుల వాటర్ సప్లై చేయాలి. లేదా ఎక్కడైతే పాటబుల్ వాటర్ అవైలబిలిటీ వున్నదో అక్కడకు ఈ గ్రామాల ప్రజలను తరలించాలని సుప్రీంకోర్టు ఆర్డర్ ఇచ్చింది. ఆ ఆర్డర్ ప్రకారం ఈనాడు గద్వాల్, ఆలంపూర్ ప్రాంతాలలో ఫ్లోరైడ్ కాంటెంట్ 3పిపిఎం కంటె ఎక్కువగా వున్న గ్రామాలను ఏవిధంగా ఆదుకుంటారు?

శ్రీ పల్లె రఘునాథరెడ్డి(నల్లమడ): అధ్యక్షా, ఫ్లోరైడ్ కాంటెంట్ ఎక్కువగా వున్న నల్లమడ నియోజకవర్గానికి నాబార్డులోని ఇడిపి క్రింద రూ. 37.5కోట్లు కేటాయించినందుకు నేను ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. వీటన్నింటికీ సోర్స్ అయిన చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌ను ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? అది పూర్తి చేయకపోతే నిరుపయోగం అవుతుంది? ఎంతలోపు పూర్తి చేసి నీళ్లు ఇస్తారు?

శ్రీమతి హైమావతీ దేవి, శోభ: అధ్యక్షా, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలో మంచినీటి సమస్య చాలా తీవ్రంగా వుంది. ఈమధ్య మంత్రిగారికి ప్రశ్న వేసినపుడు విజయనగరం జిల్లాలో 291 రక్షిత మంచి నీటి పథకాలు వున్నాయి అని చెప్పారు, స్టేట్ యావరేజ్ జిల్లాకు వెయ్యి చొప్పున వుండాల్సివుంటే ఒక్క నా నియోజకవర్గంలో 21 స్కీములు శాంక్షన్ అయినా ఫండ్స్ లేకుండా అలాగే వున్నాయి. ఈ వెనుకబడిన జిల్లాలను ఈ స్కీములలో ఇన్‌క్లూడ్ చేయాలని కోరుతున్నాను. ఈమధ్య విశాఖ జిల్లాలో మంచినీటి సమస్యకు సంబంధించి రెవ్యూను పెట్టారు. ఆ రెవ్యూలో సుమారు 2600 గ్రామాలు లో సోర్స్ హేబిటేషన్స్‌గా వున్నాయని తేలింది. ఇటువంటి వాటిలో ఎక్కువగా గిరిజన గ్రామాలే 2000 కు పైగా వున్నాయి. గిరిజన గ్రామాలలో ఈ

ప్రాజెక్టులను ప్రత్యేకంగా తీసుకుని మంచినీటి సమస్యనుంచి రక్షించాలని కోరుతున్నాను. గిరిజన గ్రామాలలో ప్రతి సంవత్సరం డయేరియా, మలేరియా వ్యాధులు మంచినీటి సమస్య వల్ల వచ్చి గిరిజనులు ప్రాణాలు కోల్పోవడం జరుగుతుంది. అందువల్ల ఈ రెండు జిల్లాలకు సంబంధించి తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డిః అధ్యక్షా, ఈ ప్రశ్న సెక్టోరల్ రీఫార్మ్స్‌కు సంబంధించినది. ఎన్ని జిల్లాలకు ఇచ్చారని అడిగారు, నా దగ్గర సమాచారం వుంది. ఎన్ని జిల్లాలకు ఇవ్వబోతున్నారని అడిగారు. రఘువీరా రెడ్డి, ఇంకా చాలా మంది గౌరవ సభ్యులు రాష్ట్రంలో ఫ్లోరైడ్ కాంటెంట్ వున్న గ్రామాల గురించి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రత్యేకించి, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నారా చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి 1996 వరకు 18వేల గ్రామాలకు నీరు ఇస్తే, ఈ అయిదు సంవత్సరాలలో 26వేల గ్రామాలకు పూర్తి స్థాయిలో రక్షిత మంచినీటి సరఫరా చేయడం జరిగింది. ఈ అయిదు సంవత్సరాలలో ఫ్లోరైడ్, బ్రాకిష్ గ్రామాలకు గాని ఎక్కువ నిధులు ఖర్చు చేస్తున్నాం . ఇవన్నీ చేస్తూ చేస్తూ ఇంకా మంచినీటి సమస్య వున్న మిగిలిన గ్రామాలు ఫిబ్రవరి చివరి నాటికి 7993 వున్నాయని గుర్తించడం జరిగింది. నీరు లేదని కాదు, నీరు వున్నది. ఫ్లోరైడ్ కాంటెంట్ వున్న గ్రామాలకు ప్రాధాన్యతను ఇచ్చి రాబోయే 2006-2007 సంవత్సరం వరకు రూ. 4000 కోట్ల పైచిలుకు ఖర్చు పెట్టి పూర్తి స్థాయిలో రక్షిత మంచినీటి సరఫరా చేయడానికి కావలసిన పథకాలు తయారుచేసుకున్నాం .

అనంతపురం జిల్లా గురించి రఘువీరారెడ్డిగారు చెప్పారు. సత్యసాయిబాబా గారు ఇచ్చిన 734 గ్రామాలు కాకుండా మిగిలిన సమస్యాత్మక గ్రామాలకు రక్షిత మంచినీటి సరఫరా చేసే ఉద్దేశ్యంతో ఇడిపి మరియు నాబార్డు క్రింద సుమారుగా రూ. 48కోట్లు ఈ సంవత్సరం మంజూరు చేశాం . కార్యక్రమాలు జరుగుతూ వున్నాయి. గౌరవ సభ్యులు రఘువీరారెడ్డిగారు చెప్పినట్లుగా మిగిలిన అన్‌కవర్డ్ ఏరియాస్‌ను కూడా ఇడిపి తదితర ప్రోగ్రాముల క్రింద కవర్ చేసి, ఫ్లోరైడ్, బ్రాకిష్ రహిత మంచినీరు ఇవ్వాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశ్యం . మిగతా ప్రాంతాలను కూడా అంచెలంచలుగా కవర్ చేస్తామని మనవి చేస్తున్నాను.

సెక్టోరియల్ రీఫార్మ్స్ క్రింద 90 శాతం కేంద్ర ప్రభుత్వం ఇస్తే పది శాతం ప్రజల కంట్రిబ్యూషన్ వుంటుంది. గౌరవ సభ్యులు ఇంద్రసేనారెడ్డిగారు టౌనుకు ప్రక్కన వున్న గ్రామాలను చెప్పారు, వివరాలు ఇచ్చినట్లయితే వీలు పడితే వేరే స్కీములతో టైఅప్ చేయడానికి సిద్ధంగా వున్నాం . వరంగల్ జిల్లాలోని ఫ్లోరైడ్ గ్రామాల గురించి దయాకర్‌రావు గారు మాట్లాడారు. ఫ్లోరైడ్ వున్న గ్రామాలకు ప్రాధాన్యత ఇస్తున్నాం . ఈ సంవత్సరం వరంగల్ జిల్లాలోని నర్సంపేట కు రూ. 32 కోట్లతో ఒక ప్రోగ్రాం మంజూరు అయింది. మొన్ననే దానికి శంఖుస్థాపన చేశారు. వర్ధన్నపేట, స్టేషన్ ఘనాపూర్, లక్ష్మయ్యగారు చెప్పిన చేర్యాల, జనగాం ఇలాంటి ప్రాంతాలలో ఎక్కడైతే ఫ్లోరైడ్ ఎక్కువగా వుందో ఆ ప్రాంతాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన ప్రాధాన్యతను ఇచ్చి ఆ ఏరియాలను నాబార్డు మరియ ఇతర స్కీముల క్రింద తీసుకుని వాటికి కూడా స్పెషల్‌గా ప్రాధాన్యతను ఇస్తాం .

ట్రైబల్ ఏరియాలో 20 శాతం కంట్రిబ్యూషన్ ఇచ్చారు. దీన్ని ఎన్‌టిఏస్ ప్రోగ్రాం క్రింద చేర్చి ఆ యొక్క గ్రామాలకు ఈ స్కీము మంజూరు ఇస్తాం . శంకర్రావుగారు ఫ్లోరైడ్ గ్రామాల గురించి అడిగారు. తప్పనిసరిగా వారు చెప్పిన ప్రాంతాలకు, ఏ ప్రాంతాలకు గాని 2006-2007 నాటికి సంపూర్ణంగా 69723 గ్రామాలకు వాటిలో ఇప్పటిలో 44 వేల గ్రామాలకు పూర్తి స్థాయిలో స్కీములను కవర్ చేయడం జరిగింది. మిగతా అన్ని ప్రాంతాలకు 2006-2007 నాటికి పూర్తి స్థాయిలో రక్షిత మంచినీరు ఇవ్వాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని తెలియజేస్తున్నాను. అచ్చన్నాయుడు గారు అడిగిన దానికి సంబంధించి, 1997-98, 98-99 కాలంలో కేంద్ర ప్రభుత్వం 75శాతం, రాష్ట్ర ప్రభుత్వం 25 శాతం షేర్‌తో 58 ప్రాజెక్టులు మంజూరు చేశాం . 4216 గ్రామాలకు ఈ ప్రోగ్రం విస్తరించబడితే, దాని తర్వాత ఆ కాస్ట్ పెరగడం వల్ల మిగిలిన డబ్బు లేకపోవడం వల్ల రెండు సంవత్సరాలు గ్యాప్ వచ్చింది. ఇప్పటికీ 58 ప్రాజెక్టులలో 33 ప్రాజెక్టులు పూర్తి చేశాం .

ఉ.9.00

ఇంకా 25 ప్రాజెక్టులు పూర్తి చేయవలసి ఉంది. దానికి గాను 160 కోట్ల రూ.లు మంజూరు చేశాం . అదే విధంగా రవీంద్రనాథ్‌రెడ్డిగారు మాట్లాడుతూ, మహబూబ్‌నగర్ జిల్లాను ఈ స్కీమ్‌లో ముందు ఇన్‌క్లూడ్ చేసి, తరువాత డిలీట్ చేశారన్నారు. నాకు తెలిసినంతవరకు అటువంటిది జరగలేదు. ఇకపోతే గుంటూరు, తూర్పు గోదావరి, రంగారెడ్డి జిల్లాలకు సంబంధించి ప్రతిపాదనలను కేంద్రానికి పంపాం. నిన్ననే గుంటూరుకు క్లియరెన్స్ వచ్చింది. ఇంకా అటువంటి కార్యక్రమాల్ని విస్తరింప చేయడానికి గౌ.శాసనసభ్యులు ఎవరైన ముందుకు వచ్చి, 10 పర్సెంట్ కాంట్రిబ్యూషన్ కలెక్టు చేసినట్లయితే వాటిని కూడ కేంద్రానికి పంపించడానికి చర్యలు తీసుకొంటాం . కాంట్రిబ్యూషనే కాకుండా లబ్దిదారులే ఈ స్కీమ్‌ను ఎక్జిక్యూటివ్ చేసుకోవడం, మేయిన్‌టేయిన్ చేసుకోవడం చేయాలి. కాబట్టి ఆ విధంగా చేసుకోవడానికి ముందుకు వచ్చినట్లయితే అట్టి ప్రతిపాదనలను కూడ కేంద్రానికి పంపి సిఫారసు చేయడం జరుగుతుంది. అదే విధంగా అనంతపురం జిల్లా గురించి రఘునాథరెడ్డిగారు గాని, రఘువీరారెడ్డిగారు గాని చెప్పారు. అనంతపురం జిల్లాలోనే కాకుండా ఫ్లోరైడ్, బ్రాకీష్ వాటర్ సమస్యలు ఎక్కడయితే ఉన్నాయో, ఆ ప్రాంతాలన్నింటికి రక్షిత మంచినీటిని అందించాలనే లక్ష్యంతోనే గౌరవ ముఖ్యమంత్రిగారు గత అయిదు సంవత్సరాల్లో దాదాపు 2400 కోట్ల రూ.లను ఖర్చు పెట్టి 28 వేల గ్రామలకు రక్షిత మంచినీటిని అందించారు. ఇంకా రాబోయే రోజుల్లో కూడ రక్షిత మంచి నీటిని అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అదే విధంగా సోదరి శోభా హైమావతిగారు చెప్పారు. మొన్ననే వారి ప్రశ్నకు సమాధానం చెప్పాను. ఆ జిల్లాలోని ట్రైబల్ ఏరియాలకు రక్షిత మంచినీటిని అందించడానికి గాను ఎఆర్‌డబ్ల్యూఎస్, ఎన్.టి.ఎస్. వంటి స్కీమ్‌ల క్రింద ఆ గ్రామాలను కవర్ చేస్తామని తెలియచేసుకొంటున్నాను.

## యువతకు ఉపాధి అవకాశాలు

ప్రశ్న నెం.268 (4142)

సర్వశ్రీ సున్నం రాజయ్య, నోముల నర్సింహయ్య – గౌ. ఉపాధికల్పన మరియు చిన్నతరహా పరిశ్రమలు శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ)విద్యావంతులైన యువతలో నిరుద్యోగత పెరగడం, దాని పర్యావసానంగా వారు అసాంఘిక కార్యకలాపాల వైపు మళ్లడం గురించి ప్రభుత్వమునకు విధితమేనా?

ఆ)అయినచో, ఉద్యోగావకాశాలను మెరుగుపరచుటకు , ప్రస్తుతం ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయుటకు తీసుకున్న , తీసుకోదలచిన చర్యలెవ్వి?

ఇ) ప్రయివేట్ సంస్థలు, ఎంటర్‌ప్రైజస్‌ల్లో గల ఖాళీలు ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజీల ద్వారా భర్తీ అయ్యేటట్లు చూచుటకు గాను ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా?

ఈ )ప్రయివేట్ ఎంప్లాయిమెంటులో సామాజిక రిజర్వేషన్లు వుండేటట్లు చూచుటకు గాను తీసుకున్న చర్యలెవ్వి?

**ఉపాధికల్పన మరియు చిన్నతరహా పరిశ్రమలు శాఖ మంత్రి (శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి ):-**

అ)అవునండీ, కాని అందరూ అసాంఘిక కార్యకలాపాల వైపు మొగ్గు చూపుతున్నారనడం నిజం కాదు.

ఆ) వివిధ ప్రభుత్వ శాఖలను సమన్వయపరచి స్వయం ఉపాధి కల్పన మరియు వేతన ఉపాధి కల్పనకు ఎంప్లాయిమెంట్ జనరేషన్ మిషన్ ఏర్పాటు చేయబడినది. 3,788 కోట్ల రూపాయల ఆర్థిక సహాయంతో (వివిధ ఆర్థిక సంస్థల నుండి )సాలుసరి 10.2 లక్షల స్వయం ఉపాధులను కల్పించడం జరిగింది. నిరక్షరాస్యులు, నైపుణ్యం లేని వారు మరియు అతంత మాత్రం నైపుణ్యం కలవారు,

గ్రామీణ నిరుద్యోగతకు పనికి ఆహారం మొదలగు పథకాల క్రింద రూ. 14.46 కోట్లు వెచ్చించి, 1560 లక్షల పనిదినాలు కల్పించడమైంది. 2005 సంవత్సరాల నాటికి అపెరల్ పార్క్, బయోటెక్నాలజీ పార్కుల ద్వారా 9.00 లక్షల వేతన మరియు స్వయం ఉపాధిని కల్పిచండం జరుగుతుంది. 2005 సంవత్సరం తరువాత అదనంగా 10 అపెరల్ పార్క్‌లు ఏర్పాటు చేసి 16.5 లక్షల మందికి పని కల్పించడం జరుగుతుంది. అలానే 94 లెదరల్ పార్క్‌లు ఏర్పాటు చేసి రాబోయే అయిదు సంవత్సరాల్లో 7 లక్షల మందికి ఉపాధి కల్పించడం జరుగుతుంది.

1999-2001 సంవత్సరంలో వివిధ ప్రభుత్వ సంస్థలు, శాఖలల్లో 2,16,000 ఉద్యోగాలను (ఎస్.సి. ఎస్.టి.ల ఖాళీలతో సహా )భర్తీ చేయడం జరిగింది. 2001-02 సంవత్సరంలో 47,000 మంది డాక్టర్లను, ప్యారామెడికల్ సిబ్బందిని కాలేజీ అధ్యాపకులను , పోలీసు కానిస్టేబుళ్లను నియమించడం జరిగింది. మొత్తం వెరసి ఈనాటికి 2,63,000 ఉద్యోగాలు భర్తీ చేయడం జరిగినది. ఇదే కాకుండా అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్లను, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లను, మున్సిపల్ కమీషనర్లను, అసిస్టెంట్ కమర్షియల్ ఆఫీసర్లను మొదలగు ఖాళీలను భర్తీ చేయుటకు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను కోరడమైంది. మిగతా ఖాళీల విషయంలో ప్రభుత్వం అవసరమును బట్టి నిర్ణయుం తీసుకొనబడును.

ఇ) ప్రైవేట్ సంస్థలో ఖాళీలను ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజీల ద్వారా భర్తీ చేయుటకు నిబంధన ఏదీ లేదు. కాని జి.ఓ.ఎం .ఎస్. నంబరు 193, ఎడ్యుకేషన్ (ఎంప్లాయిమెంట్) శాఖ తేది 27-6-1994 ప్రకారం ఈ శాఖ ప్రైవేట్ సంస్థలలోని ఖాళీలకు వ్యక్తుల పేర్లను అర్హతలను బట్టి పంపుచున్నది.

ఈ ) ఈ అంశం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి పరిశీలించడం జరుగుతున్నది.

శ్రీ నోముల నర్సింహయ్య :అధ్యక్షా, మంత్రిగారి సమాధానం మేడిపండులాంటిది. ఎంతో మధురమైన సమాధానం ఇచ్చారు. మంత్రిగారు సమాధానం ఎలా ఉందంటే '' చల్ల ముంత ఉన్నది గింతతంత, దాంట్లో పాయసం వండి, శతకోటి లింగాలకు పెట్టినట్లు ''గా ఉంది. 1995 నుండి 2001 వరకు 2,63,000 ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. కాని ఇందులో పోలీసుల రిక్రూట్‌మెంట్ తప్ప మిగతావి ఏవీ చేయలేదు. పోలీసులను కూడ ఎందుకు రిక్రూట్ చేసుకొన్నారంటే మిమ్మల్ని కాపాడటానికి మమ్మల్ని కొట్టించడానికి మాత్రమే. ఈ స్టేట్‌మెంట్ పూర్తిగా ఫాల్స్ . ఇంత బాధ్య తారహితమైన స్టేట్‌మెంట్ ప్రభుత్వం నుండి వస్తుందని నేను భావించలేదు. డి ప్రశ్నకు సమాధానం చెపుతూ, కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి పరిశీలించడం జరుగుతుందన్నారు. మమ్మల్ని ఆనాడు సస్పెండ్ చేసింది ఆ విషయంలోనే. ఈ రోజున రాష్ట్రంలో ప్రయివేట్ ఇండస్ట్రీస్ పెట్టుకోవడానికి వేల ఎకరాల కొద్ది స్థలాలు ఇస్తున్నారు. వాటి రిజిస్ట్రేషన్ల ఛార్జీలను స్వాహా చేస్తున్నారు. ఇక్కడ పేదలకు ఇవ్వమంటే నిబంధనలు లేవంటున్నారు. ఫుడ్ ఫర్ వర్క్ క్రింద ఎంప్లాయిమెంట్ ప్రొవైడ్ చేశామంటున్నారు. ఈ ప్రోగ్రామ్‌కు సంబంధించి మద్రాస్ మిల్లర్స్ అసోసియేషన్ వారు నాకు మీకూ ఫోన్ చేసి చెప్పారు బియ్యం ఎక్కడ నుండి ఎక్కడకు ఎట్లా పోతున్నది. పెద్ద వాళ్లకు ఇది భోజన స్కీమ్‌గా మారింది. నేను మంత్రిగారిని స్ట్రేట్‌గా అడుగుతున్నాను 1995 నుండి ఇప్పటి వరకు ఎంత మంది ఎస్..సి., ఎస్.టి. లకు ఉద్యోగాలిచ్చారు? రెండవది, ముందడుగు క్రింద ఎస్.సి.లకు, చైతన్యం క్రింద ఎస్.టి. లకు , ఎంతమందికి ఎంప్లాయిమెంట్ ఇచ్చారు? మూడవది, అట్లాగే బి.సి.లకు సంబంధించి, తగిన బడ్జెట్ అలొకేషన్ లేకుండా ఎంప్లాయిమెంట్ ఇచ్చామన్నారు . అది ఎట్లా సాధ్యమవుతుంది? నాలుగవది, మంత్రిగారు చెప్పినట్లుగా ఈ లక్షలాది ఉద్యోగాలను ఏ సంవత్సరంలో ఎంత ఇచ్చారో స్పెసిఫిక్‌గా చెప్పవలసిందిగా కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి చేస్తామంటున్నారు. ఎప్పటిలోగా మాట్లాడుతారు? ఈ పరిశీలన ఎంత కాలంలో జరుగుతుందో వివరించమని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య : అధ్యక్షా, విద్యావంతులైన యువతలో నిరుద్యోగం పెరగటడం మూలంగా వారు అసాంఘిక కార్యకలాపాల వైపు మళ్లడం నిజమేనా అంటే ఆ ప్రశ్న ఉత్పన్నం కాదని మంత్రిగారు చెపుతూ దాటవేస్తున్నారు. ఎస్.సి. ఎస్.టి. బ్యాక్‌లాగ్ వేకన్సీలు భర్తీ చేయడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది. వాస్తవాలు చెప్పకుండా మంత్రిగారు సమాధానం

చెపుతున్నారు. వారి సమాధానం అస్పష్టంగా ఉంది. లక్షలాది ఉద్యోగాలు కల్పించామన్నారు. ఎవరెవరికి, ఏయే సంవత్సరాల్లో ఇచ్చారో స్పష్టంగా సమాధానం చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి. నాగేందర్ : అధ్యక్షా, గౌ.మంత్రిగారు సమాధానం చెపుతూ, 1995 నుండి 2001 వరకు 2,16,000 ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్ గురించి ఒక చిన్న ఎగ్జాంపుల్ చెపుతాను. ఒక వారం క్రితం ఈ ప్రోగ్రామ్ క్రింద వికారాబాద్ డివిజన్‌లో ఆర్అండ్ బి వాళ్లు టెండర్స్ కాల్ ఫర్ చెశారు. దాంట్లో ఇ.ఎం .డి. తీసుకున్నారు. దాంట్లో 20 పర్సెంట్ కాస్ట్ .....దీనిని ఆర్ అండ్ బి మినిస్టర్‌గారు కూడ నోట్ చేసుకోవాలి. Actually, I want to raise it under special mention. Now, I request the Minister for R & B to make a note of it. 20 పర్సెంట్ ఎక్సెసెస్ క్రింద ఇచ్చారు.
ఉ.9.10

మీరిచ్చే సమాచారం ఎట్లా ఉందంటే, నోముల నరసింహయ్య గారు కరెక్టుగా చెప్పారు. పోలీసుల పోస్టులను భర్తీలు చేస్తున్నారు. ఎందుకంటే వాళ్లు నిత్యం మమ్మల్ని కొట్టాలి, తన్నాలి కాబట్టి. మీరు బ్యాక్‌లాగ్ పోస్టులు ఎక్కడ భర్తీ చేస్తున్నారు?

మేడమ్ స్పీకర్ :- టైము తక్కువ ఉంది. ఇంకా రెండవ క్వశ్చనులోనే ఉన్నాం. You will never come to the point. You will always resort to speeches.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, ప్రైవేటు ఎంప్లాయిమెంటులో సామాజిక రిజర్వేషను ఉండటానికి ఏం చర్యలు తీసుకున్నారని అడిగితే You will never come to the point. You will always resort to speeches. ఇంతకు ముందు ఈ సమస్య వచ్చినపుడు సెంట్రల్ గవర్నమెంటుతో మాట్లాడి చేస్తారని చెప్పారు. సెంట్రల్ గవర్నమెంటుకి లెటర్ రాశారా? ఎప్పుడు రాశారు? రాయకపోతే రాసి, అక్కడ నుంచి క్లియరెన్సు కోసం ప్రయత్నిస్తారా?

( సభ్యులు శ్రీ డి. నాగేందర్ నుంచి అంతరాయం)

మేడమ్ స్పీకర్ :- మీరు క్వశ్చను అడగడం లేదు. You have to confine to the point. Don't give speeches.

SRI ASADUDDIN OWAISI(Charminar): Madam Speaker, my question is very specific. Whether the Government is aware of increasing unemployment among the educated youth? Will the Hon'ble Minister for Employment Generation kind enough to say according to the employment exchanges records that how many educated youth are unemployed in the state and what is their strength. You are accepting that you will fill all the SC-ST backlog vacancies. How many backlog vacancies are still lying vacant in the Government Service? Will the Government act on the recommendations of the Andhra Pradesh Public Service Commission regarding filling up of vacant ASOs, ALOs and ACTOs posts? Is the Minister aware that the large number of unemployed youth in the society are from the minority community? I don't know what the Minority Welfare Department is doing in this respect. What sort of steps are being taken to ensure that unemployed educated minority youth can get trained as various self-employed schemes launched by the Central and State Governments are failed to provide any employment to the educated unemployed youth? These schemes are not up to the mark. Lastly, Madam Speaker, the concept of Apparel Park launched by the Government of Andhra Pradesh is that to provide employment to the educated unemployed youth. But, it is not at all beneficial to them as it is helping only the multi-national companies.

(INTERRUPTIONS)

Lastly, Madam Speaker, various Software Companies are coming over to the Andhra Pradesh and the Government of Andhra Pradesh is extending them all the necessary help and assistance viz., laying of roads, providing land free of cost etc. and various other infrastructural facilities are also being provided to them. Under the circumstances, why cannot the Government demand for reservations to the SCs, STs, BCs and Minorities?

డా. జి. చిన్నారెడ్డి (వనపర్తి):- అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ఎంతమంది అన్‌ఎంప్లాయ్డ్ తమ పేర్లు ఎంప్లాయిమెంటు ఎక్స్‌చేంజిల్లో నమోదు చేసుకున్నారు? 1995లో ఈ రాష్ట్రంలో ఎంతమంది యంగ్‌స్టర్స్ నమోదు చేసుకున్నారు? 1995లో వారి సంఖ్య ఎంత? 2002 వరకూ ఈ సంఖ్య ఎంత? అదే విధంగా ప్రభుత్వ, పబ్లిక్ రం గ సంస్థలలో ఖాళీల సంఖ్య ఎంత? ఎస్‌సి,ఎస్‌టిల సంఖ్య ఎంత? అదే విధంగా గతంలో రాష్ట్ర రాజధాని హైదరాబాదును ప్రత్యేకంగా 7వ జోన్‌గా పరిగణించారు. కాని ఈ మధ్య హైకోర్టు ఆర్డర్సు ప్రకారం హైదరాబాదు 6వ జోన్‌లో పార్ట్ అని ఉత్తర్వులు ఇచ్చారు. కాబట్టి ఇకమీదట జరగబోయే నియామకాలలో ఆ విధంగా పాటిస్తారా?

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన దానికి ఆన్సర్స్ స్పెసిఫిక్‌గా ఇచ్చాను. అవును, కాదు, అనకుండా డీటెయిల్డుగా ఇచ్చాను. అదే విధంగా ఈ రోజు రాష్ట్ర ఎంప్లాయిమెంటు ఎక్ఛేంజిలలో 31 లక్షల మంది తమ పేర్లు నమోదు చేసుకున్నారు. దానిలో 18 లక్షల మంది క్వాలిఫికేషన్సు లేని వాళ్లు . దాదాపు 13 లక్షల మంది ఎడ్యుకేటెడ్ అనెంప్లాయ్డ్ ఉన్నారు.

అదే విధంగా నరసింహయ్య గారు 'ఫుడ్ ఫర్ వర్క్ ' గురించి ఒక విషయం రెయిజ్ చేశారు. స్పెసిఫిక్‌గా చెబితే యాక్షను తీసుకుంటాము.

ఇయర్‌వైజ్ బ్రేకప్ ఇవ్వమన్నారు. ఒక్క టీచర్సు రిక్రూట్‌మెంటులోనే దాదాపు 1,01,423 మంది గత సంవత్సరం, ఈ సంవత్సరం 30 వేల మంది ; డాక్టర్సు, నర్సులు 5,644; పోలీసులు, కానిస్టేబుల్సు 16,982 మంది ఉన్నారు. ఇయర్‌వైజ్ బ్రేకప్ గౌరవ సభ్యులకు ఇస్తాను. 2,16,000 మందిలో 47 వేల మంది డాక్టర్సు, పెరామెడికల్ సిబ్బంది, కాలేజీ అధ్యాపకులు, పోలీసు కానిస్టేబుల్సు, టీచర్సు మొత్తం అన్నీ కలిపి.

ఒవైసీ గారు అడిగినట్లు, మునిసిపల్ కమిషనర్సు, అసిస్టెంట్ కమర్షియల్ ఆఫీసర్సు, సెక్షనాఫీసర్సు, లేబరాఫీసర్సు – వీటిని ఫిలప్ చేయమని సర్వీసు కమిష ను కు ఆదేశాలిచ్చిన సంగతి కూడా నా జవాబులో ఉంది. స్పెషల్ డ్రైవ్ కింద ఎస్‌సి, ఎస్‌టి బ్యాక్‌లాగ్ 12 వేల మందిని ఫిలప్ చేయడం జరిగింది. వచ్చే 6 నెలల్లో ఫిలప్ చేయమని ముఖ్యమంత్రి గారు కూడా చెప్పారు. గతంలో ఈ క్వశ్చను మీద హౌసులో డిస్కషను కూడా జరిగింది. అయితే మనం విజన్ 2020 కింద ఐడెంటిఫై చేశాము. ప్రపంచీకరణ, గ్లోబలైజేషను, లిబరలైజేషనులో ఇతర దేశాల నుంచి మనకు వచ్చే అవకాశాలున్నాయి కాబట్టి , మనం ఏవి తయారు చేసి ఎక్స్‌పోర్టు చేస్తే, మనకు పని వస్తుంది అని ఆలోచించి, ఎపరల్ పార్కులు, లెదర్ పార్కులను ఐడెంటిఫై చేశాము. మంచి పొటెన్షియల్ ఉంది.

ఒవైసీ గారు చెప్పారు, మల్టీనేషనల్స్ వస్తున్నారన్నారు. ఒక్కటి చూపమనండి. ఇక్కడ హైదరాబాదులో, షెర్మాన్ వారే గుడ్లపోచంపల్లి లో ఫస్టు ఫేజ్‌లోనే 1200 మంది మహిళలను పెట్టి స్టిచింగ్‌లో తర్ఫీదు ఇచ్చి, రూ.15 కోట్లు ఖర్చు చేసి, ఎక్విప్‌మెంటుతో ట్రైనింగ్ ఇచ్చి, కెపాసిటీ బిల్డింగ్ చేసి, ఎంప్లాయిమెంట్ పొటెన్షియల్ చేస్తున్నారు. కావాలంటే అది 30 కిలోమీటర్ల దూరంలో వుంది చూసి రండి. వారు చెప్పినట్లు we are not giving them land free of cost. ఎవరో ఆక్రమించుకునే దానిని, రు.6 లక్షలకు ఒక ఎకరం చొప్పున యాభై, వంద ఎకరాలను ప్లాట్సు చేసి, ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషనుకు డెవలప్ చేసి ఇచ్చి, ఆ ఖర్చు కూడా వాళ్ల నుంచి రికవర్ అయ్యేట్లు చూస్తున్నాం. అంతేగాని ప్రోత్సాహకంగా ఏమీ ఇవ్వడం లేదు.

కేవలం ఎంప్లాయిమెంటు జనరేషను ఎక్కువ వస్తుందని, ప్రపంచంలో జరిగే మార్పుల గురించి మనం కెపాసిటీ బిల్డింగ్ చేసి, ఆ విధంగా ఉద్యోగాలకు అవకాశం కల్పించడానికి సీరియస్‌గా ఆలోచిస్తున్నాము. కాంప్రమైజు కావడం లేదు.

అదే విధంగా ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజి లలో గతంలో మాదిరిగా ఏదో రిజిష్టరు చేసుకున్నారు, ఇంటర్వ్యూలకు 1 : 10 నిష్పత్తిలో పంపించడం కాకుండా కెరీర్ బిల్డింగ్ గైడింగ్ సెంటర్సుగా, అది ప్రైవేటులో కావచ్చు, ప్రభుత్వంలో కావచ్చు, కాంట్రాక్టు సిస్టంలో కావచ్చు, కేంద్ర ప్రభుత్వం లో గాని, డిఫెన్సులో గాని కావచ్చు వీటన్నింటినీ కెరీర్ బిల్డింగ్, కెపాసిటీ బిల్డింగ్ చేసి, ట్రైనింగ్ ఇచ్చి, కమ్యూనికేటివ్ స్కిల్స్ పెంచి, ఆ విధంగా ఎంప్లాయిమెంటు ఆపర్చ్యూనిటీస్ పెంచాలని, వాటిని కెరీర్ గైడెన్సు సెంటర్సుగా కన్వర్టు చేస్తున్నాం. ఈ రోజు అనెంప్లాయిమెంటు పరిస్థితిని ఏ విధంగా సాల్వ్ చేయాలని, ప్రపంచీకరణకు పోయే పరిస్థితిలో మన యువతను మంచి లైనులో తీసుకువచ్చేందుకు ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటున్నదని మనవి చేస్తున్నాను.

ఉ 9 . 20

అదేవిధంగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సర్వీసెస్ కాల్ సెంటర్లు , మెడికల్ ట్రాన్సాక్షన్, అన్నింటిలో యువతను తీసుకుని, కెపాసిటి బిల్డప్‌చేసి , కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచి రెండున్నర లక్షల యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడానికి అన్నిచర్యలు తీసుకుంటామని గౌరవసభ్యులకు సవినయంగా మనవిచేస్తున్నాను .

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : నా ప్రశ్నకు జవాబు రాలేదు . నా ప్రశ్న వినలేదు . ఏమి విన్నారో చెప్పమనండి . వింటే చెప్పేవారు .

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి: ఎంప్లాయిమెంట్ ఆఫీసులు ఎప్పుడు క్లోజ్ చేస్తున్నారో చెప్పండి .

MADAM SPEAKER: I will not allow anybody.

శ్రీ నోముల నర్సింహయ్య : ఒక్క నిముషం మేడమ్, సిఎంఇవైకి సంబంధించి ఇవి యువతకు ఏర్పాటుచేసిన స్కీములు . మీరు గత రెండు సంవత్సరాల నుండి ఇప్పటివరకు మంజూరు చేసినవి ఎన్ని గ్రౌండ్ అయినాయి ? మీ దగ్గర లెక్క లేకపోతే మా దగ్గర వుంది . చెబుతాను . దీనికి సమాధానం కావాలని దాటవేశారు . దయచేసి వివరంగా చెప్పండి . మీరు ఆన్సర్‌లో చెప్పారు . నిరుద్యోగం వలన యువత అసాంఘిక శక్తులు కావడంలేదని . తెలంగాణాలో జరుగుతున్న అల్లకల్లోలానికి కారణం మరెవరో కాదు . నిరుద్యోగం . దీనికి సంబంధించి ఏమిచేస్తారో చెప్పమనండి.

శ్రీ బి గోపాలకృష్ణా రెడ్డి : గౌరవసభ్యులకు తమద్వారా తెలియజేస్తున్నాను . ఈరోజు వున్న బిలో పావర్టీలైన్‌లో ఉండే చదువుకున్నా, చదువు లేకపోయినా, ఏ విధంగా ఆదుకోవాలనే దానిపై ప్రభుత్వం అన్నిచర్యలు తీసుకుంటున్నాము . ముఖ్యంగా, వెలుగు, డిపి ఐపి ఇది ప్రపంచబ్యాంకు 6 జిల్లాల్లో, 180 మండలాల్లో రు 580 కోట్లతో మొదటిఫేజు ఇచ్చారు . రెండవ ఫేజు 16 జిల్లాలో, 500 మండలాల్లో రు 2000 కోట్లతో ఈ పథ.కం తీసుకున్నాము . మొత్తం రు 2500 కోట్లతో, ఆర్థికసహాయం అందించడానికి నిరుద్యోగులకు సహాయం అందించాలని, ఎంప్లాయిమెంట్ జనరేషన్ మిషన్, పావర్టీ ఎరాడికేషన్ మిషన్ ప్రిపేర్‌చేసి ఒక ప్రాజెక్టును ప్రారంభించడం జరిగింది . ఫర్ కన్వర్జన్స్ ఆఫ్ ఆల్ ప్రోగ్రామ్స్, ఏ డిపార్ట్‌మెంట్‌కు ఆ డిపార్ట్‌మెంట్ ముఖ్యంగా బ్యాంకు పర్మినెంట్ ఆర్టిస్ట్ . మైనారిటీ, ఎస్, ఎస్‌టి, బిసి ఐడెంటిఫికేషన్ ఆఫ్ బెనిఫిషరీస్ వివిధ దృక్పధాలతో గైడ్‌లైన్స్ పెట్టుకుని చేసుకుంటున్నారు . ఆ విధంగా కాకుండా ఇవన్నీ ఒకే అంబరిల్లా క్రిందకు తెచ్చే మంచి ఉద్దేశ్యంతో డ్వాక్రా, సిఎంఇవై , వెలుగు పథ.కాల ద్వారా కార్యక్రమం చేపట్టాలని, నిరుపేదలకు ఉద్యోగాలు

కల్పించి బ్రతుకుతెరువు కల్పించాలనీ, ఆదరణ, సిఎంఇవై, ఎస్‌సి కార్పొరేషన్, అని కార్యక్రమాల ద్వారా నిర్దిష్టమైన ప్రణాళికతో 20 లక్షల మందిని వచ్చే 4, 5 సంవత్సరాలలో దారిద్ర్యరేఖ నుండి పైకి తేవడం కోసం ఒక ప్రణాళిక తో ముందుకు పోతామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను .

## అటవీ సంపద అక్రమ రవాణా

ప్రశ్న నెం . 269( 4580)

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి (కోయిలకుంట్ల)– గౌరవనీయులైన అటవీ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ. రాష్ట్రంలోని అడవుల నుండి కలపను తనిఖీ చేయకుండా రైళ్లు, ఇతర వాహనాలలో దొంగరవాణా చేస్తున్న విషయం వాస్తవమేనా ?

ఆ. కొన్ని ప్రాంతాలలోని అటవీ శాఖ సిబ్బంది లంచాలు తీసుకుంటూ, కోట్లాది రూపాయల విలువలగల అటవీ సంపద దొంగరవాణాను అనుమతిస్తున్న విషయం వాస్తవమేనా ?

ఇ. అట్టి అవినీతిపరులైన అధికారులపై ఏవేని కఠినచర్యలను తీసుకున్నారా ? అయితే, ఆ వివరాలు ఏమిటి ?

ఈ. విలువైన అటవీ సంపదను పరిరక్షించడానికి ప్రభుత్వం తీసుకునే కఠినచర్యలు ఏమిటి ?

**అటవీ, పర్యావరణ శాఖమంత్రి (శ్రీ సిహెచ్ అయ్యన్నపాత్రుడు)**

అ. లేదండీ

ఆ. లేదండీ

ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు .

ఈ. అటవీనేరాలకు సంబంధించి కేసులను 1967, ఆంధ్రప్రదేశ్ అటవీ చట్టాన్ననుసరించి ఖచ్చితంగా నిర్వహించడం జరుగుతున్నది . అంతేకాకుండా, విలువైన అటవీ సంపదను పరిరక్షించడానికి వీలుగా, నిబంధనలను మరింత కఠినమైనవిగా చేయడం ద్వారా సదరు చట్టానికి సవరణలు చేయాలని ప్రతిపాదించడమయింది . అడవులను అభివృద్ధిచేసి, పరిరక్షించడంలో వన సంరక్షణ సమితులు కూడా సహకరిస్తున్నాయి . రైళ్ల ద్వారా జరిగే అటవీ ఉత్పత్తుల దొంగరవాణాను నివారించడంలో దక్షిణమధ్య రైల్వేతో శాఖ సన్నిహిత సమన్వయం కలిగి ఉంటున్నది .

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి : మేడమ్, తమద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను .

( ఇంటరప్షన్స్ )

శ్రీ డి నాగేందర్ (ఆసిఫ్‌నగర్): ప్రొటెస్ట్ చెబుతాను మేడమ్, అవకాశం ఇవ్వండి .

మేడమ్ స్పీకర్ : మీ లీడర్ ఉండగా మీరు ఎట్లా ప్రొటెస్ట్ చెబుతారు ? కావలసినంత అవకాశం ఇచ్చాను. No I will not allow.

శ్రీ నోముల నర్సింహయ్య ః ఎస్‌సి ఎస్‌టి లకు సంబంధించింది మేడమ్ .

శ్రీ డి నాగేందర్ ః మేము మాట్లాడేప్పుడు మంత్రులు చెబుతారండీ ?

డా పి శంకర రావు ః ప్రొటెస్ట్ చెబుతున్నాము మేడమ్ .

శ్రీ డి నాగేందర్ ః మేడమ్ స్పీకర్, తమరిద్వారా క్వశ్చన్ అడిగిన తరువాత సమాధానం రాకపోతే ప్రొటెస్ట్ చెబుతాను

.

మేడమ్ స్పీకర్ ః ప్రొటెస్ట్ చెబుతున్నారా, మాట్లాడుతున్నారా ? నేను ఎలా చేయను .

శ్రీ డి నాగేందర్ ః ప్రొటెస్ట్ చెప్పించుకోవడం వాళ్లకు అలవాటు అయింది . రాష్ట్రంలో ఎస్‌సి, ఎస్‌టి బ్యాక్‌లాగ్ పోస్టులు, మొత్తం ఎన్ని వేకెన్సీలు ఉన్నాయని అడిగాము . ..... ప్రొటెస్ట్ చెబుతాను మేడమ్, మెసేజ్ పోవాలి కదా హైకోర్టు క్లియర్‌కట్‌గా జడ్జిమెంట్ ఇచ్చింది . హైదరాబాద్ సిటీని పార్టాఫ్ సిక్స్‌జోన్ క్రింద డిక్లేర్ చేయాలని చెప్పింది . చేస్తున్నారా లేదా ? గ్రూప్ టు వేకెన్సీలు ఇంతవరకు ఫిలప్ కాలేదు . వారు ధర్నా చేశారు . ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు . ప్రొటెస్ట్ ఎందుకు చేస్తున్నానో చెప్పవద్దా ?

MADAM SPEAKER: I will not allow anybody.

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి ః మేడమ్, మీద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను . లాకర్స్‌లో గోల్డ్ ఆర్నమెంట్స్ లాగా కాకుండా అటవీసంపద ఓపెన్ ట్రెజరీ అని తమరు అంగీకరిస్తారా ? ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ బేసిక్ ఆబ్జక్ట్స్ ముఖ్యంగా రెండు . One is to protect the existing forestry and the second one is to develop the forestry. ఈ విషయం కూడా తమరు అంగీకరించాలి . మేడమ్, ఇప్పుడు అడిగే క్వశ్చన్ మీరు రిలవెంట్ అనుకుంటే తరువాత ప్రశ్నకు అవకాశం ఇవ్వండి . లేకుంటే ఒక క్వశ్చనే చెప్పి కూర్చుంటాను . ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌లో అన్నింటికంటే చిన్న యూనిట్ బీట్ . లోయర్ క్యాడర్ వచ్చి ఫారెస్ట్‌గార్డు . He is guarding the forest beat. అక్కడ ఫారెస్ట్ బీట్ వచ్చి దరిదాపు 30 కిలోమీటర్ల పరిధిలో ఉంటుంది . 80 నుండి 100 చదరపు కిలోమీటర్ల భూభాగంలో ఉంది . బీట్‌లో దాదాపు 15 నుండి 20 గ్రామాలు ఉంటాయి . అక్కడ చేసే గార్డు నూరుపాళ్లు హానెస్ట్, హార్డ్ వర్కింగ్ అనుకుంటే, ఇంత వాల్యూమ్ ఆఫ్ వర్క్ ఒక్క ఫారెస్ట్ గార్డు చేయగలరని మీరు అనుకుంటున్నారా ?
ఉ.9.30

దీని మూలంగా అటవీ సంపద అనేక మార్గాల ద్వారా తరలిపోతున్న మాట వాస్తవం అవునా కాదా? ఇదిలా వుంటే, పుండు మీద కారం చల్లినట్లుగా, మొత్తం 2512 బీట్లు మన రాష్ట్రంలో వుంటే, గడచిన 4, 5 సంవత్సరాల తరువాత, ఇటీవలి కాలంలో ఎస్.సి./ఎస్.టి. బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేసినప్పటికీ కూడా ఇంకా 350 ఫారెస్ట్ బీట్ గార్డ్ పోస్టులు ఖాళీగా వున్న మాట వాస్తవమవునా కాదా? అడ్మినిస్ట్రేటివ్ పోస్టులైన కన్‌జర్వేటర్, డి.ఎఫ్.ఒ. పోస్టులకు ఇన్‌ఛార్జ్ వున్నప్పటికీ పరవాలేదు కాని, ఫీల్డ్ పోస్ట్ అయిన గార్డ్, ఫారెస్టర్, డెప్యూటీ రేంజర్, రేంజర్ పోస్టులకు ఇన్‌ఛార్జ్‌ను వేయడంవల్ల సరియైన పర్యవేక్షణ లేక, వందల కోట్ల రూపాయల అటవీ సంపద తరలిపోతున్న విషయం వాస్తవమవునా కాదా అనేది మంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను.

ఇప్పటికి రేంజర్ పోస్టులు 20 % ఖాళీగా వున్నాయి, ఫారెస్టర్ పోస్టులు 20 % ఖాళీగా వున్నాయి. ఫారెస్ట్‌లను ప్రొటెక్ట్ చేయాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి వుంటే, ఫీల్డ్ పోస్టులను ఎందుకు ఖాళీగా పెట్టారు, వాటిని ఎందుకు ఫిలప్ చేయడం లేదని అడుగుతున్నాను. అదే విధంగా ఈ అటవీ సంపద 10 % ట్రైన్స్ ద్వారా, 50 % ట్రక్స్ ద్వారా, మిగిలిన 40 % బులక్ కార్ట్స్ ద్వారా కాని, సైకిల్స్ పైన కాని, హార్స్‌లపైన కాని స్మగ్లింగ్ జరుగుతున్న మాట వాస్తవమా, కాదా? మీరు అనుమతిస్తే, ఒక్క నిమిషం టైమ్ ఇస్తే, స్మగ్లింగ్ గూడ్స్ గురించి చెబుతాను. స్మగ్లింగ్ జరిగే మన రాష్ట్రంలో, స్మగ్లింగ్ జరుగుతున్న ట్రైన్ రూట్స్, ట్రక్ రూట్స్ మీకు చదివి వినిపిస్తాను. ఒక్క నిమిషం టైమ్ ఇవ్వండి.

మేడమ్ స్పీకర్ ః అవన్నీ ఎందుకండీ?

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి ః నేను వ్రాసుకొచ్చిన తరువాత చదవనివ్వకపోతే ఏమి లాభం?

మేడమ్ స్పీకర్ ః మంత్రిగారి దగ్గర ఆ ఇన్‌ఫర్మేషన్ వుంది, మీరు కష్టపడి చెప్పనక్కర లేదు.

శ్రీ ఎన్.ఆంజనేయులు (ఎల్లారెడ్డి)ః అధ్యక్షా, కలప దొంగ రవాణా గురించి గౌరవ మంత్రిగారు జరగలేదని సమాధానం చెప్పారు. నిజామాబాదు జిల్లాలోని గాంధారి మండలంలో ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం వద్ద ఒక పోలీసు స్టేషన్ వుంది. కార్యాలయానికి ఒక కిలోమీటర్ దూరంలో వున్న సోషల్ ఫారెస్ట్రీ నర్సరీ నుంచి 60, 70 సంవత్సరాల వయస్సు వున్న టేకు చెట్లను ప్రొఫెషనల్స్, అటవీ సిబ్బంది కలసి కరెంట్ మోటారు యాక్స్‌లతో కట్ చేసి, వాహనాల ద్వారా తరలిస్తే, ఇంతవరకూ దానిపైన ఎటువంటి చర్యా తీసుకోలేదు. మెయిన్ రోడ్ పైన జరిగిన ఈ సంఘటన అటవీ సిబ్బంది, ప్రొఫెషనల్స్ కుమ్మక్కు అవడం వల్ల జరిగింది.

అంత పెద్ద స్మగ్లింగ్ జరిగితే డిపార్ట్‌మెంట్ వారు ఏ చర్యా తీసుకోలేదు. అసలు అది డిపార్ట్‌మెంట్ వారి సహకారంతోనే తరలించడం జరిగింది. ఏ వాహనాల ద్వారా జరిగాయి, ఎవరెవరు ఇందులో ఇన్‌వాల్వ్ అయ్యారు అనే దానిపై ఇంత వరకూ ఆచూకీ తీయలేదు, ఎటువంటి చర్యా తీసుకోలేదు. గౌరవ మంత్రిగారికి నేను మనవి చేసేది, ఇది చాలా శోచనీయమైన విషయం. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసు వున్న చోట సోషల్ ఫారెస్ట్రీలో చౌకీదార్లు వుంటారు, ఫారెస్ట్ రేంజర్లు వుంటారు, అక్కడ నుంచి వాహనాల ద్వారా అటవీ సంపదను తరలించిన సంఘటన గురించి వెంటనే తగు చర్య తీసుకోవాలని, వాహనాలను ఎక్కడ నుంచి తీసుకొచ్చారు, ఎక్కడ ఖరీదు చేసారు, ఇందులో ఎంతమంది పాల్గొన్నారు, అందులో సిబ్బంది ప్రమేయం వుందా అనే విషయాలను తెలియజేయాలని కోరుతున్నాను.

ఈ సంఘటన గత సంవత్సరం జూలై నెలలో జరిగింది. అక్కడకు కన్‌జర్వేటర్ గారు వచ్చినప్పటికీ ఎటువంటి చర్యా తీసుకోలేదు, డి.ఎఫ్.ఒ., కూడా ఎటువంటి చర్యా తీసుకోలేదు. స్థానిక సిబ్బంది ప్రమేయంతోనే ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయి.

శ్రీ సున్నం రాజయ్య ః అధ్యక్షా, అటవీ కలప దొంగ రవాణా స్వేచ్ఛగా జరుగుతోంది. ముఖ్యంగా ఏజన్సీ ప్రాంతాలలోను, గోదావరి పరీవాహక ప్రాంతాలలో పెద్ద పెద్ద కలప దొంగ వ్యాపారులు అటవీ సంపదను తీసుకెళుతున్నారు. అయితే, వారిని ఒదలిపెట్టి అమాయకులైన గిరిజనులను అధికారులు, ప్రభుత్వం ఇబ్బంది పెడుతున్నారు. మీరు పెద్ద స్మగ్లర్లను పట్టుకున్నారా, అయితే ఎంత మందిని పట్టుకున్నారు అనే దానికి మంత్రిగారు స్పష్టమైన సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి.వేణుగోపాల రెడ్డి (రాయదుర్గ్): అధ్యక్షా, మన రాష్ట్రంలో ఇప్పుడు వున్న పరిస్థితులలో మనం ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌లో చెట్లు పెంచడానికి కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతూ చాలా శ్రద్ధ తీసుకుని, ఫారెస్ట్ లేకపోతే వర్షాలు రావని ప్రతి ఒక్కరం గుర్తించాము కాబట్టి ఈ రోజు ఫారెస్ట్‌లో వున్న చెట్లను కాపాడడానికి ఇంకా ఎక్కువ శ్రద్ధ తీసుకోవలసిన అవసరం వుంది.

ముఖ్యంగా అక్రమ రవాణా జరగడానికి కారణాలు, ఫారెస్ట్‌లోని యూకలిప్టస్ వంటి చెట్లను వేలం ద్వారా ఇవ్వడం వల్ల అక్కడ వున్న అటవీ శాఖ సిబ్బంది, స్మగ్లర్లు కుమ్మక్కు అవడానికి అవకాశం వుంది. అక్రమ రవాణాను స్టాప్ చేయాలంటే ప్రభుత్వం ఒక ఆలోచన చేయాలి. ఫారెస్ట్‌లోని చెట్లను వేలం ద్వారా ఇచ్చే పద్ధతిని పగడ్బందీగా చేయాలని సూచన ఇస్తున్నాను. ఇంతకు మునుపు మన పెద్దలు చెబుతూ వుండే వారు. పులులు, సింహాలు వంటి అడవి జంతువులు వుండే సుమారు 200 కి.మీ. రేడియస్‌లోకి వెళ్లేందుకు భయపడేవారు అక్కడ చెట్లను కొట్టే వారు. అటువంటి క్రూర జంతువులు ఫారెస్ట్‌ను కాపాడుతోంటే, ప్రభుత్వమే కాదు, ప్రజలలో కూడా చైతన్యం రావాలి. అంతా కలసికట్టుగా, పకడ్బందీగా ఈ కార్యక్రమాలను చేస్తే తప్ప దీనిని అరికట్టలేము. ఉన్న చెట్లు సర్వనాశనం అయిపోతే చాలా కష్టం, ఇప్పటికే వర్షాలు రావడం లేదు కాబట్టి వున్న చెట్లను కాపాడడమే కాకుండా, ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. అయ్యన్న పాత్రుడు : అధ్యక్షా, అటవీ సంపద అక్రమ రవాణాను కనుగొన్నపుడు ఆ సంపదకు సంబంధించి, వాటిని అధికారులు స్వాధీన పరచుకుని, కేసులు నమోదు చేసి వారి నుంచి సి.సి.లను వసూలు చేయడం కాని, వారిపై చర్య తీసుకోవడం కాని జరుగుతోంది. గత రెండు సంవత్సరాలలో అటవీ నేరాలకు సంబంధించి సుమారు 42,675 కేసులను నమోదు చేయడం జరిగింది. ఈ కేసుల ద్వారా 4812 సి.ఎం.డి.ల కలపను కూడా స్వాధీనం చేసుకోవడం జరిగింది. వీటి విలువ అప్రాక్సిమేట్‌గా రు.981.77 లక్షలను వసూలు చేయడం జరిగింది. గత రెండు సంవత్సరాలలో 13,404 యు.డి.ఒ. కేసులను నమోదు చేయడం జరిగింది. రు.2120.44 లక్షల విలువైన కలపను స్వాధీనం చేసుకోవడం జరిగింది. గత రెండు సంవత్సరాలలో 172 అక్రమ కలప రవాణా చేసే వాహనాలను పట్టుకుని, వాటి ద్వారా రు.682.21 లక్షల విలువైన కలపను స్వాధీనం చేసుకోవడం జరిగింది. వీటిలో 795 కేసులను కాంపౌండింగ్ చేయడం జరిగింది. ఈ కేసులలో వున్న 103 వాహనాలను కాన్ఫిస్కేట్ చేయడం జరిగింది.

ఉ.9.40

అంతేకాకుండా, అటవీ నేరాలను అదుపు చేయడానికి, అటవీ శాఖ, పోలీసు శాఖ సంయుక్తముగా పనిచేస్తోంది. జిల్లా కలక్టరు అధ్యక్షతన అటవీ రక్షణ కోసం ,ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. వారి సహకారముతో జిల్లాలో ఉన్న అటవీ నేరాలను అరికట్టడానికి చర్యలు తీసుకొంటున్నాము. గత రెండు సంవత్సరాల్లో అనుమానం ఉన్న అనేక ప్రాంతాల్లో దాడులు చేసి సుమారు 2107.10 సి.ఎమ్.డి. ల కలపను పట్టుకోవడం జరిగింది. వన సంరక్షణ సమితుల సహాయంతో గత రెండు సంవత్సరాల్లో 374 కేసులు పట్టుకొని, 5.34 లక్షల విలువైన కలపను స్వాదీనం చేసుకోవడం జరిగింది. రైలు మార్గాల ద్వారా స్మగ్లింగ్ జరుగుతోందని చెప్పారు. బల్లార్ష – కాగజ్‌నగర్– బెల్లంపల్లి – హైదరాబాద్ రూట్లోనూ, మణుగూరు–కొత్తగూడెం–హైదరాబాద్ రూట్‌లోనూ, కడప – రాజంపేట – రేణిగుంట – చెన్నై రూట్ లోనూ, గిద్దలూరు – మార్కాపురం –గుంటూరు రూట్‌లోనూ అక్రమ కలప రవాణా అవుతున్నట్లు సమాచారం ఉంది. 23.10.2000 సంవత్సరంలో రైల్వే వారితో ప్రత్యేకమైన సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. రైల్వే ప్రాంతములో తనిఖీలు నిర్వహించడానికి రైల్వే పోలీసు అధికారులు పూర్తి సహకారం ఇవ్వాలని కోరగా వారు ఒప్పుకోవడం జరిగింది. అక్రమ రవాణాకి సంబంధించిన వివరాలను రైల్వే స్టేషన్స్‌లో సేకరించడం జరిగింది. రైల్వే అధికార్లు, రైల్వే తనిఖీ నిమిత్తం పాస్‌లు జారీ చేశారు. అవి తీసుకొని ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తున్నామని తెలియజేస్తున్నాను. గత రెండు సంవత్సరాలుగా రైల్వే మార్గాల ద్వారా అక్రమంగా రవాణా చేస్తున్న వారిని

గుర్తించి 95 మందిపై కేసులు బుక్ చేయడం జరిగింది. సుమారు 17.76 సి.ఎమ్.డి. కలపను స్వాధీనం చేస్తుకొన్నాము. ఇప్పుడున్న రెగ్యులర్ స్టాఫ్ కాకుండా, ఈ నేరాలను అదుపుచేయడానికి పది ఫ్లయింగ్ స్క్వాడ్‌లను, 2 విజిలెన్స్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేయడం జరిగింది. రామకృష్ణారెడ్డి గారు ఏవైతే విషయాలు చెప్పారో అవి వాస్తవం. తప్పకుండా ఫిలప్ చేయడానికి ముఖ్యమంత్రి గారు చర్యలు తీసుకొంటున్నారు. ఇప్పటికే బ్యాక్‌లాగ్ పోస్టులు 350ని ఫిలప్ చేయడం జరిగింది. మిగిలిన పోస్టులను ఫిలప్ చేయడానికి ప్రయత్నం చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. రామకృష్ణారెడ్డి గారు ఆయనకున్న అనుభవాలను చెప్పడం జరిగింది. ఆంజనేయులు గారు మాట్లాడుతూ కలప స్మగ్లింగ్, టేక్ స్మగ్లింగ్ గురించి చెప్పారు. అది వాస్తవం. మీరు చెప్పిన విషయాలపై చర్యలు తీసుకోడానికి వెంటనే డిపార్ట్‌మెంట్‌కి ఆదేశాలు ఇస్తామని తెలియజేస్తున్నాను. రాజయ్యగారు ఘరానా వ్యక్తు లెందరిపై కేసులు నమోదు చేశారని అడిగారు. 26 మందికి పైన పి.డి. యాక్టులో కేసులు బుక్ చేయడం జరిగింది. వేణుగోపాలరెడ్డి గారు ప్రొటెక్షన్ విషయం చెప్పారు. అన్ని చర్యలు తీసుకొంటున్నాము. వన సంరక్షణ సమితుల వారు ఆయా ఏరియాల్లో జరుగుతున్న స్మగ్లింగ్ వివరాలు ఇచ్చి వారిని పట్టిస్తే 50 శాతం సీక్రెట్ ఫీజ్‌లో ఇవ్వాలని నిర్ణయం తీసుకొన్నాము. ఎవరైనా ఇన్ఫర్మేషన్ ఇస్తే, అటువంటి వారికి ప్రభుత్వం ఎంకరేజ్ చేయాలని నిర్ణయించి సీక్రెట్ ఫండ్ లో రూ. 12 లక్షలను కేటాయించడం జరిగిందని తెలియజేస్తున్నాను.

## కల్తీ పెట్రోలు అమ్మకం

ప్రశ్న నెం.270(4522)

డా. జి. ఉమ (తెనాలి)– గౌరవనీయులైన ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారము తెలియజేస్తారా?

అ) గుంటూరు జిల్లాలో కల్తీ పెట్రోలు విక్రయం పెరిగిన విషయం వాస్తవమేనా ?
ఆ) ఈ విషయంలో నిఘా, అనులు విభాగం తీసుకొన్న చర్యలు ఏమిటి ?

**ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ( డా. కె. శివప్రసాదరావు)**

అ) లేదండి.
ఆ) పెట్రోలియం ఉత్పత్తులలో కల్తీ జరుగకుండా చూడడానికి వీలుగా పెట్రోలియం డీలర్ల కార్యకలాపాలపై నిఘా, అమలు విభాగం నిశితంగా, నిరంతరమైన నిఘాను అమలు చేస్తున్నది.

డా. జి. ఉమ :– అధ్యక్షా, మంత్రి గారు లేదండి అని సమాధానం చెప్పారు. పెట్రోల్‌లో ఇండస్ట్రియల్ థిన్నర్ లిక్విడ్ కలిసి అమ్మడం వల్ల లీటరుకు రూ.12 లు మిగులుతోంది. ఛత్తీస్‌ఘడ్ నుండి కొన్ని బినామి పేర్లతో ఈ లిక్విడ్ ను తెప్పిస్తున్న మాట వాస్తవమా? ఇప్పటికి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంట్ అధికారులు గుంటూరు జిల్లాలో ఎన్ని పెట్రోలు బంకులపై దాడులు చేశారు. ఎన్నింటిని సీజ్ చేశారు. కొన్ని మాసాల క్రితం వైట్ కిరోసిన్‌ను కలిపినట్లు పేపర్స్‌లో వచ్చింది. ఎన్ని పెట్రోల్ బంకులను సీజ్ చేశారో చెప్పాలని మంత్రి గార్ని అడుగుతున్నాను.

డా. కె. శివప్రసాదరావు:– అధ్యక్షా, గుంటూరు జిల్లాలో కల్తీ పెట్రోలు విక్రయం పెరిగిన విషయం వాస్తవమేనా అంటే లేదండి అని సమాధానం చెప్పాను. కానీ, జనవరి 2002 సంవత్సరంలో ఒక ట్యాంకరు రాజనందిగామ్, ఛత్తీస్‌ఘడ్ నుండి రాష్ట్రములోకి వస్తుండగా చెక్ చేసినప్పుడు దాంట్లో 12 కిలో లీటర్ల ఇండస్ట్రియల్ థిన్నర్ ఉండాల్సిన క్వాంటిటీ కంటే తక్కువగా 9

కిలో లీటర్లు మాత్రమే ఉంది. మిగిలిన మూడు కిలో లీటర్ల ఇండస్ట్రియల్ థిన్నర్ విషయమై డ్రైవర్‌ని ప్రశ్నించగా, కొల్లిపరలోని ఐ.ఓ.సి. పెట్రోలు బంక్‌లో డెలివరీ చేసినట్లు చెప్పాడు. దాని పర్పస్ ఏమంటే పెట్రోలులో కల్తీ చేయడం కోసమే నని గ్రహించి, అక్కడున్న మేనేజరుని అడగ్గా, వారు ఒప్పుకొనారు. వారిపైన కేసు పెట్టడం జరిగింది. జాయింటు కలక్టర్ విచారణ చేస్తున్నారు. వినియోగదార్లకు నష్టం రాకుండా ఉండాలని ఇన్స్‌పెక్షన్ టీమ్స్‌ని ఒక్క గుంటూరు లోనే కాకుండా, మొత్తం రాష్ట్రంలో ఏర్పాటు చేయడం జరిగింది. 5 పెట్రోల్ బంక్స్‌ని, 10 ఎల్.పి.జీ. గ్యాస్ డీలర్స్‌ని, రెండు కిరోసిన్ హోల్‌సేల్ డీలర్స్‌ని పట్టుకొని కేసులు బుక్ చేయడం జరిగింది. ఇది నిరంతరం సాగే ప్రక్రియ. కేవలం గుంటూరు జిల్లాలోనే కాకుండా, రాష్ట్రం మొత్తం మీద లీగల్ మెట్రాలజీ శాఖ, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంట్ శాఖ, ఇండివిడ్యువల, జాయింట్‌గా కమిటీలు ఏర్పాటు చేసి నిరంతరం దాడులు కొనసాగిస్తున్నాము. దీని వల్ల వినియోగదార్లకు కల్తీ అమ్మకాలు లేకుండా, చేస్తున్నాము. కొలతలు సరిగా ఉండేట్లు కూడా చూడడం జరుగుతోంది.

## మహిళా సాధికారతా కార్యక్రమాలు

ప్రశ్న నెం.271(4111)

సర్వశ్రీ గద్దె బాబూరావు(చీపురుపల్లి), ఎ.వి. సూర్యనారాయణరాజు (రాజోలు)- గౌరవనీయులైన మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ) రాష్ట్రములో మహిళా సాధికారిక కార్యక్రమాలను చేపట్టడానికి ప్రభుత్వం యు.కె. నుండి ఆర్థిక సహాయాన్ని కోరుతున్న మాట వాస్తవమేనా ?
ఆ) అయితే, వాటి వివరాలు ఏమిటి?

**మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ( శ్రీమతి ఎస్. సరస్వతి )**

అ) లేదండి.
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ గద్దె బాబూరావు:- అధ్యక్షా, జనవరి నాలుగవ తేదీన మన రాష్ట్రానికి బ్రిటీష్ ప్రధాని టోని బ్లెయిర్ రావడం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు బ్రిటన్ ప్రధానిని కలవడం జరిగింది. ఆ సందర్భంగా మహిళా సాధికారిక కార్యక్రమాల గురించి, దాని ఉపయోగం గురించి బ్రిటీష్ ప్రధాని రూ.62 కోట్లు ఇస్తున్నట్లు పత్రికలలో వచ్చింది. ఇది వాస్తవం. అయితే, ఈ రూ.62 కోట్ల రూపాయల సహాయాన్ని రాష్ట్రములో ఉపయోగించడానికి భవిష్యత్తులో ఏమైనా యాక్షన్ ప్లాన్ తయారు చేయడానికి సిద్ధం చేశారా ? చేస్తే ఎప్పటి నుండి కార్య రూపం దాలుస్తుంది? చెప్పాలి.

శ్రీమతి ఎస్. సరస్వతి :-అధ్యక్షా, గౌరవ సభ్యులు ఉమెన్ ఎంపవర్‌మెంట్ పాలసీ నిమిత్తం ఏదైనా యాక్షన్ ప్లాన్ తయారు చేసారా? అని అడిగారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ ఉమెన్ ఎంపవర్‌మెంట్ కోసం ప్రత్యేకించి ఒక క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. ఈ క్యాబినెట్ సబ్ కమిటి ఒక పాలసీని తయారుచేస్తూ కొన్ని రికమండేషన్స్ చేయడం జరిగింది. వాటిలో ముఖ్యంగా, ఉమెన్ ఎడ్యుకేషన్ ఇంప్రూవ్ చేయడానికి, ఉమెన్ ఎడ్యుకేషనల్ ఇన్స్‌టిట్యూషన్స్ కోసం,

ఇంటిగ్రేటెడ్ ఛైల్డ్ రిహాబిలిటేషన్ కోసం, ఇన్‌ఫ్యాంట్ మోర్టాలిటీ రేటు తగ్గించాలని, మెటర్నల్ మెర్టాలిటీ రేటు తగ్గించడం కోసం, అదే విధంగా ట్రెయినింగ్ ప్రోగ్రామ్, ఎకనమిక్ సపోర్టు ప్రోగ్రామ్, లీగల్ ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్స్ కోసం, ఫ్యామిలీ కోర్టులు ఏర్పాటు చేయాలి. లీగల్ అవేర్‌నెస్ కొంత మందికి ఇంప్రూవ్ చేయాలి. ఇటువంటి ప్రోగ్రామ్స్ కోసం దాదాపు ఈ యాక్షన్ ప్లాన్ తయారు చేసి రూ.61 కోట్లు యాక్షన్ ప్లాన్‌లో తీసుకోవడం జరిగింది. ఇది ఇప్పటి వరకు పరిశీలనలో ఉంది. ఈ యాక్షన్ ప్లాన్ ఎప్పుడైతే అప్రూవ్ అవుతుందో దానిని యింప్లిమెంట్ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాను.

ఉ.9.50

## ప్రయివేటు బస్సు ఆపరేటర్లచే ఛార్జీలు పెంపుదల

ప్రశ్న నెం . 272(4405)

శ్రీ డి.నాగేందర్ – గౌరవనీయులైన రవాణా శాఖా మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్ర ప్రభుత్వం పన్నులను పెంచిన కారణంగా , ప్రైవేటు బస్సు ఆపరేటర్లు విచక్షణా రహితంగా చార్జీలను పెంచిన మాట వాస్తవమేనా?

ఆ) అయితే , ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**రవాణా, రోడ్లు , భవనాలు శాఖా మంత్రి ( శ్రీ బి.వి.మోహన రెడ్డి ):–**

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ డి. నాగేందర్ః – మేడమ్ స్పీకర్ , తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నది ఈ రోజు ఈ ప్రైవేటు ఆపరేటర్స్ వల్ల ప్రయాణీకులు ప్రత్యేకంగా పండుగ రోజులలో వారి వారి ప్రాంతాలకు , నేటివ్ ప్లేసెస్‌కు వెళ్లే సందర్భంలో అబ్నార్మల్‌గా బస్ చార్జీలు పెంచుతున్నారనీ, వివిధ పత్రికలలో కథలుకథలుగా వార్తలు వచ్చాయి. నేను అడిగేది టోటల్‌గా మన రాష్ట్రంలో మీరు ఎన్ని ప్రైవేటు బస్సులకు పర్మిషను ఇచ్చారు? ఎపిఎస్ ఆర్‌టిసి ద్వారా పర్మిషనుతో నడుపుతున్న బస్సులు ఎన్ని? అందులో ఇల్లీగల్‌గా నడచేవి ఎన్ని? ప్రత్యేకంగా హైదరాబాదు సిటీలో సెంటర్స్ రద్దీగా ఉన్న ప్రాంతంలో ఇమ్లీబన్, జూబ్లీ బస్ స్టేషన్స్ ప్రాంతాలలో ప్రైవేట్ వారు ప్రత్యేకంగా టికెట్ కౌంటర్స్ పెట్టుకుని ఆర్‌టిసికి నష్టం వచ్చే ప్రయత్నం చేస్తున్నారు. దానిని అరికట్టడానికి మీరు ఏమి ప్రయత్నం చేస్తున్నారు?

ఈ మధ్య ప్రైవేట్ బస్సులలో ఎక్కువ యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. వారు పాసెంజర్స్ కంటే ఎక్కువ లగేజ్ క్యారీ చేయడం వల్ల ఇలా ప్రమాదాలు జరుగుతున్నాయని , బస్ అన్ కంట్రోల్ కావడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని అంటున్నారు. వాటిని అరికట్టడానికి మీరు ఏ విధంగా ప్రయత్నాలు సాగిస్తున్నారో తెలుపవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బి.వి.మోహన్ రెడ్డి ః– అధ్యక్షా, 1988 ఎన్ జి యాక్ట్ సెక్షన్ 67 డి కింద ఈ స్టేజ్ క్యారేజీలపై చార్జీలను నిర్ణయించే అధికారం ప్రభుత్వానికి ఉంది. గౌరవ సభ్యులు అడిగినట్లు రాష్ట్రంలో మొత్తం 19,321 ఆర్‌టిసి బస్సులు, 3,191 ప్రైవేట్ బస్సులు ఉ న్నాయి. ఈ స్టేజ్ క్యారేజ్ మీద మనకు ఈ చార్జీలను ఇచ్చే అధికారం ఉంది . మీరు అడిగేది వారు బస్‌స్టేషన్స్

బయట కౌంటర్స్ ఎలా పెట్టుకుంటున్నారని. అవి ఎన్ని ఉన్నాయని? ఆల్ ఇండియా టూరిస్ట్ బస్సులు మొత్తం 251 బస్సులు ఈ రాష్ట్రంలో ఉన్నాయి. వాటిపై చార్జీలను విధించే అధికారం మనకు లేదు . కారణం ఏమిటంటే వాళ్లు కంట్రాక్ట్ కారీయింగ్ పద్ధతిలో పోతూ ఉంటారు. వాళ్లు ప్రయాణీకులతో కంట్రాక్ట్ కేరేజ్‌లను మాట్లాడుకుని ఫిక్స్ చేసుకుంటారు. అందువల్ల మేము అందరు ప్రయాణీకులను ఆర్‌టిసి బస్‌లను ఎక్కవలసిందిగా చెబుతూ వుంటాము. దీని మీద గట్టిగా చర్యలు తీసుకుంటున్నాము. 1990 సంవత్సరంలో ఈ కంట్రాక్ట్ కారేజ్ పద్ధతి తీసి వేయాలని మేము వారికి పర్మిట్ ఇవ్వలేదు. వారు కోర్టుకు వెళ్లారు. కోర్టు నుంచి పర్మిషను తెచ్చుకుని 251 బస్సులు నడుపుతున్నారు. దీనిపై అనేక కేసులు మేము బుక్ చేయడం జరిగింది 1997-98 లో 4,093 కేసులు బుక్ చేయడం జరిగింది. రూ. 2.20 కోట్లు పెనాల్టీ వసూలు చేయడం జరిగింది. 1998-99 లో 7,623 కేసులు బుక్ చేశాము. రూ. 4.74 కోట్లు పెనాల్టీ వసూలు చేశాము. 1999 -2000 సంవత్సరంలో 8,101 కేసులు బుక్ చేశాము. రూ. _50.83 కోట్లు ఆదాయం వచ్చింది. 2001 లో 15,302 కేసులు బుక్ చేశాము. రూ.11.20 కోట్లు ఆదాయం వచ్చింది. 2002 లో 9,669 కేసులు బుక్ చేశాము. రూ. 8.08 కోట్లు డబ్బు రావడం జరిగింది. మేము ఈ విషయమై గట్టి చర్యలు తీసుకుంటున్నాము. ఎక్కడైనా అక్రమంగా చార్జీలు పెంచడం జరిగితే చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

శ్రీ డి. నాగేందర్ :- మంత్రి గారు చెపుతున్నది , ఆర్‌టిసిని మెరుగుపరచాం కాబట్టి పాసెంజర్స్ అంతా ఆర్‌టిసి బస్సులు ఎక్కాలి అంటున్నారు. అయితే ఆర్‌టిసి బస్సులకు సామాన్య ప్రజలు ఎందుకు ఎట్రాక్ట్ కావడం లేదు ? ఇంకా మన ఆర్‌టిసి బస్సులను మెరుగుపరచవలసిన అవసరం ఉంది. ఇంకా కావలసిన సదుపాయాలు కల్పించాలి. కంపేరిటివ్ ప్రైవేట్ చూస్తే అక్కడ చాలా ఎట్రాక్టివ్‌గా ఉంటున్నాయి. వారు స్లీపింగ్ కోచ్‌లను పెట్టారు. ఇంకా చాలా రకాలైన సదుపాయాలున్నాయి. ఆ విధంగా మీరు కూడా చేసినట్లయితే ప్రజలు ఎట్రాక్ట్ అవుతారు.

శ్రీ బి.వి. మోహన్ రెడ్డి :- అధ్యక్షా, ఆర్‌టిసి సంస్థ గురించి మీకు తెలుసు. భారత దేశంలోనే అతి మంచి ఆర్‌టిసి సంస్థ ఎపిఎస్‌ఆర్‌టిసి మాత్రమే. ప్రయాణీకులు ఆ విధంగా పోతే మేమేమి చేస్తాము? మొట్టమొదటి సారిగా ఆర్‌టిసి సంస్థను మెరుగుపరచడం కోసం ముఖ్యమంత్రి గారు రూ. 100 కోట్లు రాయితీ ఇచ్చారు. విపరీతమైన సదుపాయాలు కల్పిస్తున్నాము.

MADAM SPEAKER: Question No.273(4294) postponed at the request of the member.

## కోనసీమ ప్రాంతంలో మినీ బస్సులను ప్రవేశ పెట్టుట

ప్రశ్న నెం . 274(4231)

సర్వశ్రీ య్యాజీ వేమ, మానేపల్లి(నగరం) ఎన్. ఇంద్రసేనా రెడ్డి – గౌరవనీయులైన రవాణా శాఖా మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా?

అ) ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఇరుకైన రోడ్లలో ప్రయాణానికి మినీ బస్సులను ప్రవేశ పెడుతున్నదా?

ఆ) కోనసీమ ప్రాంతంలో మినీ బస్సులను ప్రవేశపెట్టే ప్రతిపాదన ఏదైనా ఉందా?

ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య లేమిటి?

**రవాణా శాఖా మంత్రి గారు ( శ్రీ బి.వి.మోహన్ రెడ్డి ):-**

అ,ఆ )  లేదండీ.
ఇ)  ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లి :- అధ్యక్షా, నా నియోజక వర్గంలో ముఖ్యమంత్రి గారి స్ఫూర్తితో బలహీన వర్గాలు జన్మభూమి కార్యక్రమంగా నూటికి నూరు శాతం వెళితే ఆర్‌టిసి బస్సులు వెళ్లడానికి గ్రామస్తులు స్థానికంగా వున్న 100 కొబ్బరి చెట్లను తీసి వేయవలసిన పరిస్థితి ఏర్పడింది . ఇక్కడ ఉన్న ఎర్ర బస్సు స్థానే 45 సీటర్స్ బస్సులు వేస్తే ఆ ప్రాంతంలోని గ్రామీణ ప్రజలందరికీ సౌకర్యం కల్పించినట్లు అవుతుంది. కోనసీమ ప్రాంతం నుంచి గతంలో ఎపిఎస్ ఆర్‌టిసి స్లీపర్ కోచ్ అమలాపురం నుంచి హైదరాబాదు వరకు ఉండేది దానిని పునరుద్ధరించాలని కోరుతున్నాను. కోన సీమ ప్రాంతంలో 40 సీటర్ బస్సులను వేసినట్లయితే ఆర్‌టిసి ద్వారా ప్రజానీకానికి మేలైన సేవలు అందించడం జరుగుతుంది. గౌరవ మంత్రి గారు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ బి.వి.మోహన్ రెడ్డి :- అధ్యక్షా, దాదాపు రాష్ట్రంలో 19,320 బస్సులు ఉన్నాయి. ఈ బస్సులు మూడు రకాల కెపాసిటీ కలిగిన సీట్లు కలిగి వుంటాయి. 48 సీట్లు కలవి 773 బస్సులు, 99 సీట్లు కలిగినవి 274 బస్సులు ఉన్నాయి. రాష్ట్రం మొత్తం మీద చిన్న బస్సులు తిరుగుతున్నాయి. కొండ ప్రాంతాలకు, కాలువ గట్ల మీదుగాను, ఇరుకు రోడ్ల మీద తిప్పేందుకుగాను తూర్పు గోదావరి జిల్లాలో 100 బస్సులు తిప్పడం జరుగుతోంది. 18 సీట్లు కలిగినవి 72 బస్సులు, 39 సీట్లు కలిగినవి 28 బస్సులు తిరుగుతున్నాయి. కోనసీమలో 53 చిన్న బస్సులు వున్నాయి. నిన్న గౌరవ సభ్యులు చిన్నారం గ్రామానికి ఈ మధ్యనే బస్సు తిప్పడం జరుగుతోందన్నారు. ఎక్కడైనా స్పెసిఫిక్‌గా కొబ్బరి చెట్లు బస్సులకు అడ్డంగా వుండి ఇబ్బంది వుండే పరిస్థితి వుంటే చిన్న బస్సులను తప్పకుండా ఇవ్వడం జరుగుతుంది. ఎసి బస్సులను గూర్చి అడిగారు. దానికి తగినటువంటి చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

## కళింగ పట్టణానికి రోడ్డు వేయుట

ప్రశ్న నెం. 275(4493)

శ్రీ ఎమ్.వి.కృష్ణా రావు (ఇచ్ఛాపురం)- గౌరవనీయులైన పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా?

అ) శ్రీకాకుళం జిల్లా, కవిటి మండలంలోని కోస్తా ప్రాంత మత్స్యకారుల గ్రామం అయిన కళింగపట్నానికి అప్రోచ్ రోడ్డు లేని విషయం వాస్తవమేనా?
ఆ) 1999 లో గౌరవ ముఖ్యమంత్రి గారు కవిటి మండలాన్ని సందర్శించినపుడు ఈ రోడ్డును వేయడానికి చర్యలు తీసుకుంటామని వాగ్దానం చేసిన విషయం వాస్తవమేనా?
ఇ) పైన పేర్కొన్న రోడ్డును వేయడానికి ప్రభుత్వం నిధులు ఎప్పుడు మంజూరు చేస్తుంది?

**శ్రీ పి. శ్రీనివాస రెడ్డి:-**

అ,ఆ మరియు ఇ ) రూ. 2.15 కోట్ల వ్యయంతో వంతెనను నిర్మించడంతో సహా కళింగపట్నం నుండి కుసుంపురం వరకు రోడ్డు వేయడానికి సంబంధించిన ప్రాజెక్టు నివేదికను రూపొందించడమయింది. ఈ ప్రాజెక్టును ' నాబార్డ్ ' ఆర్థిక సహాయ కార్యక్రమంలో చేర్చే విషయం పరిశీలనలో ఉన్నది.

శ్రీ ఎమ్.వి. కృష్ణారావు ః- అధ్యక్షా, రూ. 2.15 కోట్లు ఎస్టిమేట్ తయారు చేశారు. అయితే ఇప్పుడు అంత సొమ్ము ఖర్చు పెట్టవలసిన అవసరం లేదు. నెట్ వర్క్ పోర్షన్ ఆఫ్ ది రోడ్ , ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రాములో మేము టేకప్ చేయడం జరిగింది . సుమారు రూ. 30 లక్షలు ఖర్చు చేస్తున్నాము. ఆ మిగతా సొమ్మును దయచేసి మంత్రి గారు ఈ సంవత్సరం శాంక్షన్ చేస్తే ఆ రోడ్ కంప్లీట్ అవుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి ః- చాలా సంతోషం . వారు శ్రమతో ఫుడ్ ఫర్ వర్క్ కింద ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు పనులు చేయించారు. మిగిలిన ఇన్‌కంప్లీట్ వర్క్‌ను మేము పూర్తి చేయిస్తాము.

## కృష్ణా జిల్లాలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం

ప్రశ్న నెం .276 (4427)

శ్రీ పి. వెంకటేశ్వర రావు(ముదినేపల్లి) – గౌరవనీయులైన పంచాయతీరాజ్ , గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా?

అ) కృష్ణా జిల్లాలో వ్యక్తిగత లెట్రిన్ల నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులను విడుదల చేయని మాట వాస్తవమేనా?
ఆ) అయితే , అందుకుగల కారణాలేమిటి?

శ్రీ పి. శ్రీనివాస రెడ్డి ః-

అ) కృష్ణా జిల్లాకు ఇప్పటి వరకు మంజూరు చేసిన రూ. 692.76 లక్షల మొత్తానికి గాను రూ. 603.52 లక్షల మొత్తాన్ని ఖర్చు చేయడమయింది. ఇంకనూ రూ. 89.24 లక్షల మొత్తం మిగిలి ఉంది .
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పి. వెంకటేశ్వర రావు ః- మేడమ్ స్పీకర్, కృష్ణా జిల్లాలో 2000-01, 2001-02 లో వ్యక్తిగత లెట్రిన్స్‌కు గాను ఎంత మొత్తాన్ని కేటాయించారు? 2002-03 బడ్జెటులో ఎంత మొత్తాన్ని మీరు కేటాయించబోతున్నారు? ప్రత్యేకంగా రూరల్ ఏరియాలలో ప్రభుత్వం ఈనాడు అనేక కార్యక్రమాలు పెట్టారు. అలాగే లేడీస్‌కు చాలా చేస్తామని ప్రభుత్వం చెబుతున్నది. మరి మహిళలకు ఇబ్బందికరంగా ఉండే కార్యక్రమం రూరల్ ఏరియాలలో ఈ విధంగా వుంది. కాబట్టి ప్రత్యేకంగా రూరల్ ఏరియాలకు ఇంకా ఎక్కువ నిధులు కేటాయించబోతున్నారా? ఇంకా రూ. 89 లక్షలు మిగులు ఉంది అన్నారు. అలా మిగులు ఉండటానికి మీ వద్దకు సరిపడా అప్లికేషన్స్ రాలేదా? వచ్చిన వాటిని కేటాయించక పోవడానికి కారణాలు ఏమిటో మంత్రి గారు చెప్పాలి. 16 వ విడత జన్మ భూమిలో మీకు మొత్తం ఎన్ని అప్లికేషన్స్ వచ్చాయి?
ఉ.10.00

16వ విడత జన్మభూమికి ముందర మీ ఎండిఓ ఆఫీసులో ఎన్ని అప్లికేషన్సు పెండింగ్‌లో ఉన్నాయి? వచ్చిన అప్లికేషన్సు అన్నీటిని కూడా ఏ రకంగా ప్రయారిటీలో తీసుకున్నారో మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాస్‌రెడ్డి:అధ్యక్షా, కృష్ణా జిల్లాలో రెండు రకాల శానిటేషన్ ప్రోగ్రాము అమలులో ఉన్నాయి. ఒకటి హడ్కో క్రింద రెండవది ఐఎస్‌ఎపి, హడ్కో క్రింద కృష్ణా జిల్లాలో 30 వేల యూనిట్స్ మంజూరు చేయడం జరిగింది. అందులో నుంచి 25,976 యూనిట్స్ పూర్తి చేస్తే 519లక్షల 70 వేల రూపాయలు రిలీజ్ చేయడం జరిగింది. 519 లక్షల 52 వేలు హడ్కో ప్రోగ్రాము క్రింద 25,976 యూనిట్సుపూర్తి చేయడానికి ఖర్చు చేయడం జరిగింది . ఐఎస్‌ఎపి క్రింద 4,200 యూనిట్సు ఆ జిల్లాలో శాంక్షన్ చేసి పూర్తి చేయడం జరిగింది. దాని గాను 199899 సంవత్సరంలో 24 లక్షల చిల్లర , 200021, 73లక్షల చిల్లర, 200102, 74 లక్షల 79 వేలు మొత్తం కో టి 73 లక్షల 6వేల రూపాయలు ఐఎస్‌ఎపి ప్రోగ్రాము క్రింద రిలీజ్ చేశాము. 84 లక్షల రూపాయలు ఖర్చు చేశారు, మిగిలిన 89 లక్షల 24 వేల రూపాయలు మిగతా పూర్తి చేసిన వాటికి పేమెంటు చేయడానికి డబ్బు సిద్ధంగా వుంది. రాష్ట్ర వ్యాప్తంగా టోటల్ శానిటేషన్ కాంపెయిన్ ప్రోగ్రాము వుంది. అన్నీ జిల్లాలో కూడా బిలో పావర్టీలైన్ క్రింద ఉన్న వాళ్లందరికి కూడా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించడానికి టోటల్ శానిటేషన్ క్రింద పెట్టాలని ఆలోచన వుంది అది త్వరలో చేస్తామని చెప్పి మీ ద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ పి. వెంకటేశ్వరరావు: అధ్యక్షా, కోటి 73 లక్షల రూపాయలకి 89 లక్షల రూపాయలు ఖర్చుపెట్టలేదని మంత్రిగారు సమాధానంలో చెప్పారు. అప్లికేషన్ మీ దగ్గర పెట్టలేదా? అప్లికేషన్ వచ్చిన కాని వారు చూడక పెట్టలేదా? పెట్టకపోతే వారి మీద ఏమి చర్య తీసుకుంటారు. 1999 నవంబరులో మేము ఎలెక్టు అయితే ఇంతవరకు ఒక్క లెట్రిన్ కూడా జిల్లాలో కట్టడం జరగలేదు. ఒక్క దానికి కూడా శాంక్షన్ ఇవ్వలేదు. కృష్ణా జిల్లాలో ఎందుకు ఇవ్వలేదని నేను అడుగుతున్నాను. జిల్లా కలెక్టరుగారు మాదగ్గర డబ్బులు లేవు కాబట్టి మేము ఇవ్వలేమని చెప్పడం జరిగింది. ఏదన్నా స్వచ్ఛంధ సంస్థలు వెయ్యి రూపాయలు ఇండివిడ్యువల్ లెట్రిన్‌కు కేటాయిస్తే కనుక ప్రభుత్వం దగ్గర నుంచి వెయ్యి రూపాయలు తిరిగి వచ్చే ప్రక్రియ సాగుతావుంది. ఆ రకంగా కాకుండా రెండు వేల రూపాయలు ప్రభుత్వం పూర్తిగా కేటాయించి, కృష్ణా జిల్లాలో రెండు వేల సంవత్సరం నుంచి చెప్పిన అంకెలు అన్నీ 1999 ఎన్నికల ముందు ఇచ్చారు. 1999 అయిపోయిన తరువాత మీరు కేటాయించిన ఇండివిడ్యువల్ లెట్రిన్సు ఏమి లేవు కృష్ణా జిల్లాలో ఎన్నికల ముందు మీరు ఖర్చు పెట్టిన మొత్తం చెబుతున్నారు.

శ్రీ పోచారం శ్రీనివాస్‌రెడ్డి:అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్టు మరుగుదొడ్లకు, ఎన్నికలకు సంబంధం లేదు. పేదలకు పారిశుద్ధ్యం వారు వ్యక్తిగతంగా ఇబ్బంది దూరం చేయడానికి ప్రవేశపెట్టినటువంటి పథకం . నిరంతరంగా కొనసాగేటటువంటి కార్యక్రమం . రాష్ట్ర వ్యాప్తంగా 6 లక్షల 60 వేలు హడ్కో క్రింద ఇస్తే కృష్ణా జిల్లాకు 30 వేలు ఇచ్చాము. నేటివరకు 25,900 పైచిలుకు యూనిట్స్ పూర్తి చేశారని నేను ఇదివరకే చెప్పాను. గౌరవ సభ్యులు అడిగినటువంటి విషయంలో 89 లక్షల 24 వేల రూపాయాలు వారి దగ్గర బ్యాలెన్సు వుందో 4,200 ఐఎస్‌ఎపి ప్రోగ్రాము క్రింద చేపట్టేటటువంటి పనులుకోసం డబ్బు వారి దగ్గర వుంది. కలెక్టరు గారితో మాట్లాడడం జరిగింది. ఆ యొక్క డబ్బు ఎక్కడ పేమెంటు చేయాలనో మండల వారిగా రిలీజ్ చేస్తామని చెప్పి మీ ద్వారా తెలియచేస్తున్నాను.

## నెల్లూరు జిల్లా, విద్యానగర్, ఎన్.బి.కె.ఆర్. సైన్సు మరియు ఆర్ట్స్ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పదవులను భర్తీ చేయుట

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం .276–ఎ(4546–ఐ)

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి (వెంకటగిరి)– గౌరవనీయులైన ఉన్నత విద్యాశాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) నెల్లూరు జిల్లా విద్యానగర్‌లోని ఎన్.బి.కె.ఆర్. సైన్స్ అండ్ ఆర్ట్సు కళాశాల యాజమాన్యం ఎనిమిది ఎయిడెడ్ లెక్చరర్ల ఖాళీ పదవులను భర్తీ చేయడం కోసం సిసిఇని కోరిన విషయం వాస్తవమేనా;
ఆ) అన్ ఎయిడెడ్ పదవులుగా సదరు ఎయిడెడ్ ఖాళీ పదవులను భర్తీ చేయడానికి సిసిఇ అనుమతి ఇచ్చిన విషయం కూడా వాస్తవమేనా?
ఇ) అయితే, అందుకుగల కారణాలు ఏమిటి?
ఈ ) ఆ కళాశాల విద్యార్ధులకు స్కాలర్‌షిప్‌లను మంజూరుచేసే ప్రతిపాదనలు ఏమైనా ప్రభుత్వం వద్ద ఉన్నాయా?

**ఉన్నత విద్యాశాఖ మంత్రిగారి తరుపున పాఠశాల విద్యాశాఖా మంత్రి ( శ్రీ ఎం .వెంకటేశ్వరరావు)**

అ) అవునండి.
ఆ) అవునండి.
ఇ) కఠినమైన ఆర్థిక చర్యలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలోని అన్నీ ప్రయివేటు ఎయిడెడ్ కళాశాలలోని ఖళీగావున్న ఎయిడెడ్ పదవులను భర్తీ చేయడానికి సంబంధించి 1999వ సంవత్సరంలో కళాశాల విద్యాశాఖ కమీషనరుగారి ప్రతిపాదనలను ప్రభుత్వం తిరస్కరించింది. అయినప్పటికి, కాళాశాల విద్యాశాఖ కమీషనరు అన్ ఎయిడెడ్ ప్రాతిపదికపై ఎయిడెడ్ ఖాళీ పదవులను భర్తీచేయడానికి నెల్లూరు జిల్లా విద్యానగర్‌లోని ఎన్.బి.కె.ఆర్. సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాల యాజమాన్యానికి అనుమతి ఇచ్చారు.
ఈ ) లేదండీ.

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి: అధ్యక్షా, మంత్రిగారు సమాధానం ఇస్తూ కఠినమైన ఆర్థిక చర్యలను దృష్టిలో ఉంచుకొని అన్నారు. అంటే గవర్నమెంటు కాలేజిలలో ఒక రూలు, ఎయిడెడ్ కాలేజిలకు ఒక రూలు అనేది అర్థం చేసుకోవలసి ఉందని నేను అనుకుంటున్నాను. నెల్లూరు జిల్లాలో విద్యానగర్‌లో ఎన్‌బికెఆర్ సైన్సు అండ్ ఆర్ట్స్ కాలేజిలో పదవి విరమణ, లేదా రాజీనామావల్ల 8 ఖాళీలు ఏర్పడ్డాయి. ఈ ఎయిడెడ్ పోస్టుల భర్తీ చేసే దానికోసం కళాశాల యాజమాన్యం వారు 27-7-2000 ఫ్యాక్సు మెసేజ్ ద్వారా ఉన్నత విద్యా కమీషనర్‌ను అనుమతి కోరడం జరిగింది.కమీషనర్‌గారి రిఫరెన్సు నెం .1191, తేదీ 182000లేఖ ద్వారా కనపర్చిన ఖాళీలను అన్‌ఎయిడెడ్ పోస్టులు భర్తీ చేసుకోవచ్చునని అనుమతి ఇవ్వడం జరిగింది. కళాశాల యాజమాన్యం వారు జిఓ నెం .12 విద్యాశాఖ , 1011992 ఉత్తర్వులను అనుసరించి 6గురు సభ్యుల గల కమిటి ద్వారా పైన తెలిపిన 8 లెక్చరర్ ఖాళీలను 10.10.2000 , 7గురు అభ్యర్ధులను భర్తీ చేసేదానికి అభ్యర్ధులను ఎంపిక చేసి ఆ పోస్టులను ఎయిడెడ్ పోస్టులుగా కొనసాగించవలసిందిగా ప్రభుత్వం వారిని 31102000 నాడు కోరడం జరిగింది. కాని ఇంతవరకు ప్రభుత్వం దగ్గర నుంచి సమాధానం లేదు. ఇప్పుడు మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో ఆర్థిక ఇబ్బందులు అనేది వచ్చింది. ఎయిడెడ్ పోస్టులు ఖాళీపడి భర్తీ చేయవలసి వచ్చినప్పుడు వాటిని అన్‌ఎయిడెడ్ పోస్టులుగా పరిగణించడం చాలా అన్యాయం . ఈ అంశాన్ని పరిశీలించవలసిందిగా కోరుతూ ఇలాంటి ఎయిడెడ్ పోస్టులను లెక్చరర్స్‌ను సరైన పద్ధతిలో భర్తీ చేయకుండా అన్‌ఎయిడెడ్ పోస్టులుగా కాంట్రాక్టు బేసిస్‌లో భర్తీ చేసుకొంటే రాను, రాను, భవిష్యత్తులో లెక్చరర్సు దొరకక కొరత ఏర్పడి విద్యార్ధుల భవిష్యత్తు, విద్యా ప్రామాణికాలు దెబ్బ తింటాయని మీద్వారా ఈ సమస్యను సత్వరంగా పరిష్కరించవలసిందిగా మంత్రిగారిని కోరుకుంటూ ఆర్థిక సమస్యను దృష్టిలో పెట్టుకొని కాకుండా విద్యార్ధుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఎయిడెడ్ పోస్టులుగా భర్తీ చేసే దానికి అనుమతి ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. ఈ పేపర్సు పంపిస్తున్నాను మేడమ్.

మేడమ్ స్పీకర్: పంపించండి.

శ్రీ మండవ వెంకటేశ్వరరావు:అధ్యక్షా, గౌరవ సభ్యులు కోరినట్టు 2772000 సంవత్సరంలో ఈ ప్రతిపాదనలు పంపించడం జరిగింది. తరువాత వారిని ఫ్యాకల్టీ ఇంప్రూవ్‌మెంటు ప్రోగ్రామ్ క్రింద నెడ్, స్లెడ్ క్రింద ఉత్తీర్ణులైన అభ్యర్థులను యు.జి.సి. స్కేల్సు వచ్చే విధంగా అవకాశం వుంటే భర్తీ చేసుకోవల్సిందని యాజమాన్యానికి తెలియచేయడం జరిగింది. కాని యాజమాన్యం వారు వినియోగించుకోలేకపోయారు. రీసెంటుగా మళ్లీ కూడా వారు 13112001 లో కూడా వారు భర్తీ చేసుకోడానికి పర్మిషన్ అడిగారు. అందులో ఉన్నటువంటి ఒక ఎస్.సి పోస్టును మాత్రం భర్తీ చేసుకోవలసిందిగా 3152001 పర్మిషన్ ఇవ్వడం జరిగింది.

ఉ.10.10

గుర్తించినటువంటి పోస్ట్ విషయంలో ఇందాక నేను తెలియచేసినట్లు అటు యూనివర్సిటీస్ విషయంలోగాని, ఇటు ఎయిడెడ్ కాలేజెస్ విషయంలోగాని ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోవటం జరిగింది. యూనివర్సిటీస్‌కు అయితే అమౌంట్ అంతా గ్రాంట్‌గా ఇచ్చేట్లుగా, ఎయిడెడ్ కాలేజెస్‌కు అయితే వారిని సెల్ఫ్‌గా చేసుకోమని చెప్పాము. అవసరమైతే టెస్ట్ ప్యాకేజ్ క్రింద లెక్చరర్స్‌ను అపాయింట్ చేసుకుని కాలేజెస్ రన్ చేయటం జరుగుతుంది. వారు చెప్పినట్లు ఫర్‌దర్‌గా ఏవిధంగా చేయాలో, వేకెన్సీస్ ఉన్న పోస్టులు ఎట్లా రిక్రుట్‌చేయాలో పరిశీలనలో ఉన్నది. దాని విషయంలో కూడా నిర్ణయం తీసుకుంటాము.

## రాష్ట్రంలో లైబ్రేరియన్ల సర్వీసులను క్రమబద్ధీకరించుట

స్వల్ప వ్యవధి ప్రశ్న సంఖ్య.276-బి (4550-సి)

శ్రీ అసదుద్దీన్ ఒవైసీ - గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) పూర్తి అర్హతలు కలిగి ఉండి తాత్కాలికంగా పనిచేస్తున్న అనేకమంది లైబ్రేరియన్ల సర్వీసులను క్రమబద్ధీకరించని విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

**పాఠశాల విద్యాశాఖామంత్రి (శ్రీ ఎమ్. వెంకటేశ్వరరావు):**

అ) 1038 మంది లైబ్రేరియన్లలో 57 మంది లైబ్రేరియన్ల సర్వీసులను ఇంకా క్రమబద్ధీకరించవలసి ఉంది.

ఆ) గ్రంథాలయ సంస్థల లైబ్రరీలలోపనిచేస్తున్న గ్రేడ్-3, గ్రేడ్-2 లైబ్రేరియన్ల సర్వీసులను క్రమబద్ధీకరించడానికి జిల్లా గ్రంథాలయ సంస్థల ఛైర్మన్లు సమర్థ అధికారులుగా ఉన్నారు.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, many librarians are working temporarily. When the Hon'ble Minister visited Nizamabad he had seen the vacant posts of Librarians. In one such posts of Librarians a lady is working. They are all low paid employees. I request the Hon'ble Minister to fill up the posts. Another issue is abolition of roster system for SGBT Urdu Pandit posts. 900 posts are vacant. I request the Hon'ble Minister to assure the House that the roster system will be taken up immediately so that these posts will be filled up.

శ్రీ ఎమ్. వెంకటేశ్వరరావు: గౌరవసభ్యులు చెప్పినట్లు 57 పోస్టులు మాత్రం ఇంకా రెగ్యులరైజ్ చేయలేదు. వారు చెప్పినట్లు నిజామాబాద్‌లో పోస్టులు ఏవీ ఖాళీగా లేవు. వారు చెప్పిన వాణి అనే ఆమె పోస్ట్ మాత్రం కొంత ఇర్రెగ్యులర్‌గా చేసినట్లు తెలిసింది. 25-6-1998వ సంవత్సరంలో వారికి కూడా అపాయింట్‌మెంట్ ఆర్డర్ ఇవ్వటం జరిగింది. వారు అపాయింట్ అయ్యారు. వారు రోస్టర్ విషయంలో మైనారిటీలకు రిలాక్సేషన్ ఇవ్వాలని అడుగుతున్నారు. అసెంబ్లీలో కంటిన్యూగా ఈ విషయం అడుగుతూ వస్తున్నారు. అది ఫైనల్ స్టేజ్‌కు వచ్చేసింది. ఒకటి, రెండు రోజుల్లో ఆర్డర్స్ ఇస్యూ చేస్తాము.

MADAM SPEAKER: Tea-break for 10 minutes.

(Then the House adjourned at 10.13 a.m. for tea)

## సభ తిరిగి ఉ. గం. 10.30 ని.లకు సమావేశమైంది

(శ్రీ ఎం.వి. కృష్ణారావు అధ్యక్షస్థానంలో ఉన్నారు)

CHAIRMAN: All papers are deemed to have been laid on the Table. All reports are deemed to have been presented.

## సభా సముక్షంలో ఉంచిన పత్రములు

### 1. కృష్ణా జిల్లా, విజయవాడ మహిళా పోలీస్ స్టేషన్‌లో 6.5.1999వ తేదీన శ్రీమతి కోన కృష్ణకుమారి కస్టడీలో మరణించడంపై విచారణా సంఘం నివేదిక ప్రతి

1. A copy of the Report of the Commission of Inquiry to enquire into the custodial death of Smt. Kona Krishna Kumari on 6.5.1999, in Mahila Police Station, Vijayawada, Krishna District together with the Memorandum of action taken thereon, as required under sub-section (4) of Section 3 of the Commission of Inquriy Act, 1952 (Central Act 60 of 1952),

### 2. 2000-2001 సంవత్సరానికి ప్రాగాటూల్స్ లిమిటెడ్ యొక్క 37వ వార్షిక నివేదిక ప్రతి

2. A copy of the 57th Annual Report of Praga Tools Limited for the year 2000-2001, in compliance with Section 619(A)(2) of the Companies Act, 1956, and

### 3. 1998-99, 1999-2000 సంవత్సరాలకు గాను హైదరాబాదు నగరపాలక సంవస్థ యొక్క పరిపాలనా నివేదికల ప్రతులు

3. A copy in each of the Administrative Report of the Municipal Corporation of Hyderabad for the year 1998-99 and 1999-2000, as required under Section 181 of the Hyderabad Municipal Corporation Act, 1955.

## కమిటీల నివేదికల సమర్పణ

### 1. అనుగతచట్ట నిర్మాణ కమిటీ నివేదిక

SRI DADI VEERABHADRA RAO, CHAIRMAN, COMMITTEE ON SUBORDINATE LEGISLATION: Sir, I beg to present:

"The Second Report of the Committee on Subordinate Legislation (2000-2002)."

CHAIRMAN: Report presented.

### 2. ప్రభుత్వ హామీల కమిటీ నివేదిక

SRI A. PRABHAKAR REDDY, CHAIRMAN, COMMITTEE ON GOVERNMENT ASSURANCES: Sir, I beg to present:

"The First Report of the Committee on Government Assurances (2000-2002)."

CHAIRMAN: Report presented.

### 2002-2003వ సం .పు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

| | | | | |
|---|---|---|---|---|
| అభ్యర్థన నెం . | II | (02) | – | గవర్నరు మరియు మంత్రిమండలి |
| అభ్యర్థన నెం . | VI | (04) | – | ఎన్నికలు |
| అభ్యర్థన నెం . | XI | (11) | – | సాధారణ పరిపాలన |
| అభ్యర్థన నెం . | XXVIII | (28) | – | సమాచారం మరియు ప్రచారం |
| అభ్యర్థన నెం . | LV | (55) | – | సమాచార సాంకేతిక విజ్ఞానము మరియు కమ్యూనికేషన్లు |
| అభ్యర్థన నెం . | I | (01) | – | రాష్ట్ర శాసనమండలి |
| అభ్యర్థన నెం . | LII | (52) | – | టూరిజం |

SRI P. ASHOK GAJAPATHI RAJU, MINISTER FOR REVENUE (ON BEHALF OF CHIEF MINISTER): Sir, with your permission and on behalf of the Chief Minister, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 9,33,91,000/- under Demand No. II(2) - Governor and Council of Ministers,"

"That the Government be granted a sum not exceeding Rs. 5,96,46,000/- under Demand No. IV (4) - Elections," and

"That the Government be granted a sum not exceeding Rs. 94,91,67,000/- under Demand No. XI (11) -General Administration."

SRI S. CHANDRAMOHAN REDDY, MINISTER FOR INFORMATION AND PUBLIC RELATIONS: Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 45,07,83,000/- under Demand No. XXVIII (28) - Information and Publicity."

SRI P. ASHOK GAJAPATHI RAJU, MINISTER FOR REVENUE (ON BEHALF OF MINISTER FOR EMPLOYMENT GENERATION AND INFORMATION TECHNOLOGY): Sir, with your permission and on behalf of the Minister for Employment Generation and Information Technology, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 54,83,22,000/- under Demand No. LV (55) - Information Technology and Communications."

SRI P.ASHOK GAJAPATHI RAJU, MINISTER FOR REVENUE (ON BEHALF OF MINISTER FOR FINANCE): Sir, with your permission and on behalf of the Minister for Finance, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 29,94,56,000/- under Demand No. I (1) - State Legislature."

SRI T. SRINIVASA YADAV, MINISTER FOR TOURISM AND CULTURE: Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 47,08,71,000/- under Demand No. LII (52) - Tourism."

CHAIRMAN: Demands moved. Cut motion Nos 852 to 882 are deemed to have been moved.

## ప్రకటనలు

### 1. బి.జె.పి. శాసనసభాపక్షం ఆఫీసు బేరర్ల ఎంపిక గురించి

### 2. 74వ మరియు 304వ నిబంధన క్రింద ప్రస్తావించబడవలసిన అంశాల వాయిదా గురించి

CHAIRMAN: 1) I am to announce to the House that as per the letter, dated 26.3.2002, received from Sri N. Indrasena Reddy, Floor Leader of B.J.L.P., the following have been elected as office-bearers of B.J.L.P.

Sri N. Indrasena Reddy, Floor Leader
Sri M.A.Vema, Deputy Leader

Sri M.Dharma Rao, Secretary
Dr. M.S.Parthasarathy, Treasurer
Sri T.Venkataramana Reddy, Whip

2) All the notices under rules 74 and 304 are postponed.

## 2001-2002 సం . నకు వ్యయపు అనుబంధ అంచనాలు

SRI Y. RAMAKRISHNUDU, MINISTER FOR FINANCE: Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.1183,85,38,000/- for further expenditure in the year 2001-2002 as per the Heads of Demands shown in the Notice, dated 23rd March, 2002."

CHAIRMAN: Motion moved. Now Minister for Power.

## విద్యుత్ ఛార్జీల విషయంలో ఇంధనశాఖామంత్రి క్లారిఫికేషన్

శ్రీ కె.సుబ్బరాయుడుః అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ నరసింహయ్య గారు లేవనెత్తిన అభ్యంతరానికి నేను ఒక చిన్న క్లారిఫికేషన్ ఇస్తున్నాను. అదేమిటంటే... వారు అగ్రికల్చరల్ లిఫ్టులకు చాలా ఎక్కువగా అంటే నాలుగు వందల రూపాయలకు పైగా పెంచారని చెప్పడం జరిగింది. దాని గురించి వివరణ ఇవ్వడమేమంటే.... గత సంవత్సరం హెచ్.టి. ఇరిగేషన్‌ను ఎ.పి.ఆర్.ఇ.సి. వారు కేటగిరీ-4 క్రింద నిర్ణయించడం జరిగింది. అయితే ఈ సంవత్సరం దానిని కొద్దిగా మార్చడం జరిగింది. దాని ప్రకారం ఈ సంవత్సరానికి గత సంవత్సరానికి తేడా ఏమిటంటే గత సంవత్సరం రైతాంగం మెయింటెయిన్ చేసుకునే లిఫ్టులను ప్రభుత్వ లిఫ్టులను రెండింటినీ కేటగిరీ-4 క్రింద ఉంచడం జరిగింది. అయితే ఈ సంవత్సరం ఎ.పి.ఆర్.ఇ.సి. వారు చేసిన మార్పు ప్రకారం ప్రభుత్వ లిఫ్టులను కేటగిరీ-4 (ఎ) క్రింద రైతాంగం మెయింటెయిన్ చేసుకునే లిఫ్టులను కేటగిరి-4 (బి) క్రింద పరిగణించడం జరుగుతుంది. అదేవిధంగా ప్రభుత్వం విద్యుచ్ఛక్తి ఛార్జీలను భరించే లిఫ్టులకు సంబంధించిన పవర్‌ను మాత్రమే యూనిట్‌కు రూపాయి 75 పైసలుగా ఎ.పి.ఆర్.ఇ.సి. వారు నిర్ణయించడం జరిగింది. అంటే ఇందులో ప్రతి పైసా కూడా ప్రభుత్వమే భరిస్తుంది కాబట్టి రైతులు ఒక్క పైసా కూడా చెల్లించవలసిన అవసరం ఉండదు. అదేవిధంగా రైతులు మెయింటెయిన్ చేసుకునే లిఫ్టులకు సంబంధించిన విద్యుచ్ఛక్తి ఛార్జీలను ఒక్క పైసా కూడా పెంచలేదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. మొన్న నేనిచ్చిన స్టేట్‌మెంట్లోని అనెగ్జర్-4లో కూడా చాలా క్లియర్‌గా ఈ విషయం చూపించడం జరిగింది. టోటల్ ఇన్‌కం ఎంత వస్తుందో, ఈ విధంగా పెంచడం వల్ల వచ్చే డిఫరెన్స్ అమౌంట్ 21 కోట్ల రూపాయలను ప్రభుత్వమే భరిస్తుందని కూడా చాలా క్లియర్‌గా అందులో చెప్పడం జరిగింది. కాబట్టి ఈ విషయంలో అటు రైతులకు కాని ఇటు గౌరవ సభ్యులకు కాని ఎటువంటి అనుమానాలు ఉండనవసరం లేదని కూడా నేను తెలియజేస్తున్నాను.

ఉ.10. 40

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, తమరి ద్వారా మనవి చేసేదేమంటే, 35 పైసల నుంచి 178 పైసలకు పెంచినట్లుగా వారు కూడా ఒప్పుకున్నారు. ఒకవైపు ఈ తాత్కాల్ పేరుతో రూ. 1.25పైసలు యూనిట్ అనీ, లేకపోతే లైన్ కాస్ట్ అనీ అంటున్నారు. మేము అడిగిన దానికి సంబంధించి క్లారిఫై చేయకపోవడమన్నది రైతుల ఎడల మంచి సంకేతాలు కావు. ప్రతి సంవత్సరమూ లిఫ్ట్ రైతుల కోసం మేము అర్థించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఈవెన్ దెన్, మీరు చేసే పరిస్థితుల్లో .--------------

SRI Y.RAMAKRISHNUDU: Sir, I am on a point of order. అధ్యక్షా, గౌరవ సభ్యులు క్వశ్చన్ అవర్‌లో ఒక ఎడ్జోర్న్‌మెంటు మోషన్‌కు సంబంధించి నోటీసు ఇచ్చారు, దాన్ని మీరు డిస్‌ఎలౌ చేయడం జరిగింది. గవర్నమెంటు నుంచి క్లారిఫికేషన్ ఇస్తే బాగుంటుందని గౌరవ ప్రతిపక్షనాయకులు రాజశేఖర్‌రెడ్డిగారు కూడా అన్నారు. వారు అడిగిన తర్వాత దానికి గవర్నమెంటు కూడా క్లారిఫికేషన్ ఇచ్చింది. ఇచ్చిన తర్వాత మళ్లీ ఫర్‌దర్ డిస్‌కస్ చేయాలని, దాన్ని రివైవ్ చేయాలని కోరడం కరెక్ట్ కాదు. ఇచ్చినటువంటి క్లారిఫికేషన్ తో వారు సంతృప్తి చెందవలసిన అవసరం వుంది. Clarification is very clear. There is no burden on the Government as far as Government lifts are concerned.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, నేను వేరే సబ్జెక్ట్‌లోకి వెళ్లడం లేదు, నేను ఒక్కటే ఒక్క విషయం అడుగుతున్నాను. 35 పైసల నుంచి 178 పైసలకు పెంచిన దాన్ని మేము భరిస్తున్నాం, రైతులకు ఇబ్బంది లేదని అంటున్నారు. 436 శాతం పెంచుతున్నారు, మీరు భరిస్తున్నపుడు ఎందుకు పెంచాలని అడుగుతున్నాను. ఇదంతా ఏదో ఒక విధంగా రైతులను మోసం చేయడానికే అని అంటున్నాను. మీరు భరించేటపుడు పెంచవలసిన అవసరం ఏమి వచ్చింది? ప్రభుత్వం దగ్గర డబ్బు ఏమైనా ఎక్కువ వుందా? రైతులకు మేము ఏదో చేస్తున్నామని చెప్పి వారిని కావాలని మోసం చేయడం తప్ప మరొకటి కాదు. ఇప్పటికైనా సరే, మంత్రిగారిని, ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాను. రైతులకు దేవాదుల లిఫ్ట్ అంటున్నారు, నల్గొండ, కరీంనగర్ జిల్లాల్లో లిఫ్ట్‌లు నడుస్తున్నాయి. రైతులే కొన్నింటిని మెయిన్‌టెయిన్ చేసుకుంటున్నారు. దయచేసి టోటల్‌గా ఈ పెంచిన దాన్ని ఉపసంహరించండి, ఇర్రేషనల్‌గా పెంచారు, 436శాతం పెంచారు, దయచేసి దీన్ని విత్‌డ్రా చేసుకొమ్మని కోరుతున్నాను.

శ్రీ కె. సుబ్బారాయుడుః అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన దానికి నేను చాలా క్లియర్‌గా క్లారిఫికేషన్ ఇచ్చాను. రైతు సోదరులు మెయిన్‌టెయిన్ చేసుకుంటున్న వంటి లిఫ్ట్‌లకు ఈ 178పైసలు వర్తించదని చాలా క్లియర్‌గా చెప్పాను. గత సంవత్సరం మాదిరిగానే కంటిన్యూ అవుతున్నారు. కేవలం ప్రభుత్వపరంగా మెయిన్‌టెయిన్ చేయబడుతున్న లిఫ్ట్‌లకు సంబంధించి ఎపిఇఆర్‌సి ఫిక్స్ చేసిన 175 పైసలను మేము ఆమోదించడం జరిగింది. ఖచ్చితంగా ఇది రైతులు మెయిన్‌టెయిన్ చేసుకునే లిఫ్ట్‌లకు వర్తించదని ప్రభుత్వ పరంగా ఎస్యూరెన్స్ ఇస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, ప్రభుత్వం దగ్గర డబ్బు సర్‌ప్లస్ వుందా? ఇర్రేషనల్‌గా పెంచారు 436శాతానికి. దీన్ని తగ్గించమని కోరుతున్నాను. లేకపోతే పూర్తిగా ఎత్తేయండి. 436శాతం పెంచి గవర్నమెంటు చెల్లిస్తుందనంటే న్యాయం కాదు. ఇప్పటికే గవర్నమెంటు దగ్గర డబ్బులు లేవని రోజూ చెబుతున్నారు. మీరు చెల్లించరు, మీరు ఖచ్చితంగా ఫెయిల్యూర్ అవుతారు, రైతుల మీద భారం వేస్తారు, అందుకుని దీన్ని విత్‌డ్రా చేసుకోమని కోరుతున్నాను.

శ్రీ కె. సుబ్బారాయుడుః అధ్యక్షా, వారికి అర్థం అయ్యేలా చెప్పాను. మేము రిటెన్‌గా ఇచ్చిన స్టేటుమెంటులో కూడా చాలా క్లియర్‌గా చెప్పడం జరిగింది. ఈరోజు కూడా ఖచ్చితంగా చెబుతున్నాం, ప్రభుత్వం మెయిన్‌టెయిన్ చేస్తున్న లిఫ్ట్‌లకు

సంబంధించి మాత్రమే ఎపిఇఆర్‌సి టారిఫ్ ఆర్డర్ ఇచ్చింది. ఎపిఇఆర్‌సి ప్రభుత్వం మీదనే భారం పెట్టింది. దీన్ని భరించడానికి ప్రభుత్వం కూడా సిద్ధంగా వుంది. దాని గురించి రైతులు ఆందోళన చెందేలా చేయవలసిన అవసరం, గౌరవ సభ్యులు ఆందోళన పడవలసిన అవసరం లేదని చెబుతున్నాను.

(Interruptions from Dr.M.V.Mysoora Reddy)

CHAIRMAN: Mysoora Reddy Garu, we are not going into the discussion. No, please. ఒక విషయాన్ని చెబుతాను వినండి, రెగ్యులేటరీ కమిషన్ రేట్లు పెంచింది, దాన్ని ఒప్పుకుంటే ప్రజల మీద భారం పడుతుంది, లేకపోతే గవర్నమెంటే దాన్ని బేర్ చేయాలి. Regulatory Commission has to be paid those rates either by the people or by the Government. That is the condition. ఇక దాని గురించి ఆలోచన ఎందుకు?

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, రెగ్యులేటరీ కమిషన్‌కు సంబంధించి ఒక విషయాన్ని చెబుతాను. రెగ్యులేటరీ కమిషన్ సావరిన్ కాదు. రెగ్యులేటరీ కమిషన్ తన ఇష్టం వచ్చినట్లు వ్యవసాయంమీద పెంచినపుడు దాన్ని ప్రభుత్వం అడగడానికి వీలు వుంది. Otherwise we can make an amendment from this House. విద్యుత్‌కు సంబంధించి చెల్లించవలసిన బకాయిలను చెల్లించడానికి మీరు సిద్ధంగా లేరు. ఈ పెంచిన దాన్ని ప్రభుత్వం చెల్లిస్తుందని అంటున్నారు, పది నెలలు, పదకొండు నెలలు గడిచినా రిపేర్లు చేసిన వారికి డబ్బులు ఇవ్వలేదు. 436 శాతం పెంచి, రైతాంగం మీద భారం వేయమని అంటే ఎది ఎంతవరకు కరెక్ట్? రైతాంగాన్ని మీరు ముంచబోతున్నారు, రైతాంగాన్ని మీరు మభ్యపెడుతున్నారు, ఇది రైతాంగాన్ని ముంచే చర్య, మభ్యపెట్టే చర్య. ఈ పెంచిన 436శాతం ఏ రకంగానూ న్యాయం కాదు. 35 పైసల నుంచి 178 పైసలకు పెంచడం న్యాయం కాదు. తగ్గించమని కోరుతున్నాను. తగ్గించమని చెప్పండి అధ్యక్షా .

CHAIRMAN: Special Mention, Budda Prasad Garu

(Interruptions)

Government will bear it.

శ్రీ కె. సుబ్బారాయుడు: అధ్యక్షా, రైతులు భరించే దాంట్లో 436 శాతం పెంచలేదని నేను చాలా క్లియర్‌గా చెప్పాను. 35పైసలు మాత్రమే రైతులు భరించాల్సి వుంటుంది, అది కూడా లిఫ్ట్‌లకు ఫ్లాట్ రేటుగా 35 పైసలు మాత్రమే పడుతుంది. ప్రభుత్వం భరించే దానికి సంబంధించి మాత్రమే ఎపిఇఆర్‌సి పెంచింది . దీన్ని ప్రభుత్వమే పూర్తిగా భరిస్తుంది. రైతుల మీద భారం పడదనే విషయం గౌరవ సభ్యులు తెలుసుకోవాలి. ఇందులో ఎటువంటి దాపరికం లేదు. రిటెన్‌గా ఇచ్చిన స్టేటుమెంటులో కూడా చాలా క్లియర్‌గా చెప్పాం . అధ్యక్షా, నిజంగా నిద్రపోయే వాళ్లను లేపడం ఈజీ గాని, నిద్రపోతున్నట్లు నటించే వాళ్లకు మెలకువ తెప్పించడం కష్టమనే సామెతను వారికి తెలియజేస్తున్నాను.

(Interruptions)

CHAIRMAN: No, Sir. No, please. Special Mention by Surekha garu… You are repeatedly asking for something. Government is repeatedly saying the same thing. I am not here to force the Government to give an answer which you like. Kindly resume your seats.

(Sri Nomula Narsimhaiah and Sri Sunnam Rajaih went to Podium – " లిఫ్ట్ రైతులపై 35 పైసలు యూనిట్ నుంచి 178 పైసలకు పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి" అనే పేపర్ బ్యానర్స్‌ను సిపిఎం సభ్యులు సభలో ప్రదర్శించారు.)

CHAIRMAN: I request the Minister for Legislative Affairs to give a suggestion.

## ప్రభుత్వ ప్రతిపాదన

## శ్రీ నోముల నర్సింహయ్య మరియు శ్రీ సున్న రాజయ్య సస్పెన్షన్ల గురించి

SRI Y.RAMAKRISHNUDU, MINISTER FOR LEGISLATIVE AFFAIRS: Sri, I beg to move:

"That under sub-rule(2) or Rule 300 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following members named by the Hon'ble Speaker be suspended from the service of the House for one day:

Sri Nomula Narsimhaiah and
Sri Sunnam Rajaiah"

CHAIRMAN: Motion moved. The question is:

"That under sub-rule(2) of Rule 300 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following members named by the Hon'ble Speaker be suspended from the service of the House for one day:

Sri Nomula Narsimhaiah and
Sri Sunnam Rajaiah"

(Pause)

The motion was carried and the members were suspended from the service of the House for one day.

CHAIRMAN: I request you please to leave the House.
ఉ.10.50

Now, I would request the Hon'ble Members to leave the House.

శ్రీ నోముల నర్సింహయ్య: ఇంత కంటే దగా ఇంకొకటి లేదు. రైతాంగాన్ని దగా చేస్తున్నారు.

CHAIRMAN : It is all over. You are speaking from the wrong place. Kindly leave the House.

( But the Hon'ble Members expressed their desire to stay at the podium as a mark of protest and denied to leave the well of the House after their suspension)

( Addressing the Members) Both of you were named by me and got suspended from the service of the House Therefore, I would request you to kindly leave the House.

( But both the CPI (M) Members Sri Nomula Narasimhaiah and Sri Sunnam Rajaiah refused to leave the House and continued with their slogans demanding the Government to reduce the LI power charges)

( As the requests from Chair were unable to pacify both the Hon'ble Members, Marshals were called in to extend physical assistance in lifting the the Members away from the precincts of the House)

( When the Marshals entered the Well of the House and lifted the Members to take them away from the House, the Congress Members sitting adjacent to the podium rushed into the well and prevented marshals from forcible eviction of suspended Members)

Dr. Y.S. RAJASEKHAR REDDY : (without mike) Sir, this is inhuman. Sir, I want to speak. Please give me an opportunity.

CHAIRMAN : Ok, I will give you an opportunity. You can speak from your seat.

( Dr. Y.S. Rajasekahar Reddy who was standing in the Well of the House went back to his seat and started speaking from there)

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, Sir, the way this Government is playing with democracy is uncharitable. It is owfully bad. కనీసం ఒక అప్పీల్ లేకుండా, మిగిలిన ఫ్లోర్ లీడర్సును అప్పీల్ చేయమని అడుగకుండా వెల్‌లో కూర్చున్నారని, మీకు మెజారిటీ ఉన్నంతమాత్రాన నాలుగు నిమిషాలలో మెంబర్సును సస్పెండ్ చేస్తారా? రియల్లీ టూమచ్. ప్రజాస్వామ్యాన్ని ఈ పద్ధతిలో పరిరక్షించలేరు. ఇటీజ్ రియల్లీ టూమచ్. హౌస్‌లో మీకు మెజారిటీ ఉందని, మమ్మల్లను మాట్లాడనివ్వకుండా , మాకు అవకాశం ఇవ్వకుండా , మీరు సస్పెన్షన్‌కు రెజల్యూషన్ మూవ్ చేశారు. This is too much. మేము డివిజన్ అంటున్నాము. డివిజన్ ఏర్పాటు చేయకుండా , మార్షల్స్ వచ్చి ఎత్తుకు పోవడం ఏమిటి? ఇదేమి పద్ధతి? Sir, I am appealing through you to the Hon'ble Minister for Legislative Affairs. First, let the motion moved by him for suspension should be withdrawn. ముందు విత్‌డ్రా చేసుకోండి. Let the Hon'ble Members who are standing at the podium should be requested to resume their seats, so as to bring the House in Order. ఇవన్నీ కాకపోతే , దాని తరువాత రెజల్యూషన్ మూవ్ చేయాలనుకుంటే, మేము డివిజన్ అన్న తరువాత, డివిజన్‌కు వీలు కాకపోతే డివిజన్‌లో ఓడిపోతే, అప్పుడు మీరు బయటకు పంపించండి. చిన్న పిల్లల మాదిరిగా ఆషామాషీగా వ్యవహరించడం బాగలేదు. చాలా అన్యాయంగా ఉంది. ఇది నత్తింగ్ బట్ రౌడీయిజమ్.

(పోడియం వద్ద నుండి శ్రీ సున్నం రాజయ్య, శ్రీ నోముల నర్సింహయ్యల నుంచి రైతాంగం నడ్డి విరుస్తున్నారు అని నినాదాలు )

శ్రీ వై.రామకృష్ణుడుః అధ్యక్షా, పొద్దుటి నుండి కూడా ప్రొసీడింగ్సు అందరూ ఫాలో అవుతున్నారు. నిన్న ఒక ఇష్యూ అయిపోయింది. ఈరోజు మరల వచ్చి క్లారిఫికేషన్ on the same issue, they are seeking clarificiation and stalling the proceedings of the House. That is what they meant by democracy ?

**(అంతరాయం)**

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః నిన్నటి సమస్యకు, ఈ సమస్యకు సంబంధం లేదు. మొత్తం రైతులకు సంబంధించి ప్రభుత్వం చేసే స్కీమ్సుకు 450 శాతం పెంచారు. దీని వల్ల తప్పుడు సంకేతాలు పంపబడుతున్నాయి. దానిని విత్‌డ్రా చేయమని కమ్యూనిస్టు పార్టీ వారు అంటున్నారు. వి ఆర్ ఆల్ సపోర్టింగ్ దట్ . ప్రభుత్వం ఇది చేయడానికి వీలులేదు అనుకుంటే మమ్ములను అందరిని అడగమనండి. మా అభిప్రాయం తీసుకోమనండి. ఏమి చేయకుండా రెండు నిమిషాల సమయం ఇవ్వకుండా, ఈ విధంగా చేయడం ప్రజాస్వామ్యం కాదు. ఇది ఖచ్చితంగా **★★ మేము కోరుతున్నది ఏమిటంటే.............

(అంతరాయం)

శ్రీ టి.దేవేందర్ గౌడ్ః సర్, మార్నింగ్ సిపిఐఎమ్ మెంబర్స్ లిఫ్ట్ ఇరిగేషన్ సంగతి గురించి అడిగారు. దానిలో స్పెసిఫిక్‌గా ఎపిఇఆర్‌సి వారు ఇచ్చిన రేట్సు మీద గవర్నమెంట్ సబ్సిడైజ్ చేస్తుంది.ఆ సబ్సిడీని టోటల్‌గా పవర్ బడ్జెట్ నుండి కాకుండా ఇరిగేషన్ బడ్జెట్ నుండి ఇస్తే ఫర్వాలేదు. ఆ విధంగా పెట్టకుండా, దానిలో మాత్రం రేట్స్ మెన్షన్ చేస్తామన్నారు. It is a technical subject. He clarified the point. మినిస్టరుగారు ఈవిషయం గురించి చాలా క్లియర్‌గా స్పష్టంగా చెప్పారు. ఆ మెంబర్సు యొక్క ఇంటెన్షనల్లా ఏదో ఒక విధంగా సస్పెండ్ కావాలన్నట్టు కనపడుతుంది. ఏటర్మ్ లోపల క్లారిఫికేషన్ ఇస్తారో, దీనికి సంబంధించినంత వరకు గవర్నమెంట్ ఇంటెన్షన్ కాని మనకు ఎక్కడా ఇంటెన్షన్ కాదని చెప్పి క్లియర్‌గా టర్మ్సులో చెప్పిన తరువాత మరల వారు అలా చేయడం దానికి అపోజిషన్ లీడర్‌గారు ఒక బాధ్యత గల వ్యక్తి ఇలాంటి సమస్యలు వచ్చినప్పుడు ఒక పెద్ద మనిషిలాగా పరిష్కారం చేసుకోవాలి కాని ఆయనను రెచ్చగొట్టేట్టు ప్రభుత్వాన్ని మీరు ★★ చేస్తున్నారని మాట్లాడుతూ ఉంటే ఎలా? వారికి ఊతపదం ★★ అయినంత మాత్రాన, అదిఈజీగా ఒక ఊతపదం లాగా వారికి వస్తుంది తప్ప ఇంకొకటి కాదు. వారికి అది సామాన్య వర్డ్‌గా కనిపించవచ్చు. But for us, it is a serious thing. We will take very serious objections to his comments. అది చాలా పొరపాటు . అలా మాట్లాడడం దౌర్భాగ్యమైన విషయం . మంచి పద్ధతి కాదు. ఇది హుందాతనంగా ఉండదని తెలియచేస్తున్నాను.

**ఉ. 11.00**

శ్రీ తుమ్మల నాగేశ్వర రావుః అధ్యక్షా, .....

** Expunged as ordered by the Chair.

శ్రీ డి. నాగేందర్ః అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడిన తరువాత మళ్లీ ఎట్లా ఇస్తారండీ? What is this?

శ్రీ తుమ్మల నాగేశ్వర రావుః ఎవరికి న్యాయం ఉంది? న్యాయం ఉందా, లేదా అనేది కొద్ది సేపు వింటే తెలుస్తుంది.

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం )

శ్రీ డి. నాగేందర్ః అధ్యక్షా,...

శ్రీ తుమ్మల నాగేశ్వర రావుః అధ్యక్షా, ఏది రౌడీయిజం? అది రౌడీయిజమా? ఇది రౌడీయిజమా? " మీరు చెప్పేదేమిటి" అన్నట్లుగా అనడం రౌడీయిజం కాదా? " మీ రౌడీయిజం తెలుసు, మీ చరిత్ర తెలుసు, జాతి తెలుసు, నీతి తెలుసు " వారేం నాకు చెప్పక్కర లేదు. నేను లిఫ్ట్ ఇరిగేషన్ గురించి చెప్పదలుచుకున్నాను. నాగేందర్‌కు లిఫ్ట్ గురించి తెలియదు, రైతు గురించి తెలియదు, రౌడీయిజం ఒక్కటే తెలుసు. దాని గురించి చెప్పదలచుకోలేదు. నర్సింహయ్యగారు అడగే దాని గురించి చెబుతున్నాను. రైతుల గురించి అడిగితే చెబుతాను, లిఫ్ట్ గురించి అడిగితే చెబుతాను.

నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ లెఫ్ట్ కెనాల్ మీద గత 50 సంవత్సరాల నుంచీ, స్వతంత్రం వచ్చిన దగ్గర నుంచీ లిఫ్ట్ ఇరిగేషన్ పెట్టమని చెప్పి రైతులు అడుగుతుంటే, 1983లో తెలుగు దేశం పార్టీ వచ్చే వరకూ ఒక్క ఎకరానికి కూడా లిఫ్ట్ పెట్టని ఉదంతం నల్గొండ, ఖమ్మం జిల్లాలలో ఉంది. అయితే ఎన్.టి. రామారావుగారు వచ్చిన తరువాత తెలంగాణా ప్రాంతంలో ఏదయితే పెద్ద మనుషుల ఒప్పందం ప్రకారం నీరు ఇవ్వాలని ఉందో, ఎట్టి పరిస్థితిలోను నీరు ఇవ్వాలని .......

(ఇంటరప్షన్స్)

శ్రీ నోముల నర్సింహయ్యః రామారావుగారి పేరు ఎత్తే అర్హతే లేదు.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావుః ఆ నాడు ఎల్. 1 ప్రాజెక్ట్ దగ్గర నుంచీ లిఫ్ట్ ఇరిగేషన్స్ అన్నీ కూడ తెలుగు దేశం పార్టీ స్థాపించిన తరువాతే దానికి మొన్నటి వరకూ, చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రి అయ్యే వరకూ హెచ్.టి ప్రకారం వసూలు చేసే వారు. నేను జి.వొ ఇచ్చాను. హెచ్.టి కాదు ఎల్.టి బేసిస్ మీద, ఎల్.టి స్లాబ్ ప్రకారంగా వసూలు చెయ్యాలని చెప్పాను. గవర్నమెంట్ మెయిన్‌టెయిన్ చేసే లిఫ్ట్స్‌కు ఎ.పి.ఇ.ఆర్.సి ద్వారా ఆ స్లాబ్ రేట్స్ వసూలు చేసి, మిగతాది గవర్నమెంట్ భరిస్తుంటే , అది కూడా ఇష్టపడని వీరు, లిఫ్ట్ ఇరిగేషన్స్ మూత పడాలని, రైతులు నాశనం కావాలని తప్ప, అక్కడ పంట పండాలని కాదు. మళ్లీ రౌడీయిజం అంటారా?

శ్రీ పి. అశోక్ గజపతి రాజుః పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్...

డా. ఎం.వి. మైసూరా రెడ్డి ః పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్.

CHAIRMAN; He is on Point of Order. Let him speak.

SRI P. ASHOK GAJAPATHI RAJU : Sir, we have got certain rules and Parliamentary Practies in this House. Sir, when a Member enters the Well of the House and climbs the podium and speaks from there, it amounts to automotic suspension. But inspite of that, under Rule-300 a motion has been moved and was approved by this august House. Then the Chair, in order to enforce the decision of this august House, instructed the marshals to do their job. But Sir, it is unfortunate that the for the first time, in the history of the Legislature no less than person of the stature of Leader of the Opposition physically assaulted and caused obstruction to the marshals from discharging their duties. Sir, the Leader of the Opposition calls himself a democrate and others as rowdies. Sir, the act performed by him was a clear act of rowdism. Sir, this is nothing but Breach of Privilege of this House. Sir, not only the Leader of the Opposition but also the other Members who caused obstruction should be suspended from the Service of the House and this suspension should be carried out immediately. This is my submission Sir.

( శ్రీ నోముల నర్సింహయ్య నుండి అంతరాయం )

CHAIRMAN : First of all, both of you resume your seats.

( శ్రీ నోముల నర్సింహయ్య మరియు శ్రీ సున్నం రాజయ్య వారి స్థానాలకు వెళ్లడం జరిగింది.)

శ్రీ నోముల నర్సింహయ్యః రౌడీయిజానికి వారసత్వం వారే. హైటెక్ రౌడీయిజం. హైటెక్ మోసం చేస్తున్నారు. దగా చేస్తున్నారు. హైటెక్ రౌడీయిజం చేస్తున్నారు.

డా. ఎం.వి. మైసూరా రెడ్డిః పాయింట్ ఆఫ్ ఆర్డర్. నీతులు మాట్లాడినట్లే ఉంది, తిట్లు తిట్టినట్లే ఉంది. సబ్జెక్ట్ లోకి నేను పోను. చాలా మంది సబ్జెక్ట్ గురించి చెప్పారు. మిత్రులు అదే సమస్య మీద రైజ్ చేశారు. తరువాత మంత్రిగారి నుండి క్లారిఫికేషన్స్ అడిగారు. అడిగేటప్పుడు కొంచెం ఎమోషన్ వచ్చి, అక్కడకు వచ్చి నిలుచున్నారు. ఉన్న ఒక్క నిమిషంలో కనీసం ఫ్లోర్ లీడర్స్‌ని అడగడం, వారికి నచ్చచెప్పమని అడగడం కానీ ఎవరయినా ప్రయత్నం చేశారా? ఆ రకమైన ప్రయత్నం ఏదీ చెయ్యకుండానే ఒక్క నిమిషంలోనే, సభ నోటీస్‌కు రాకుండానే చేశారే. మీరు అడిగారా చెప్పండి.

CHAIRMAN; It went on for a long time.

డా. ఎం.వి. మైసూరా రెడ్డి (కమలాపురం)ః లెజిస్లేటివ్ మినిస్టర్ గారు అడిగారు. మీరు అడగలేదు. ఒక్క నిమిషంలోనే రెజల్యూషన్ మూవ్ చేసి, అడాప్ట్ చెయ్యడం అంటే, బ్రూటల్ మెజారిటీ ఉందని, ఇష్టం వచ్చినట్లు సభ జరుపుతాము అనే కదా? ఇది న్యాయమా? దానికి మేము అప్పీల్ చేస్తుంటే, ప్రివెంట్ చేశారు, బ్రీచ్ ఆఫ్ ది హౌస్ అనీ, మెజారిటీ ఉందని మాట్లాడారు. కనీసం ఇది ధర్మంగా ఉందా? చెప్పండి. రికార్డ్ చూడండి. లెజిస్లేటివ్ ఎఫైర్స్ మంత్రిగారు ఒక్క నిమిషమయినా ఉన్నారా? చెప్పండి. ఎథిక్స్ అంటారు. పార్లమెంటరీ ఎటిక్విటీ అంటారు. ఆటోమేటిక్‌గా సస్పెన్షన్ అంటారు. చెప్పండి. కనీసం ఫ్లోర్ లీడర్స్‌ని అయినా అడిగారా? గ్రూప్ లీడర్స్‌నయినా అడిగారా? ఎవరిదో తప్పన్నట్లు మాట్లాడుతున్నారు.

శ్రీ వై. రామకృష్ణుడుః అధ్యక్షా, ఈ రోజువి మనం మొత్తం ప్రొసీడింగ్స్ చూడాల్సిన అవసరం ఉంది. నిన్న గొడవ అయింది. అంతా అయిపోయింది. ఈ రోజు మళ్లీ వచ్చింది. క్లారిఫికేషన్స్ కావాలంటే ఇచ్చారు. తరువాత మళ్లీ ఇష్యూని డైవర్ట్ చేసి, దానిని ప్రొలాంగ్ చేసే లక్ష్యంతో ముందుకు పోతుంటే, సడన్‌గా వెల్‌లోకి వచ్చారు.

(ఇంటరప్షన్స్)

ఎస్. ప్రొసీడింగ్స్ ఒకసారి చూడండి.

డా. ఎం.వి. మైసూరా రెడ్డిః I have to name you అన్నారా? రికార్డ్ చూడండి.

ఛైర్మన్ః వారిని కంప్లీట్ చెయ్యనివ్వండి.

SRI Y. RAMAKRISHNUDU: Sir, I am going by facts. I am saying nothing on my own. If my friend wanted to say something, let him say that. I have no objection for that. వారు మాట్లాడిన తరువాత మూడు సార్లు క్లారిఫై చేశారు. ఆ టైంలో అంతకు ముందు రైజ్ చేస్తే, రాజశేఖర రెడ్డిగారు అన్నారు. గవర్నమెంట్ ఒక క్లారిఫికేషన్ ఇస్తే సరిపోతుందని అన్నారు. సరిపోతుందని హోం మంత్రిగారు జీరో అవర్‌లో క్లారిఫికేషన్ ఇస్తామన్నారు. మంత్రిగారు క్లారిఫికేషన్స్ ఇచ్చారు. ఫర్దర్‌గా 1, 2 క్లారిఫికేషన్స్ అడిగారు. దానికీ చెప్పారు. ఆ తరువాత వెల్‌లోకి రావలసిన ప్రసక్తే ఉండదు. అది మన సిస్టమ్. దానికి ఖచ్చితంగా కట్టుబడి ఉండాలి. డెమాక్రటిక్ ప్రాసెస్‌లో అసెంబ్లీ ప్రొసీడింగ్స్ అన్నీ బాగా చేసుకుంటున్నాము అంటే , ఈరోజున ఆల్‌మోస్ట చివరి రోజు. ఎల్లుండి అప్రాప్రియేషన్ ఉంటుంది. ఈ రోజు శాసన సభ్యులు వారి నియోజక వర్గాల సమస్యలు చెబుతారు. ఆ విధానంలో వారు వెల్ లోకి వచ్చారు. కనుక మీరు నన్ను పిలిచారు. ఐ ఛ్రిఛిట ఝూౌర్చిఛీ్ట జ్చి ఝూ్టాజౌ్ష ట్ఞిఝూ్టా౦ స్పీకర్‌గారు పిలిచి మూవ్ చెయ్యమంటే చేశాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః ప్రొసీడింగ్స్ వెరిఫై చెయ్యండి.

( Interruptions )

SRI Y. RAMKRISHNUDU : Sir, this is not the way. I will ask them to listen to the facts. Sir, if the Chair want to verify the proceedings, it can do so. But I am only telling the facts.

( ఈ దశలో శ్రీ నోముల నర్సింహయ్య, శ్రీ సున్నం రాజయ్యలు వెల్ లోకి రావడం జరిగింది.)

ఛైర్మన్ః మళ్లీ ఎందుకు వస్తున్నారు ఇక్కడకు? నో, నో, ఇక్కడ కూర్చోదలుచుకోకపోతే, వెళ్లిపొండి.

శ్రీ నోముల నర్సింహయ్యః ఇది ప్రజాస్వామ్యం కాదా? నిద్ర పోతున్నట్లు నటిస్తున్నారు.

శ్రీ వై. రామకృష్ణుడుః రాజశేఖర రెడ్డిగారూ ఇది కరెక్టేనా?నన్ను పూర్తి చెయ్యనివ్వండి.

ఉ 11.10

What is this? What Rajasekhar Reddy will say about this? He always speaks about democracy. What is the procedure they are following now. Is he supporting the Members who are in the Well of the House? Is he supporting the undemocratic method?

(శ్రీ నోముల నర్సింహయ్య గారు, సున్నం రాజయ్య గారు వెల్ వద్ద నుంచి ''ప్రజాస్వామ్యం ముసుగులో దగా చేస్తున్నారు. హైటెక్ దగా చేస్తున్నారు అని నినదించసాగారు) (లిఫ్టు రైతులపై 35 పైసలు యూనిట్ నుంచి 178 పైసలకు పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి అన్న ప్లకార్డ్‌ను హౌస్‌కు ప్రదర్శించసాగారు)

They are stalling the proceedings of the House. Are you supporting them?

CHAIRMAN: (Addressing Sri N. Narasimhaiah) I am not going to listen to you.

(శ్రీ నోముల నర్సింహయ్య గారు, సున్నం రాజయ్య గారు వెల్ వద్ద నుంచి పోడియం వద్దకు వెళ్లి కూర్చున్నారు)
మినిస్టర్ గారూ మీరు చెప్పడం కంప్లీట్ అయిందా?

శ్రీ వై. రామకృష్ణుడు:- లేదు అధ్యక్షా. ఇంకా ఉంది. We have to follow the procedures. నేను మీరు పిలిచిన తరువాత నేను మోషన్ మూవ్ చేశాను. మోషన్ మూవ్ చేసిన తరువాత ఫస్ట్ రౌండ్ మీరు వాయిస్ వోటింగ్ పెట్టారు. మీరు మోషన్‌కు ఫర్ గా ఉన్న వారిని yes అనమంటే మేము yes అన్నాము. మీరు NO అనమంటే NO అని అటువైపు నుంచీ ఎవరూ కూడా అనలేదు. కావాలంటే మీరు రికార్డులు చూడండి. ఆ విధంగా మీరు మోషన్ క్యారీ అన్న తరువాత there is a lot of gap between the two, there is a lot of gap between the motion carried and the action taken against the Ms.L.A., who are sitting in the well of the House. అందు చేత ఇక్కడ నోట్ చేసుకోవలసిన అవసరం ఉంది. రాజశేఖర రెడ్డి గారూ ఒట్టిగా ఎలిగేషన్స్ పెట్టడం కాదు. ఇక్కడ మోషన్ పైన వాయిస్ వోటింగ్ తీసుకున్నారు. వాయిస్ వోటింగ్ తీసుకున్నప్పుడు మీరు కామ్‌గా ఉన్నారు. వాయిస్ వోటింగ్ కంప్లీట్ అయిన తరువాత మార్షల్స్ వచ్చిన తరువాత వారిని తీసుకు వెళుతుంటే మీరు అడ్డుపడడం ఎంతవరకు సబబు? వాయిస్ వోటు తీసుకున్నప్పుడు మీరు అప్పుడే డివిజన్ అడిగి ఉండవలసింది. మీరు వాయిస్ వోటింగు తీసుకున్నప్పుడు డివిజన్ అడగలేదు. However, on behalf of the Government, I am telling మీరు కనుక అసెంబ్లీ ప్రొసీడింగ్స్ జరుపుకోవాలనుకుంటే, వారిని వెళ్లి కూర్చోమనండి. వారిని ప్రొసీడింగ్స్‌లో పార్టిసిపేట్ చేయమనండి. I am happy to withdraw the motion. You request them to resume their seats and participate in the proceedings. We have no intention of suspending any one.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- అధ్యక్షా, అసెంబ్లీ సమావేశాలు నిజంగా ఎట్లా జరుగుతున్నాయో గడచిన ఐదు నిముషాలలో ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు అర్థం అయింది. గడచిన ఐదు నిముషాల నుంచి నన్ను మాట్లాడమంటున్నారు. కానీ ......

చైర్మన్:- నో నో. వారు కంప్లీట్ చేస్తాను అంటే నేను మంత్రి గారిని ఎలౌ చేశాను.

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి:- ఆయన గారిది పూర్తి కానిదే మీరు చెప్పినా మైకులు రావు. మీరు కావాలంటే రికార్డులు వెరిఫై చేయండి. ఆయన గారు రిజల్యూషన్ మూవ్ చేసినప్పుడు suspension of these two Members -- మేము క్యాటగారికల్‌గా నో అన్నాము. క్యాటగారికల్‌గా అన్నాము. రికార్డులు చూడండి. కావాలంటే ఇప్పటికి ఇప్పుడు హౌస్ అడ్జర్న్ చేసి రికార్డులు చూడండి. అదే విధంగా ఫ్యాక్ట్స్‌ను distort చేసి మాట్లాడాలని రామకృష్ణుడి గారి ప్రయత్నం. వారి ప్రయత్నాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను.

చైర్మన్:- రాజశేఖర రెడ్డి గారు ప్లీజ్ --- నేను ఏమి చెబుతానో వినండి.

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి:- ఉండండి అధ్యక్షా, వారు ఎంతసేపు మాట్లాడినా మీరు మాట్లాడరు. మీరు ఒకవేళ కాదన్నా వారికి మైకులు కట్ కావు.

CHAIRMAN: I want to explain the procedure.

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి:- అధ్యక్షా, మీకు అంత ఓపిక లేకపోతే ఎలా? మేము మాట్లాడినప్పుడు మీకు ఓపిక ఉండదా? వారు మాట్లాడినప్పుడు మీకు ఓపిక ఉంటుందా?

(అంతరాయం)

చైర్మన్:- నేను ప్రొసీజర్ చెబుతున్నాను.

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి:- ఇప్పుడు మంత్రి గారేమో మోషన్ మూవ్ చేశారు. మంత్రి గారు మోషన్ మూవ్ చేసిన తరువాత మేమైతే ఈ పక్క నుంచి నో, నో అని అంటూ ఉండగానే Motion is carried అని మీరు ఎనౌన్స్ చేస్తారు. ఇంతలోపల వెనుక నుంచి మార్షల్స్ వచ్చి వారిని ఎత్తుకపోతారు. ఒక ఫ్లోర్ లీడర్‌ని ఇంత అన్యాయంగా ఇంత ఇర్రెగ్యులర్‌గా, ఇంత అన్‌డెమక్రటిక్‌గా నా కళ్ల ముందు తీసుకు పోతుంటే నేను కాదు వద్దు అని చెప్పి చెబితే ఆ పక్కనుంచి రెవిన్యూ శాఖ మంత్రి గారు చెబుతారూ, నేను మార్షల్స్‌ను అసాల్ట్ చేశాను అన్నారు. ఇంతమంది ముందు, టివి ల ముందు నేను అసాల్ట్ చేశాను అని చెప్పి అంటారు. నేను కనుక మార్షల్స్‌ను అసాల్ట్ చేసి ఉంటే నేను ఇప్పటికిప్పుడు శాశ్వతంగా రాజకీయాల నుంచి బయటకు పోతాను. నేను రెడీ. మీరు రెడీనా? మంత్రి గారూ చెప్పండి. టివిలు పక్కనే ఉన్నాయి. నేను అసాల్ట్ చేశానా, లేదా అని టివి లు చూపిస్తున్నాయి. నేను అసాల్ట్ చేశానని మంత్రి గారు అంటారు. నేను అడ్డంగా నిలబడ్డాను అని చెబుతున్నాను. ఒక ఫ్లోర్ లీడర్‌ను ఇంత అన్యాయంగా, అన్‌డెమాక్రటిక్‌గా హౌస్ నుంచి మార్షల్స్ ఎత్తుకు పోతుంటే being an Opposition Leader, being a leader of the recognised opposition party, మిగిలిన అపోజిషన్ పార్టీలకు అందరికీ కూడా I am supposed to be the group leader. నా కళ్లముందు ఇంత అన్యాయం జరుగుతుంటే నిలబడి Shoud I not voice my protest?

చైర్మన్:- రాజశేఖర రెడ్డి గారూ, ----

( డా. డి. శివరామ్ అంతరాయం కలిగించారు)

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- శివరామ్, శివరామ్, ఊరుకో.

(అంతరాయం)

ఒక ఫ్లోర్ లీడర్‌ను ఆ విధంగా తీసుకుపోవడం న్యాయమా? ఇప్పటికైనా అడుగుతున్నాను. నాకు అభ్యంతరం లేదు. వారు రిజల్యూషన్ మూవ్ చేశారు. ఆ రిజల్యూషన్‌ను డివిజన్‌కు పెట్టండి. డివిజన్‌లో గెలిస్తే, డివిజన్‌లో గెలిచిన తరువాత బయటకు లిఫ్ట్ చేయమనండి. మాకు అభ్యంతరం లేదు. బయటకు పంపించే ఏర్పాటు చేయమనండి. డివిజన్ లేకుండా ఒకవైపు మేము నో అన్న తరువాత మీరు pass the Resolution అని చెప్పడం తప్పు. మీరు రిజల్యూషన్ పాస్డ్ అనడం వెంటనే మార్షల్స్ రావడం చాలా తప్పు. Even now also we are asking for division. డివిజన్ పెట్టండి. డివిజన్‌లో వారు గెలిచిన తరువాత you can name the Members and ask them to leave the House.

CHAIRMAN: Have patience. I will tell the procedure. ప్రొసీజర్ నేను చెబుతాను వినండి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:-నేను మళ్లీ చెబుతున్నాను. ఇర్రెస్పాన్సిబుల్‌గా రెవిన్యూ మినిష్టర్ గారు నేను మార్షల్స్‌ను అసాల్ట్ చేశాను అని అన్న వర్డ్‌ను తొలగించుకోండి. ఆ విధంగా తొలగించుకుంటే మీకు మర్యాదగా ఉంటుంది.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Can I have your attention please? రూల్సు మనకు అందరికీ బాగా తెలుసు. The suspension is being voted by the House. This is one angle. అధ్యక్షా, తమరి పోడియం ఎక్కిపోతే, కూర్చుంటే తమరి చెవులలో కేకలు వేస్తే what does it invite? It invites suomotu suspension.

(అంతరాయం)

అది కూడా ప్రతిపక్ష నాయకులకు తెలియకుండా కాదు. ఈ హౌస్ ఒక రిజల్యూషన్ పాస్ చేసి మార్షల్స్ వచ్చి గౌరవ సభ్యులను గౌరవంగా ప్రవర్తించారు. కనుక తమరి ఆదేశాలు మార్షల్స్ carryout చేస్తే ఆ క్యారీ అవుట్ చేసినా అక్కడ ఫిజికల్‌గా అబ్‌స్ట్రక్ట్ చేసి మొలెస్ట్ చేసి, అసాల్ట్ చేసిన పెద్దలు దానిని ఏమంటారు? దౌర్జన్యం అంటారా? రౌడీయిజం అంటారా? ఏమంటారు?

లేకపోతే హైలీ డెమక్రటిక్ అంటారా? ఆయన చెప్పినవి రాష్ట్ర ప్రజలు చూడనే చూశారు. What all we are doing is exposed to the State. తమరికి తెలుసు. గౌర ప్రజాప్రతినిధులకు అందరికీ తెలుసు. Who is democratic? Whether a person allows the proceedings of the House or a person who insists on tedious repetitions? ఇది తేల్చవలసిన విషయం.

శ్రీ వై. రామకృష్ణుడు:- అధ్యక్షా, ఇలా వాదోపవాదాలతో సమయం వృధా చేసుకోవడం మంచి కాదు. నేను రెండు ఆప్షన్స్ ఇచ్చాను. రాజశేఖర రెడ్డి గారు డివిజన్ పెట్టమన్నారు. వుయార్ ప్రిపేర్డ్. లేకపోతే నేను ఇంకో అపీల్ చేస్తున్నాను. వారిని గౌరవంగా వచ్చి ప్రోసీడింగ్స్‌లో పాల్గొనమనండి. అసెంబ్లీలో ఇవ్వాళ ఇష్యూ కాదు. ఏదో సందర్భంగా ఇష్యూ చేశారు. అందుచేత అయింది. అందుచేత వారు వచ్చి ప్రోసీడింగ్స్‌లో పాల్గొంటే ఇప్పటికైనా మాకు అభ్యంతరం లేదు. లేదు అంటారా, డివిజన్ తీసుకోండి. డివిజన్‌కు తీసుకుని let it be carried out.
ఉ. 11-20

శ్రీ డి. శ్రీనివాస్(నిజామాబాద్):- అధ్యక్షా, రెండు అంశాలు వున్నాయి. ఇప్పుడే నాగేశ్వరరావుగారు మాట్లాడుతూ ఇష్యూ పైన 1983వ సంవత్సరములో .............

(INTERRUPTIONS)

SRI B. GOPALA KRISHNA REDDY: What is this?

CHAIRMAN: Let us not go into controversies.

శ్రీ డి. శ్రీనివాస్:- 1983వ సంవత్సరములో రామారావుగారు అధికారంలోకి వచ్చిన తరువాత నల్గొండ ప్రాంతంలో నీటికి ఇబ్బంది అవుతున్నదని లిఫ్ట్ ఇరిగేషన్ మాట మాట్లాడారు. రామారావుగారి పైన మాకందరికి గౌరవం వున్నది. అదే రామారావుగారు 1995వ సంవత్సరములో ప్రమాణ స్వీకారం చేసేటప్పుడు రెండు రూపాయలకు కిలో బియ్యం మా పార్టీయొక్క ధ్యేయం, మా పార్టీ సిద్ధాంతం, టోటల్‌గా ప్రొహిబిషన్ మా పార్టీ సిద్ధాంతం అని చెప్పారు. అవి పాటించనప్పుడు ఇప్పుడు మాట్లాడడం ఎందుకు? ఎందుకు అడుగుతున్నామంటే మా లీడర్‌గారిని అశోకగజపతిరాజుగారు అసాల్ట్ అనే మాట వాడారు. దానిని విత్‌డ్రా చేసుకోమనండి. దానికి మాలెస్ట్ అనేది యాడ్ చేశారు. మాలెస్ట్ అంటే ఏమిటో కొంచెము అర్థం చెబితే బాగుంటుంది.

SRI Y. RAMAKRISHNUDU: Now, there are two issues before the House. Let us not drag it on, let us not spoil the time of the House. ఒక డివిజన్‌ను మూవ్ చేసుకోవడం కానీ లేకపోతే still I am requesting the Hon'ble Members to resume their seats and participate in the proceedings. I am happy to withdraw the motion moved by me. ఏదీ గాకుండా వూరిక అనవసరంగా మాట్లాడుకోవడం మంచిది కాదు. మన టైమ్ వేస్ట్ చేసుకోవడం మంచిది కాదు. రాజశేఖరరెడ్డిగారు ఇంటెన్షన్ తోటి డివిజన్ చేసుకుని బైటకు వెళ్లిపోవడం కాదు. We are interested that proceedings should take place in the presence of all the Floor Leaders.

శ్రీ నోముల నర్సింహయ్య:- (పోడియం దగ్గర నుంచే) విత్‌డ్రా చేసుకోండి.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:- అధ్యక్షా, నేను అసాల్ట్ చేశానని అశోకగజపతిరాజుగారు అన్నారు. ఆయన సత్య దూరమైన మాటలు మాట్లాడారు. అది విత్‌డ్రా చేసుకోవాలి. అసాల్ట్‌తో బాటు మార్షల్స్‌ను మాలెస్ట్ చేశానని చెప్పారు. మాలెస్ట్‌కు అర్థం వారే చెప్పాలి. నేను ఇప్పటికి కూడా మరొకసారి మనవిచేస్తున్నాను. నేను అసాల్ట్ చేశానని మార్షల్స్ అన్నా, లేక టి.వి.లో

అసాల్ట్ చేసినట్లు చూపించినా నేను ఎలాంటి శిక్షకైనా ఇప్పటికిప్పుడు సిద్ధంగా వున్నాను. అది కాకపోతే మీరు సిద్ధంగా వున్నారా? మీరు సిద్ధంగా లేకపోతే అది మీ ఖర్మకు వదలి వేస్తున్నాను. పద్ధతి ప్రకారం వాళ్లు సిపిఎం పార్టీకి చెందిన గౌరవనీయ సభ్యులను ఇద్దరిని సస్పెండ్ చేయాలనుకుంటే మేము డివిజన్‌ను కోరము. కాబట్టి డివిజన్ ఇవ్వండి. ఆ డివిజన్‌లో వాళ్లు గెలిచిన తరువాత మాకు అభ్యంతరం లేదు. కానియ్యండి.

శ్రీ వై. రామకృష్ణుడు:- నేను ఇంకొకసారి క్లారిఫై చేస్తున్నాను. ఇందాక మాట్లాడుతూ మనం అందరం అప్పీల్ చేద్దామని అన్నారు. We want them to participate in our proceedings. Let them come and sit. I am happy to withdraw the motion. Why do they want division?

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:- అధ్యక్షా, ఇప్పటికైనా కొంత క్లారిటీ వచ్చిన దానికి నాకు సంతోషంగా వున్నది. కానీ ఇప్పటికే గౌరవ సభ్యుల యొక్క ఫీలింగ్స్‌ను బాగానే వ్యక్తం చేశారు. మేము అప్పీల్ చేయాలి కాబట్టి చేస్తాము. I appeal to both the Members of C.P.I. (M) to kindly resist from sitting on the podium. మీ ప్రొటెస్ట్‌ను రిజిష్టర్ చెయ్యండి. రాష్ట్ర ప్రభుత్వం 100కి 100పాళ్లు రాష్ట్రంలోని రైతాంగానికి తప్పుడు సిగ్నల్స్ ఇచ్చిందనే విషయాన్ని పూర్తిగా ఒప్పుకుంటున్నాము. మీతో బాటు మేము కూడా ప్రొటెస్ట్ రిజిష్టర్ చేస్తున్నాము. అలా చేసి వుండకూడదు. మీతో బాటు మీ ఫీలింగ్స్‌తో పూర్తిగా పాలుపంచుకుంటూ మిమ్ములను మరొకసారి కోరుకుంటున్నాను. Please go back to your seats. మీతో బాటు మేము కూడా ఖచ్చితంగా ప్రొటెస్ట్ రిజిష్టర్ చేస్తున్నాము. ఖచ్చితంగా ఇప్పుడు పెంచిన రేట్స్ తగ్గించాలని ప్రభుత్వాన్ని చాలా గట్టిగా డిమాండ్ చేస్తున్నాము. చేయకపోతే మీతో బాటు మా ప్రొటెస్ట్‌ను రిజిష్టర్ చేస్తామని అనుకోకుండా I request both the Members to resume their seats.

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, వారు చెప్పిన దానిలో ప్రధానమైన సమస్య విషయంలో మొండిగా చెబుతున్నారు. వచ్చే ఎన్నికలలో మీరు ఇటు వైపు వస్తారు. లిఫ్ట్ రైతుల విషయంలో పెంచిన విద్యుత్ ఛార్జీలను విత్‌డ్రా చేసుకోవడానికి సిద్ధంకండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:- ఈ హౌస్‌లో ప్రమాణ స్వీకారం చేసిన రోజు భారతీయ జనతా పార్టీ తరపున చెప్పడం జరిగింది. ఏమైనా కానీ మనం మన సీట్లలో వుండి మాట్లాడుకుందాము. డెమక్రటిక్ పద్ధతిలో మనం ప్రొటెస్ట్ చేసేది వుంటే ప్రొటెస్ట్ చేద్దాము అనేది మా లైన్ కాబట్టి సిపిఎం సభ్యులు ఇక్కడ వుండే వారి అభిప్రాయాన్ని తెలియజేయవచ్చు. మన నార్మ్స్ మనకు వున్నాయి. ఆ పద్ధతిలో చేసుకుందాము. పోడియం దగ్గరకు వెళ్లడం సరైనది కాదు. సమయం వృదా చేయవద్దు. విద్యుత్ రేట్లు పెంచడం మంచిది కాదని మా అభిప్రాయం కూడా చెప్పాము. కాబట్టి సమయం వృధా చేయకుండా ఇక్కడకు వచ్చి పార్టిసిపేట్ చేసి మీ ప్రొటెస్ట్‌ను మీరు చెప్పవలసిందిగా కోరుతున్నాము.

శ్రీ నోముల నర్సింహయ్య:- యూనిట్ 38 పైసలు వున్న దానిని 178 పైసలకు పెంచినది విత్‌డ్రా చేసుకోవలసిన బాధ్యత వున్నది.

SRI ASADUDDIN OWAISI: Chairman sir, I also reiterate the appeal that is made by the Leader of the Opposition and B.J.L.P. Floor Leader.

శ్రీ కె. చంద్రశేఖరరావు(సిద్ధిపేట):- అధ్యక్షా, నర్సింహయ్యగారికి నేనుకూడా అప్పీల్ చేస్తున్నాను. నిరసన తెలియజేశారు. ఇక్కడి నుంచి కూడా నిరశన తెలియజేయవచ్చు. You may consider the appeal of the opposition leaders.

శ్రీ నోముల నర్సింహయ్య:- ఇది విత్‌డ్రా చేసుకుంటేనే అక్కడకు వస్తాము. ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలి. విత్‌డ్రా చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదని చెప్పమనండి.

ఛైర్మన్:- నేను అప్పీల్ చేస్తున్నాను. వారిని సస్పెండ్ చేసినప్పుడు మనం ఫాలో అయిన ప్రొసీడింగ్స్ ఏమిటంటే నేను మన శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రిగారిని మూవ్ చేయమన్నాను. ఆయన మూవ్ చేశారు. మూవ్ చేసినప్పుడు those who are support say “yes” and those who are against it say “no” అని రెండు సార్లు వ్రాసారు. మొదటిసారికి, రెండవ సారికి మధ్యలో గ్యాప్ వుంటుంది. ఆ గ్యాప్‌లో డివిజన్ కావలసిన వాళ్లు మెన్షన్ చెయ్యాలి. That is not done. That is why the resolution was passed. That was the procedure to be followed and I have followed the same. I once again request the Members to go and take their seats. If they do not go back to their seats, I will have to ask for the division.

శ్రీ వై. రామకృష్ణుడు:- అధ్యక్షా, because we believe in democracy we have authorized all the Floor Leaders -- మేము కాటగారికల్‌గా చెప్పాము I am happy to withdraw the motion, provided they are convinced with the appeals. అందరు అప్పీల్ చేసిన తరువాత హౌస్‌యొక్క మూడ్ మీరు చూసారు. అదే విధంగా ఇద్దరు సభ్యుల యొక్క మూడ్ చూసారు. ఎందుకంటే అపోజిషన్ లీడర్‌గారు, మిగతా పొలిటికల్ పార్టీ లీడర్స్ అందరు చెప్పారు. అయినప్పటికి కూడ వాళ్లు వారి సీట్లలోకి రాకుండా చర్చలలో పార్టిసిపేట్ చేయకుండా వున్నారు that we have to understand. That is why division might take place.

CHAIRMAN: Once again I request the Members to go back to their seats. You have raised your point of view. The Government has come up with some reply. If it is not satisfactory to you, there is a way to express it and I request you to do the same.
ఉ.11. 30

You resume your seats. ఇక్కడ కూర్చుంటే ప్రాబ్లం సాల్వ్ కాదు. That's why I am once again requesting you to go back to your seats.

శ్రీ నోముల నర్సింహయ్య: హైటెక్ డిక్టేటర్‌షిప్ ఇది. బ్రూటల్ మెజారిటీతో నెట్టి వేస్తున్నారు. ప్రజలను నిర్బంధంగా యిబ్బందిపెడుతున్నారు. ( పోడియం ముందు మెట్లపై కూర్చొని మాట్లాడారు)

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, there are two important things. ఈ మోషన్ మీద మా అందరి మూడ్ ఒకే విధంగా వుంది. అందరం కలిపి అప్పీలు చేశాము. వారు ఒబ్లయిజ్ కావడంలేదు. The mood of all Floor Leaders excluding the CPI(M) is the same. అందువల్ల దీనిమీద డివిజన్ ఎలా వస్తుంది? There should not be any division on this.

డాక్టర్ యం . వి. మైసూరారెడ్డి: అధ్యక్షా we are not pressing for division. We have already appealed to the Members.

చైర్మన్: నర్సింహయ్యగారూ, దయచేసి కూర్చోండి.

శ్రీ నోముల నర్సింహయ్య: ప్రభుత్వానికి చిత్తశుద్ధిలేదు. ప్రజలు అడుగుతున్నారు. తొందరపడకండి.

CHAIRMAN: Now, with the kind permission of the House, I would only request that the suspended members may be taken out of the House. మార్షల్స్‌ను పంపించండి. చాలాసార్లు రిక్వెస్ట్ చేశాము. మరలా రిక్వెస్ట్ చేస్తున్నాను. నర్సింహయ్యగారూ, మీరు మీస్థానానికి వెళ్లి కూర్చోండి, Or you leave the House.

శ్రీ నోముల నర్సింహయ్య: ఆత్మక్షోభతో రైతాంగం తల్లడిల్లుతోంది.

చైర్మన్: పార్లమెంటరీ డెమోక్రసీలో problems are not solved like this. You can have a demand. But the Government may not come forward. I request you either go back to your seats or leave the House.

శ్రీ నోముల నర్సింహయ్య: కరెంట్ భారం ప్రజల నడ్డి విరుస్తోంది.

CHAIRMAN: Kindly oblige the Chair.

( ఈ దశలో మార్షల్స్ సభలోకి ప్రవేశించారు. )

నర్సింహయ్యగారూ, మీరు దయచేసి మీ స్థానంలో కూర్చోండి. Either you go back to your seat or leave the House.

( శ్రీ నోముల నర్సింహయ్య, శ్రీ సున్నం రాజయ్య తమ తమ స్థానాలలో కూర్చున్నారు. ) (At this juncture Members of the TDP uttered 'shame shame')

CHAIRMAN: No. No. We have requested them to go back to their seats. Why do you say, 'shame shame'.

SRI D. NAGENDER: It is not fair on their part.

డాక్టర్ యం . వి. మైసూరారెడ్డి: అధ్యక్షా, మేము డివిజన్ ప్రెస్ చేయలేదు. డెమోక్రాటిక్‌గా అపీలు చేశాము. వారు తమ స్థానాలలో కూర్చున్న తరువాత '' షేమ్, షేమ్'' అని వారు అవతలినుండి అరవడం is not fair on their part.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మేము ప్రభుత్వానికి క్యాటగారికల్‌గా చెప్పాము. రు. 1. 35 పైసల నుండి రు. 1. 78 పైసలకు పెంచింది.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. మీరు రిజొల్యూషన్ పాస్ చేయండి. పాస్ అయిన తరువాత వాళ్లు వెళ్లాలనేది మా రిక్వెస్ట్. ముందు వారు విత్‌డ్రా చేసుకున్న తరువాత then he will have his choice of speaking. అప్పుడు వారు మాట్లాడడానికి వుంటుంది. సస్పెండ్ అయిన తరువాత మాట్లాడడానికి అవకాశం వుండదు. వారు విత్‌డ్రా చేసుకోవాలి , ప్రొవైడెడ్ వీరు పోవడానికి సిద్ధంగా వున్నారో, లేదో వీరు నిర్ణయం చేసుకోవాలి. వారు విత్‌డ్రా చేసుకోవాలి.

## ప్రభుత్వ ప్రతిపాదన

## శ్రీ నోముల నర్సింహయ్య మరియు శ్రీ సున్న రాజయ్య సస్పెన్షన్ల ఉపసంహరణ గురించి

శ్రీ వై. రామకృష్ణుడు: నేను క్యాటగారికల్‌గా చెప్పాను. వారు కూర్చొని, నెక్స్ట్ ప్రొసీడింగ్స్‌లో పాల్గొంటే నాకు అభ్యంతరం లేదు. I am happy to withdraw my motion. వారు నెక్స్ట్ ప్రొసీడింగ్స్‌లో పాల్గొనవలసి వుంటుంది. కాబట్టి తమరు నెక్స్ట్ ఎజెండాకు వెడితే it is deemed to have been withdrawn. There is no problem.

Anyway, under proviso to sub rule (2) of Rule 300 of the Rules of Procedure, I beg to move:

"That the suspension of the following Members be revoked with immediate effect:

1) Sri N. Narasimhaiah
2) Sri S.Rajaiah."

CHAIRMAN: Motion moved. Now the question is:

"That the suspension of the following Members be revoked with immediate effect:

1) Sri N. Narasimhaiah
2) Sri S.Rajaiah."

(PAUSE)

The Motion was adopted and the suspension was revoked.

Don't go into subject.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, నేను సబ్జెక్ట్‌లోకి పోను. కానీ మంత్రివర్యులు ఒక మంత్రిగా వుంటూ కూడా **★★ అని హైటెక్ మోసం మాటలు మాట్లాడితే ఎలా? రు. 1. 35 పైసల నుండి రు. 1. 78 పైసలకు పెంచారు. ఆ విషయం వదిలిపెట్టి మమ్మెలను తప్పు దోవ పట్టించడం జరుగుతోంది. మేము ప్రజాస్వామ్య సూత్రాలకు పూర్తిగా విరుద్ధమని, వారు మొత్తం ప్రజాస్వామ్యాన్ని రక్షిస్తున్నట్లు , రామారావుగారికి ట్రూ వారసులమని చెప్పి వారి పేరు చెబుతున్నారు. వీరికి రామారావుగారి పేరు చెప్పే అర్హతలేదు. ప్రపంచ బ్యాంకు వారసులు మీరు. అధ్యక్షా, నేను అడుగుతున్నాను. ఇప్పటికైనా ఇది విత్‌డ్రా చేసుకోమని చెబుతున్నాను. రు. 1.78 పైసలనుండి విత్‌డ్రా చేసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదు. ఇంతకుముందు నాలుగుసార్లు మార్షల్స్‌తో నెట్టివేశారు. ఇప్పుడు నెట్టడానికి సిద్ధంగా వున్నారు. వారు నెట్టివేత విధానాన్ని నిరశిస్తూ వాకౌట్ చేస్తున్నాము.

( సిపిఐ(యం) సభ్యులు సభనుండి వాకౌట్ చేశారు. )

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, కమ్యూనిస్టు పార్టీకి సంబంధించిన సభ్యులు ప్రొటెస్ట్‌ను వ్యక్తపరుస్తూ అందరియొక్క ఆలోచనబట్టి వాకౌట్ చేశారు. I am glad that the Minister for Legislative Affairs has revoked the suspension. But I want to point out here. సిపిఐ(యం) సభ్యులు యిద్దరు వచ్చి తమ సీట్స్‌లో కూర్చున్నప్పుడు తెలుగుదేశం సభ్యులు మాకరీగా, హేళనచేస్తూ బల్లలు చరచడం పద్ధతిగా లేదు.

( అధికార పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

** Expunged as oredered by the chair.

నేను యిస్యూను ప్రొలాంగ్ చేయదలచుకోలేదు. ఇటువంటి పరిస్థితులు వున్నప్పుడు సంయమనం పాటిస్తే మంచిదని కోరుతున్నాను.

చైర్మన్: ఇప్పుడు స్పెషల్ మెన్షన్స్ .

# స్పెషల్ మెన్షన్స్

## విద్యుత్ చౌర్యానికి పాల్పడిన వారిపై చర్య తీసుకోవడం, గౌరవ సభ్యురాలు శ్రీమతి కొండా సురేఖ భర్తకు భద్రత ఏర్పాటు చేయడం మరియు తదితర అంశాల గురించి

డా. యం . వి. మైసూరారెడ్డి: స్పీకర్ సర్, ఈనాటి ''ఈనాడు'' పత్రికలో ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ యిస్తూ '' వారి మేధావితనం ఏమిటో వారి నియోజకవర్గాలు చూస్తే తెలుస్తుంది'' అని విమర్శించారు. పత్రికల్లో వచ్చింది. మొన్న కూడా చెప్పాము సర్. రాష్ట్రంలో ఛార్జెస్ పెంచి దాదాపు రు. 300 కోట్లు ప్రతి సంవత్సరం నలుగురికే దోచిపెట్టడం న్యాయం కాదు అని చెప్పాము. నియోజకవర్గాల్లో జరిగే కరెంట్ థెఫ్ట్‌కు సంబంధించి శాసనసభ్యులు బాధ్యత వహించాలనడం న్యాయం కాదు, సబబు కాదు. శాసనసభ్యుల విధివిధానాలు వేరు. దానికి ప్రత్యేక డిపార్ట్‌మెంట్ వుంది. ఆ డిపార్ట్‌మెంట్ చర్యలు తీసుకోవాలి. మేము డిమాండ్ చేస్తున్నాము. ముఖ్యమంత్రిగారు ఏయే నియోజకవర్గాల్లో ఎంత థెఫ్ట్ జరిగిందీ ఈ సభలో పెడతారా? రెస్కో వారికి రు. 30 పైసలకు యూనిట్ చొప్పున సప్లయ్ చేస్తారు. దాదాపు ఉచితంగా చేసినట్లుగా వుంది. అక్కడ కూడా ఎంత థెఫ్ట్ జరుగుతోందో బయటపెట్టమనండి. రెస్కో వుండే నియోజకవర్గాల విషయం కుడా బయటపెట్టమనండి. ముఖ్యమంత్రిగారిని సభలోకి రమ్మనండి. వారు స్టేట్‌మెంట్ యిచ్చారు. ఇది నా ఒక్కడి సమస్య కాదు. శాసనసభ్యుల ప్రిస్టేజ్‌కి, ప్రివిలేజ్‌కి సంబంధించిన సమస్య. దొంగతనం జరుగుతే పట్టుకోవడం మా విధి కాదు. దానికి ప్రత్యేక డిపార్ట్‌మెంట్ వుంది. ముఖ్యమంత్రిగారి దృష్టికి వచ్చిన నియోజకవర్గాలలో, థెఫ్ట్ జరిగిన చోట్ల అక్కడి అధికారులను సస్పెండ్ చేస్తారా, లేదా? సస్పెండ్ చేయకపోతే ఏమి చర్య తీసుకుంటారు? ఎక్కడెక్కడ దొంగతనం జరుగుతోందో దృష్టికి వచ్చి కూడా ప్రివెంట్ చేయలేక పోతే ఆ శాఖ ఎందుకు? ఆ శాఖ అధికారుల మీద ఏమి చర్యలు తీసుకుంటారు? 1994 సంవత్సరం నుండి 2000 సంవత్సరం వరకు ఎంత థెఫ్ట్ జరిగిందో సభముందు పెట్టమనండి. టేబుల్ మీద పెట్టమనండి.

శ్రీ వై. రామకృష్ణుడు: ఈ నాడు స్పెషల్ మెన్షన్స్ కొరకు అందరికీ అవకాశం యివ్వాలనే వుద్దేశంతో పర్మిట్ చేయడం జరుగుతోంది. అందరు మాట్లాడడం జరుగుతుంది. జీరో అవర్‌కు సంబంధించి, స్పెషల్ మెన్షన్స్‌కు సంబంధించి రిప్లయ్ యిచ్చే సాంప్రదాయం లేదు. However, whatever information they require regarding Constituencies, we will place before the House.

ఉ.11.40

డా. యం . వి. మైసూరారెడ్డి: ఎప్పుడండీ?

శ్రీ వై. రామకృష్ణుడు: ఎల్లుండి అని చెబితే మరలా ఎన్ని గంటలకు అని అడుగుతారు. అది కరెక్ట్ కాదు.

డా. యం . వి. మైసూరారెడ్డి: ఈ సెషన్ లోపలే పెడతారా? ముఖ్యమంత్రిగారి దగ్గర ఏయే నియోజకవర్గాలలో ఎంత థెఫ్ట్ జరిగిందనేది వివరాలు వున్నాయని, నిన్న సభలో చెప్పారు. ఈ సమావేశాలు ముగిసేలోపల పెడతారా? దొంగతనాలకు సంబంధించి ఆ శాఖకు సంబంధించిన అధికారుల మీద ఏమి చర్యలు తీసుకుంటారో చెప్పమనండి.

శ్రీ కె. సుబ్బారాయుడు: అధ్యక్షా, గౌరవసభ్యులకు పూర్తి సమాచారం హౌస్ ముగిసే లోపలే యిస్తాము.

CHAIRMAN: You (Dr. M.V.Mysoora Reddy) would not get reply right now. They will place it tomorrow or day-after-tomorrow. Information may not be available immediately.

డా. యం . వి. మైసూరారెడ్డి: ఈ దినం స్పెషల్ మెన్షన్స్ పెట్టింది ఎందుకంటే , 74 నిబంధన క్రింద, 304 నిబంధన క్రింద పోస్ట్‌పోన్ చేసిన అంశాలకు సంబంధించి చాలామంది సభ్యులు స్పెషల్ మెన్షన్ చేయాలనుకున్నారు. రిప్లయ్ లేకపోతే స్పెషల్ మెన్షన్ ఎందుకు? రిప్లయ్ లేకపోతే ఊకదంపుడు ఉపన్యాసాలే అవుతాయి కదా. అధ్యక్షా, తమరిని విమర్శించడం లేదు. నాకు చైర్ పట్ల అత్యంత గౌరవం వుంది. ఒక సభ్యుడు స్పెషల్ మెన్షన్ చేసినప్పుడు సమాధానం రాకపోతే స్పెషల్ మెన్షన్ అర్థం ఏమిటి?

CHAIRMAN: You know very well that the Government may reply to any question. But information may not be readily available.

డా. యం . వి. మైసూరారెడ్డి: అధ్యక్షా, నేను నా ఒక్కడి సమస్యను గురించి ప్రస్థావించడం లేదు. ఇది శాసనసభ్యులందరికీ సంబంధించిన, వారి ప్రివిలేజ్‌కి సంబంధించిన సమస్య. మంత్రిగారు దీనికి సంబంధించి కూడా బాధ్యతారహితంగా వున్నారు. ఈ శాసనసభ సమావేశాలు ముగిసేలోపల , సమాచారం మీదగ్గర వున్నదని అన్నందువల్ల, టేబుల్ మీద పెట్టడానికి అభ్యంతరం ఏమిటి? ఈ సమావేశాలు ముగిసేలోపల పెడతారా? దొంగతనం జరిగే నియోజకవర్గాలలో ఆశాఖ అధికారులను సస్పెండ్ చేస్తారా?

శ్రీ కె. సుబ్బారాయుడు: అధ్యక్షా, 30వ తారీకు హౌస్ అడ్జర్న్ అయ్యేలోపల మా దగ్గరున్న పూర్తి సమాచారం గౌరవసభ్యులందరికీ అందజేస్తాము. వారికి అందులో ఏవయినా డౌట్స్ వుంటే చెప్పడానికి ప్రభుత్వం ఎప్పుడూ సిద్దంగా వుంటుంది అని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ యన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, చైర్‌కు ఒక సబ్‌మిషన్. గత శాసనసభా సమావేశాల్లో స్పీకర్‌గారు క్లియర్‌గా రూలింగ్ యిచ్చారు. రూల్ 74, రూల్ 304కి సంబంధించి యిక్కడ చర్చకు రాని వాటికి సమాధానాలను సంబంధిత సభ్యులకు పంపుతామన్నారు. అదే విధంగా జీరో అవర్‌లో , స్పెషల్ మెన్షన్‌లో సభ్యులు లేవనెత్తిన అంశాలకు సంబంధించి సంబంధిత మంత్రులు తమ సమాధానాలను 15 రోజులలోగా పంపాలని ఖచ్చితమైన రూలింగ్‌ను స్పీకర్‌గారు యిచ్చారు. ఒకసారి కాదు, పదిసార్లు రూలింగ్ యిస్తూనే వున్నారు. మొన్న బడ్జెట్ సెషన్ ప్రారంభమైన రోజున కూడా ఈ విషయం లేవనెత్తినప్పుడు లెజిస్లేటివ్ ఎఫయిర్స్ మినిస్టర్ గారు స్పెసిఫిక్‌గా చెప్పారు. "మేము సమాధానాలు ఖచ్చితంగా పంపిస్తాము" అని వారన్నారు. ఫర్ యువర్ యిన్‌ఫర్మేషన్ జీరో అవర్‌లో, స్పెషల్ మెన్షన్‌లో, రూల్ 74, రూల్ 304కి సంబంధించి హౌస్ ముందుకు రాని అంశాలకు సంబంధించి, సమాధానాలు రాలేదు. మంత్రులందరూ నిద్రపోతున్నారో, ఏమి చేస్తున్నారో అర్థం కావడం లేదు. మీరు ఎన్నిసార్లు రూలింగ్ యిచ్చినా వారు రెస్పాండ్ కావడం లేదు. ఈమంత్రులందరూ కలిపి సభయొక్క గౌరవాన్ని మంటగలుపుతున్నారు. వారు రెస్పాండ్ కావడంలేదు. మీరు మళ్లీ మళ్లీ రూలింగ్ యివ్వడం కాదు. You warn them. You direct them. వీటికి సమాధానాలు యివ్వకుండా స్పెషల్ మెన్షన్ చేయడం వేస్ట్ . We will stop. We don't want to participate. మీరు ఖచ్చితంగా మాకు హామి యివ్వండి. అప్పుడే పార్టిసిపేట్ చేస్తాము. Otherwise we don't want to participate. ఎన్ని రోజుల్లో సమాధానాలు వస్తాయో చెప్పమనండి.

శ్రీ పి. అశోకగజపతిరాజు: అధ్యక్షా, తమరు దయతో 15 నవంబర్ నాడు ఒక బులెటిన్ యిచ్చారు. 22. 2. 2001 నాడు కూడా ఆనరబుల్ స్పీకర్ దీన్ని రీటరేట్ చేశారు అధ్యక్షా. This is the Bulletin that govers Zero Hour and Special Mention. తమరు రూలింగ్స్ యిచ్చారు. ఈ అంశాలకు అంగీకరిస్తూ , ఎవరయినా సభ్యులు సబ్‌మిషన్ చెబితే దాని ప్రకారం ఏమి చేయాలో తమరు ఆదేశాలు యిచ్చారు. దీనికి తూచా తప్పకుండా నూటికి నూరు పాళ్లు గవర్నమెంట్‌కు అమలుచేసే బాధ్యత వుంది అధ్యక్షా. ప్రతిపక్షం కూడా నూటికి నూరు పాళ్లు బులెటిన్‌ను అనుసరించి సబ్‌మిషన్ చేయవలసి వుంటుంది. ఎవరు వయొలేట్ చేస్తున్నారో ప్రజలు చూస్తున్నారని నేను వేరుగా చెప్పనక్కరలేదు.

చైర్మన్: స్పెషల్ మెన్షన్స్‌కు ఆన్సర్స్ యిక నుండి టైమ్ ప్రకారం పంపించండి.

SRI ASADUDDIN OWAISI: Sir, this pertains to Hon'ble Minister for Legislative Affairs. This is regarding the Bill that was passed yesterday - Prohibition of smoking and Health Protection Act.

In that Bill there is a ban on the sale of cigarettes within the radius of 100 meters of educational institutions. More than four lakh Pan retail outlets in Andhra Pradesh and more than 75,000 in twin cities are there. If the Government strictly insists on this particular provision, all those engaged therein will suffer. In each Pan retail outlet there are three persons working. Three families are surviving. There is no control on educational institutions being opend up. Without going into all these things, the Bill was passed. More than 3.00 lakh people will suffer a lot. I request through you to the Government that this particular provision in this Bill regarding imposition of ban on sale of cigarettes within 100 meters of educational institutions should be immediately removed.

Secondly, there is also another provision in the Bill that the Jarda Pan should not be sold. There is a difference between Gutaka and Jarda. Government has banned Gutaka. There is no problem.

CHAIRMAN: Were you not present when the Bill was passed?

SRI ASADUDDIN OWAISI: Sir, we were suspended by the Chair.

CHAIRMAN: OK.

SRI ASADUDDIN OWAISI: Sir, putting a ban on Jarda Pan is different from Gutaka. Jarda cannot be taken on its own. It has to be put in the Pan. It is an age-old tradition. Most of the people are taking pan. Government should have gone into all these details. It is a matter of life and death. 50,000 pan shops shall be closed in Hyderabad city itself and more than 4.00 lakh shops in Andhra Pradesh. I request the Government to immediately ensure that this provision is taken out from the Bill. They can issue an Ordinance, if not they should not strictly insist on this. Jarda cannot be taken on its own. It is only imposing a ban on Jarda pan. They are also imposing a ban on sale of cigarettes within a radius of 100 meters of educational institutions. These are very important points. The Government should respond.

ఉ.11.50

శ్రీ పి. అశోకగజపతిరాజు :- అధ్యక్షా, గౌరవ శాసన సభ నిన్న బిల్లు పాస్ చేశారు. గౌరవ సభ్యులు కొన్ని అంశాలు లేవనెత్తారు. I will bring to the notice of the Health Department for necessary action.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, ఇది హోం మినిస్టరు గారికి సంబంధించింది. నా నియోజకవర్గం చంచల్‌గూడాలో 25వ తేదీ రాత్రి, 26 వ తేదీ రాత్రి రెండు వర్గాల మధ్య కొన్ని గొడవలు జరిగాయి. 25వ తేది రాత్రి గొడవలు జరిగినపుడు నాకు ఫోను రాగానే నేను ఎసిపి, డిసిపి లకు ట్రై చేస్తే వారు దొరకలేదు. 26 నాడు ఉదయం నుంచి సాయంత్రం వరకూ విద్యుచ్ఛక్తి మీద

ఇక్కడ చర్చ జరిగింది. 26 సాయంత్రం ఇక్కడ నుండి ఛాదర్‌ఘాట్ పోలీసు స్టేషనులో కంప్లయింటు ఇవ్వడానికి వెళ్లాను. అక్కడున్నపుడు మళ్లీ గొడవలు జరుగుతున్నాయని తెలిసి, ఇన్స్‌పెక్టరును ఆ స్పాట్‌కు పంపించడం జరిగింది. ఇక్కడ ఉంటే ప్రాబ్లెం వసచ్చిందని వాళ్లు చెప్పడం వల్ల నేను ఇంటికి వెళ్లాను. గంట తర్వాత గొడవ జరుగుతోందని, రాళ్లతో కొడుతున్నారని, ఇళ్ల మీద దౌర్జన్యం చేస్తున్నారని చెప్పారు. నేను డిసిపి గారికి ఫోను చేస్తే, ఆయన 'నువ్వు రాత్రి ఎందుకు రాలేదు? 25న ఎక్కడకు పోయావు? ఇప్పుడెందుకు వచ్చావు?' అని నన్ను అడిగేరు. గొడవ అవుతోంది ముందు అక్కడకు వెళ్లమంటే, రాత్రి ఎందుకు రాలేదు, పోలీసు స్టేషనుకు వాళ్లనెందుకు తీసుకువచ్చావు, కాబట్టే గొడవ అయింది అన్నారు.

వాస్తవంగా ఎవరు చేస్తున్నారో ఆలోచన చేయలేరా? చాలా దౌర్జన్యాలు జరుగుతున్నాయి. ఇళ్ల మీద ఎటాక్ చేశారు. ప్రాపర్టీని ధ్వంసం చేశారు. దర్వాజాలు పీకి వేశారు. ఇళ్లలో వస్తువులు లూటీ చేశారు. అయినా ఎవరి మీదా కేసులు పెట్టలేదు. ఎవరినీ అరెస్టు చేయలేదు. కాబట్టి వెంటనే ప్రభుత్వం స్పందించి అక్కడ ఎవరి ఇళ్లు ధ్వంసం అయ్యాయో , ఎవరి ఇళ్లు లూటీ అయ్యాయో ఎమ్మార్వో, ఆర్డీవోలను పంపి చెక్ చేయించి, వారికి నష్టపరిహారం చెల్లించాలని కోరుతున్నాను. దీనికి బాధ్యులైన వారిపై వెంటనే చర్య తీసుకుని, వాళ్లను అరెస్టు చేయాలని మనవి చేస్తూ అదే విధంగా డిసిపి గాని, అధికారులు గాని ఎవరైతే ఉన్నారో వారితో పబ్లిక్ రిప్రజెంటేటివ్పు ఫోను చేసినపుడు మర్యాదగా ప్రవర్తించడం నేర్పాలని, ఆ రకంగా వారికి చెప్పాలని ప్రభుత్వాన్ని కోరుతూ వెంటనే చర్య తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

SRI ASADUDDIN OWAISI: Mr, Chairman, Sir, I want to make an earnest appeal through you to this Government. Tomorrow being Friday Holi and Good Friday. What was to be happened, all that was happened despite the measures initiated by the concerned Deputy Commissioner of Police. Incident that took place was quite unfortunate. Any further discussion on this issue will lead to chaos and unrest. When normalcy is being restored, discussion on this issue is not at all advisable. Therefore, I request the Hon'ble Minister for Home that let us leave the matter to the police concerned. Let them identify the culprits and bring them to the book. Let this procees not be stopped. Let us maintain peace.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ :- అధ్యక్షా, ఆరోజు అన్‌ఫార్చ్యునేట్ ఇన్సిడెంట్ జరిగింది. అర్ధరాత్రి 12 గంటలకు మా వాళ్లు నన్ను లేపి, విషయం చెప్పి, కండిషను కంట్రోల్ అవుతోందని చెప్పారు. పోలీసు ఇమీడియెట్‌గా అక్కడకు వెళ్లింది. డిసిపిని కూడా రాళ్లతో కొట్టారు. వారికి దెబ్బలు తగిలాయి. వాళ్లు ఎంతో అవస్త పడ్డారు. రాత్రంతా నిద్ర లేకుండా ఉన్నారు. రాపిడ్ యాక్షన్ ఫోర్సును తీసుకువెళ్లారు. సిట్యుయేషను కంట్రోల్‌లో ఉంది. పొరబాటు చేసిన వాళ్లను వదిలిపెట్టం. whole night they were sleepless. Let us leave it to the police.

గౌరవ సభ్యులు ఇంద్రసేనారెడ్డి గారు చెప్పినది, అందరితో మర్యాదగానే మాట్లాడతారు. ఎటువంటి సిట్యుయేషనులో మాట్లాడేరో చూడాలి. అటువంటివి జరగకుండా చెబుతాను. They will well receive. ప్రోపర్టీస్ గురించి కనుక్కుంటాను.

శ్రీ కె. హనుమంతరావు(నూజివీడు) :- అధ్యక్షా, నేను ప్రస్తావించబోయేది, కృష్ణా జిల్లాలో ముఖ్యంగా నూజివీడు ప్రాంతంలో కోతుల బెడద గురించి. అక్కడ కోతుల బెడద చాలా ఎక్కువగా ఉంది. 1984 నుంచి ఈ సమస్య ఉంది. దీని వల్ల వ్యవసాయం చాలా నష్టపోతున్నారు. దీనిపై ఎటువంటి చర్యా తీసుకోవడం లేదు. కలెక్టరు రమాకాంత్‌రెడ్డి గారు ఏమీ చేయలేని పరిస్థితి అని చెప్పారు. ప్రస్తుతం పంటలు కాపాడుకోవడం ఒక వంతు, రెండవది మానవ ప్రాణాలు కాపాడు కోవడం ఒక వంతుగా అవుతోంది. పంచాయతీరాజ్ ఎ.ఇ.గారు ఒకరు ఈ కోతులదాడి వల్ల చనిపోయాడు. స్కూటరు మీద ప్రయాణం చేసే వాళ్లను వెంటాడుతున్నాయి. ఇళ్లలోకి వెళ్లి పిల్లలకు అపకారం చేస్తున్నాయి. నేను మనవి చేసేది, సెంట్రల్ గవర్నమెంటు నుంచి రక్షణ కోసం రూ.10 లక్షలు ఉంది. దీనిని ఉపయోగించి, కోతులను పట్టుకుని ఫారెస్టు ప్రాంతానికి తరలించాలి. ముందు కాలంలో

సుఖశాంతులు లేకుండా పోతాయి. ముఖ్యంగా నూజివీడు, మల్లేశ్వరం, విస్సన్నపేట మున్నగు ఏరియాలలో ఈ సమస్య ఎక్కువ ఉంది. వీటిని కంట్రోల్ చేయకపోతే, భవిష్యత్తులో తీవ్రమైన ప్రమాద పరిస్థితులు ఏర్పడతాయి. రైతుల ఆందోళనను అర్థం చేసుకోవాలి. మనుషుల ప్రాణాలు కాపాడాలని పంచాయతీరాజ్ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె.ఇ. ప్రభాకర్ :– అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన కోతుల బెడద విషయం పంచాయతీరాజ్ మంత్రి గారు, అటవీ శాఖ మంత్రి గారి దృష్టికి తెస్తాను. ఫారెస్టు మినిస్టరు గారు ఈ విషయమై తగు చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీమతి కొండా సురేఖ (శాయంపేట):– అధ్యక్షా, ఇది హోం మినిస్టరు గారికి సంబంధించింది. శాసన సభ అంటే మన యొక్కనియోజకవర్గంలో సమస్యలను శాసనసభ దృష్టికి తెచ్చి, ప్రభుత్వం నుంచి పరిష్కారం ఆలోచించవలసిన పరిస్థితులలో ఒక శాసనసభ్యురాలిగా, నేను ప్రతి శాసనసభలో నా వ్యక్తిగత సమస్యను మీ దృష్టికి తెచ్చే పరిస్థితి ప్రభుత్వం కల్పించడం దురదృష్టకరం.

నేను చెప్పబోయే ఇష్యూ, నా వ్యక్తిగత సమస్య. నా భర్తకు సెక్యూరిటీ గురించి హోం మినిస్టరు గారి దృష్టికి తెస్తున్నాను. నా భర్త గత 14 సంవత్సరాలుగా రాజకీయ జీవితంలో ఉన్నారు. ఆయన ఒక సర్పంచిగా, మండల్ వైస్ ప్రెసిడెంటుగా, సింగిల్ విండో ఛైర్మన్‌గా కాంగ్రెసు పార్టీకి ఎన్నో సేవలు చేస్తూ ఈరోజు ఆయన వ్యక్తిగత ఇన్‌ఫ్లుయెన్సు తో నన్ను ఎమ్మెల్యేగా గెలిపించుకుని, శాసనసభకు పంపించడం ప్రజలందరికీ తెలిసిన విషయం. గత 1992లో జనవరి 26న నా భర్త మీద జనశక్తి నక్సలైట్లు ఎటాక్ చేయడం, తర్వాత ఆయన ప్రాణాపాయం నుంచి బైటపడటం జరిగింది. ఈ రోజు వరకూ ఆయన శరీరంలో బులెట్లు ఉన్న విషయం మీ దృష్టికి తెస్తున్నాను.

మ . 12 . 00

మరి ఎటాక్ అయిన తరువాత కాంగ్రెస్ గవర్నమెంట్ అధికారంలో ఉంది . అతనికి సెక్యూరిటీ ప్రొవైడ్ చేయడం జరిగింది . ఆ తరువాత తెలుగుదేశం గవర్నమెంట్ అధికారంలోకి రాగానే నా భర్తకు ఇచ్చిన గన్‌మ్యాన్‌లను విత్‌డ్రా చేసుకుని గవర్నమెంట్ ఇబ్బందికి గురిచేయడం జరిగింది . అప్పుడు హోం మంత్రిగా ఇంద్రారెడ్డిగారు వారు వ్యక్తిగతంగా నా భర్తకు దగ్గరయి, గవర్నమెంట్ దృష్టికి తీసుకుని వెళ్లినా, గన్‌మ్యాన్స్‌ను ప్రొవైడ్ చేయకపోతే, కోర్టు ద్వారా సెక్యూరిటీ తీసుకున్నాము . అప్పటినుండి గత 7, 8 సంవత్సరాల నుండీ కూడా సంవత్సరానికి రెండున్నం లక్షల రూపాయల ఆన్ పేమెంట్ మీద గన్‌మ్యాన్స్‌ను తీసుకోవడం జరిగింది . వ్యక్తిగత కక్షల వలన, రాజకీయ కక్షల వలన ఎన్నోకేసులు పెట్టి ఎన్నోసార్లు గన్‌మ్యాన్స్‌ను రిటరన్ తీసుకున్నారు . మళ్లీ బెయిల్ మీద బయటకు వచ్చిన తరువాత కోర్టు ఆర్డరు ప్రకారం గన్‌మ్యాన్స్‌ను మళ్లీ ఇస్తూ వచ్చారు .

గత అసెంబ్లీ సమావేశాలలో నా భర్తపై తప్పుడుకేసులు పెట్టిన విషయం సభదృష్టికి తేవడం జరిగింది . యాంటిసిపేటరీ బెయిలు తీసుకోవడం గాని, వెపన్ రికవరీ గానీ జరగలేదు . కేవలం కావాలని ఎవరో ఎక్యూజ్డ్ ఇచ్చిన కన్‌ఫెషన్ స్టేట్‌మెంట్ వలన ఆరోజు తప్పుడు కేసు పెట్టడం జరిగిందని మీదృష్టికి తేవడం జరిగింది . అద కన్‌ఫెషన్ స్టేట్‌మెంట్ ఇచ్చిన అతను ఇచ్చిన స్టేట్‌మెంటు ఆధారంగా నా భర్తను హత్యచేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి, చర్య తీసుకోవాలని అడిగితే ఈ సభద్వారా నాకు ఎటువంటి సమాధానం రాని విషయం మరొకసారి గుర్తుచేస్తున్నాను . అదే ఇష్యూలో మొన్న వారంరోజుల క్రితం వరంగల్‌లో రాము , జనశక్తి రాష్ట్రనాయకుడు ఆయనను జుడీషియల్ కస్టడికి కాకతీయ యూనివర్సిటీ పోలీసు....

(బెల్ )

పర్సనల్ ఇస్యూ మాట్లాడుతున్నప్పుడు బెల్‌కొడితే ఎట్లా అధ్యక్షా ? మీరు రక్షణ కల్పించరు . మీరు మమ్ములను అడగనివ్వరు . మీరు మాకు కోపరేట్ చేయాలి .

ఛైర్మన్ ః ఏమిటండి ఇది ? ఇప్పటికి రెండుసార్లు రెయిజ్ చేశారు . త్వరగా ముగించాలి . ఎందుకు కంగారవుతున్నారు ?

శ్రీమతి కొండా సురేఖ ః అధ్యక్షా, యూనివర్సిటి పోలీస్‌స్టేషన్, రాము జనశక్తి నాయకుడిని జుడీషియల్ కస్టడీకి తీసుకున్నారు . అతనిని ఇంటరాగేట్ చేస్తే వారంరోజులనాడు కొన్ని విషయాలు డిపార్ట్‌మెంట్ దృష్టికి తెచ్చారు . ఆయనకు రు 2 లక్షలు, ఒక రివాల్వర్ తెలుగుదేశం జిల్లా నాయకుని ఆధ్వర్యంలో, జిల్లా నాయకుని అనుచరులు ఇచ్చినట్లు స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది . తెలుగుదేశం వారు చంపినట్లు స్టేట్‌మెంటు ఇచ్చుకుంటామని చెప్పడం జరిగిందనే విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగింది . ఈ విషయాలు ఇంతవరకు విచారణ చేయలేదు . ఆ రోజు ఎక్యూజ్డ్ ఎవరో ఇచ్చిన మాజి నక్సలైటు పేరులేనివాడు ఇచ్చిన కన్‌ఫెషన్ స్టేట్‌మెంట్ ఆధారంగా నా భర్త మీద కేసుపెట్టారు . రాష్ట్రంలో 15 సంవత్సరాలు అజ్ఞాతంలో వున్న నక్సలైట్ ఇచ్చిన స్టేట్‌మెంటు మీద ఏమి చర్య తీసుకున్నారు ? రెండు లక్షల రూపాయలు రికవరీ చేయడానికి ప్రయత్నం చేశారా ? రివాల్వర్ రికవరీ చేయడానికి ప్రయత్నం చేశారా ? వెపన్ ఉన్న ఎమౌంట్ ఇచ్చిన వాళ్లమీద కేసు ఫైల్ చేయడానికి ప్రయత్నం చేశారా అని మీద్వారా హోం మంత్రిగారిని అడుగుతున్నాను .

అదేవిధంగా నా భర్తకు తెలుగుదేశం పార్టీ వాళ్లల్లో జనశక్తి మరియు పీపుల్స్ వార్ నక్సలైట్స్‌తో ప్రాణభయం ఉన్నదనే విషయం సభదృష్టికి తెస్తున్నాను . గతంలో డిపార్ట్‌మెంట్ నుండి మాకు పంపిన లెటర్లు కూడా ఉన్నాయి . జాగ్రత్తగా ఉండండి మీకు ప్రాణభయం ఉంది బయటకు వెల్లేప్పుడు గన్‌మ్యాన్స్‌ను వెంటపెట్టుకుని మీ మూమెంట్స్ చెప్పకుండా వెళ్లండని అఫీషియల్‌గా డిపార్ట్‌మెంట్ వారు ఇచ్చిన లెటర్లు ఉన్నాయి . నా భర్తకు ప్రాణభయం వున్న విషయం వారికి కూడా తెలుసని దీనిని బట్టి తెలుస్తుంది గన్‌మ్యాన్స్‌ను కూడా అన పేమెంట్ మీద తీసుకున్నాము తప్ప గవర్నమెంట్ పుణ్యానికి ఇవ్వడంలేదు . ప్రజల దగ్గర పన్నులరూపంలో వసూలు చేస్తున్న డబ్బు తెలుగుదేశం పార్టీ నాయకుల చుట్టాలకు పక్కాలకు, పనికిరానివాళ్లకు ఎంతోమందికి గన్‌మ్యాన్స్‌ను ప్రొవైడ్ చేస్తున్నారు . ఉదాహరణకు మా వరంగల్ జిల్లా లిస్ట్ సభముందు పెడితే జిల్లా నాయకుల తమ్ముళ్లు, అన్నలు, భార్యలకు, బావమరుదులకు, బావతమ్ముళ్లకు పార్టీతో సంబంధంలేని వాళ్లకు గన్‌మ్యాన్స్‌ను ప్రొవైడ్ చేస్తున్నారు . మేము డబ్బుపెట్టి గన్‌మ్యాన్స్‌ను తీసుకుంటున్నాము వారిని విత్‌డ్రా చేసుకోవలసిన అవసరం ఏమిటని ఈ సభద్వారా ప్రశ్నిస్తున్నాను .

అనాదిగా అగ్రవర్ణాల వారు బిసి వర్గాల నాయకులను అణగద్రొక్కుతున్నారు . అందులో భాగంగా కాపు కులానికి చెందిన మమ్ములను అణగద్రొక్కాలని, గతంలో రంగాగారిని నడిరోడ్డున హత్యచేయడం జరిగింది . నా భర్తను పొట్టన పెట్టుకోడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది అని సభదృష్టికి తెస్తున్నాను . మొన్ననే రీసెంట్‌గా డిజిపి గారు ...

(బెల్ )

ఎలా అధ్యక్షా, ఇది వ్యక్తిగత ఇస్యూ అధ్యక్షా , ఇదేమిటి ? ఇట్లా చేస్తే ఎట్లా ?

ఛైర్మన్ ః ఎలానమ్మా, నో నో

శ్రీమతి కొండా సురేఖ ః మొన్న డిజిపిగారు ప్రెస్‌లో ఒక స్టేట్‌మెంటు ఇచ్చారు . 22 మంది నక్సలైట్లు తుపాకుల గూడెం దగ్గర తుపాకులు పట్టుకుని పోలీసుల మీద దౌర్జన్యం చేయడానికి ప్రయత్నం చేస్తుంటే వారిని ఎన్‌కౌంటర్

చేశాము, ఆత్మరక్షణ కోసం చంపాల్సివచ్చిందని చెప్పారు . ఈరోజు నా భర్తమీద హత్యాప్రయత్నం జరుగుతుంటే, పై అధికారుల నుండి క్రింది అధికారుల వరకు ప్రతి ఒక్కరి దృష్టికి తీసుకువెళ్లినా ఈ రోజు వరకు సెక్యూరిటీ ప్రొవైడ్ చేయకుండా , బయట హత్యాప్రయత్నం చేస్తుంటే ఏమిచేయమంటారో డిజిపిగారు సెలవిస్తే బాగుంటుంది . హోంమంత్రిగారిని సెక్యూరిటీ అడిగితే, డిజిపి గారు అభ్యంతరం చెబుతున్నారని అంటున్నారు . ఈరోజు ఆత్మరక్షణకు ఏమి చేయాలో ఈ డిపార్ట్‌మెంట్ చెప్పాలని మీద్వారా కోరుతున్నాను . 20 సార్లు ఐజి, ఇంటిలిజెన్స్ దగ్గరకు వెళ్లాము . 4 సార్లు ఐ జి సెక్యూరిటి దగ్గరకు వెళ్లాము . 4,5 సార్లు ఎస్ పి గారి దగ్గరకు వెళ్లాము . హోంమినిస్టరుగారి దగ్గరకు 2 సార్లు వెళ్లి కలవడం జరిగింది . అపోజిషన్ లీడర్‌తో లెటరు పెట్టించాలంటే, లెటరు పెట్టించడం, వారు కూడా మూడుసార్లు వీరి దృష్టికి తీసుకుని వెళ్లి, ప్రొవైడ్ చేయండి, ప్రాణానికి భయం ఉంది అని చెప్పడం జరిగింది . ఈ రోజు శాసనసభ్యురాలిగా వున్నానంటే వ్యక్తగతమైన ఇన్‌ఫ్లుయెన్స్‌తో కాలేదు . నా భర్త సేవలు దృష్టిలో పెట్టుకుని ప్రజలు నన్ను ఎంఎల్ఏగా ఎన్నికచేయడం జరిగింది . శాసనసభ్యురాలిగా నా కుటుంబానికి రక్షణ కల్పించినపటికీ .... ఒక్క నిముషం . కన్‌క్లూడ్ చేస్తున్నాను అధ్యక్షా .

ఛైర్మన్ : ఎలాగండీ, ఎంతసేపు మాట్లాడుతారు ? సరదాగా వుందా ? మీ ఇష్టం వచ్చినట్లు ప్రతిసారీ, రూల్స్ ఒబ్లైజ్ చేయరు . మీ ఇష్టం వచ్చినట్లు కేకలు వేయడం ఏమిటి ? మీ వెనుక ఇంకా 35 మంది మీ పార్టీ నుండి మాట్లాడవలసి ఉంది .

శ్రీమతి కొండా సురేఖ : పర్సనల్ సమస్య అధ్యక్షా, నేను ఒక మహిళగా గ్రామాలలో సెక్యూరిటీ లేకుండా తిరగగలిగే అవకాశం నాకుంది . ఒకటే గవర్నమెంట్‌ను అడుగుతున్నాను . వాళ్లను లెటర్ ఇవ్వమనండి . నా భర్త కు ప్రాణభయం లేదు, ఆయన ప్రాణానికి ఏమన్నా జరిగితే మా బాధ్యత అని లెటరు ఇచ్చినా ఫరవాలేదు . లేకపోతే గన్‌మ్యాన్స్‌ను ప్రొవైడ్ చేయండి . అది కూడా వీలుకాకపోతే నాకున్న సెక్యూరిటీని విత్‌డ్రా చేయమనండి . నా సెక్యూరిటీని నా భర్తకు ప్రొవైడ్ చేయాలని సభాముఖంగా కోరుతున్నాను . ఈరోజు ఏమి జరిగినా, నా భర్తకు, నా కుటుంబానికి పూర్తి బాధ్యత ప్రభుత్వం వహించవలసి వస్తుందని సభాముఖంగా కోరుతూ, నా భర్తను కాపాడి నా మాంగల్యాన్ని కాపాడవలసిందిగా ప్రభుత్వాన్ని మీద్వారా కోరుతున్నాను . దీనికి హోంమినిస్టరుగారు వెంటనే స్పదించి ఇక్కడే సరైన సమాధానం చెప్పాలని నేను రిక్వెస్ట్ చేస్తున్నాను .

శ్రీ టి దేవేందర్ గౌడ్ : సర్, ఈ విషయం నాదృష్టికి తెచ్చారు . వారు కూడా ఇంతకుముందు అప్లయి చేసుకున్నారు . కాకపోతే ఇంతకుముందు ఆన్ పేమెంట్ బేసిస్ మీద ఉన్నప్పుడు వ్యవహారం కోర్టువరకు వెళ్లింది . గన్‌మ్యాన్స్ ఉండడానికి వీలులేదని పోలీసు శాఖ గట్టి నిర్ణయం తీసుకోవడం జరిగింది . దాని తరువాత విషయం హైకోర్టుకు వెళ్లినపుడు ఫైనల్‌గా విత్‌డ్రా చేసుకుని, ఫ్రెష్‌గా కావాలంటే అప్లికేషన్ పెట్టుకోండని చెప్పడం జరిగింది . ఎందుకు ఇవ్వకూడదు అనేదానికి పోలీసువారు కూడా చాలా ఇతర కారణాలు చూపించారు . ఎందుకు ఇవ్వకూడదో చెప్పారు . హైకోర్టు ఫైనల్‌గా ఏమిచెప్పిందంటే, ప్రస్తుతం విత్‌డ్రా చేసుకుని, ఫ్రెష్‌గా అప్లికేషన్ పెట్టుకోవాలని చెప్పారు .

**ము.12.10**

ఆ విధంగా దాని మూలంగా విత్‌డ్రా అయి ఫ్రెష్ అప్లికేషన్ ఇప్పుడు పెట్టుకున్నారు. రాజశేఖర రెడ్డి గారు కూడా నాతో కొన్ని విషయాలు మాట్లాడారు, నేను కూడా వారికి కొన్ని విషయాలను చెప్పాను. వారు కూడా కొన్ని విషయాలను గట్టిగా చెప్పినట్లున్నారు. ఆ విధంగా వారు ఒక లెటర్ ఇచ్చారు, నేను ఆ లెటర్‌ను ఫర్వార్డ్ చేస్తూ, డిపార్ట్‌మెంట్ వారికి మీరు

ఇమ్మీడియట్‌గా ఎగ్జామిన్ చేసి, ఏ విధంగా చర్యలు తీసుకుంటారో తీసుకోమని చెప్పాను. We are awaiting reply from them.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, హోమ్ మినిస్టర్ గారు ఈ విధమైన జవాబు చెబుతారని నేను అనుకోలేదు. ఎందుకంటే, నేను ఈ విషయాన్ని ఆయన దృష్టికి గడచిన 20 రోజులలో 3 సార్లు తీసుకువెళ్లాను. ఇదిగో రెండు రోజులలో సెటిల్ చేస్తాను, అదిగో రెండు రోజులలో సెటిల్ చేస్తాను, డిపార్ట్‌మెంట్‌లో కొన్ని ఇబ్బందులు వున్నాయని చెబుతూ వచ్చారు. లేటెస్ట్‌గా 6, 7 రోజుల క్రితం – గడచిన 20 రోజులలో అది 3వ సారి మాట్లాడడం – మాట్లాడినపుడు, ఆ రోజు కూడా ఆయన చెప్పారు. తప్పనిసరిగా 2 రోజులలో నేను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళతానని, తప్పనిసరిగా సెక్యూరిటీ ఇస్తామని చెప్పారు. చెప్పిన 7 రోజుల తరువాత కూడా డిపార్ట్‌మెంట్ వారికి అబ్జెక్షన్స్ వున్నాయని, ఇంకొకటి వున్నాయని అనడం భావ్యం కాదు. సురేఖ గారి హజ్బెండ్‌కు థ్రెట్ పర్‌సెప్షన్ వుందని నూటికి నూరు పాళ్లు హోమ్ మినిస్టర్ గారు ఒప్పుకుంటారు, పోలీసులు కూడా ఒప్పుకుంటారు.

ఆ రకంగా థ్రెట్ పర్‌సెప్షన్ వున్నపుడు ఇవ్వవలసిన అవసరం వుందా లేదా? గౌరవ శాసన సభ్యురాలు అడిగారు. ఒక మహిళగా నాకు పెద్దగా ఇబ్బంది వుండదు, నా సెక్యూరిటీని తీసివేయండి అని చెప్పారు. ఆమె సెక్యూరిటీని తీసివేయండి. యాజ్ ఆఫ్ నౌ, ఆమెకు ఇచ్చిన సెక్యూరిటీని తీసివేసి ఆమె భర్త గారికి ఇచ్చేటట్లుగా ఒక ఆర్డర్ పాస్ చేయండి. దయచేసి కొన్ని విషయాలను ఆలోచన చేస్తే స్పందించవలసిన అవసరం వుంది. ఇంగ్లీష్‌లో ఒక ప్రోవెర్బ్ వుంది. Behind every successful man, there is a woman. మేల్ డామినేటెడ్ వరల్డ్‌లో వచ్చిన సామెత అది. మహిళలకు అన్ని రకాలుగా అవకాశాలు వచ్చినపుడు, మహిళలకు సాధికారాలు ఇవ్వాలని, మహిళలను రాజకీయాలలోకి తీసుకు రావాలని అన్ని రాజకీయ పార్టీలూ అనుకున్నపుడు, వారికి అన్ని రకాలుగా సమాన హక్కులు ఇవ్వాలని అనుకున్నపుడు, మహిళలకు సీట్లు ఇచ్చినపుడు, ఇంతకు ముందు వున్న ప్రోవెర్బ్‌ను ఇంకొక రకంగా అన్వయించవలసి వుంటుంది. Behind every successful lady, there is also a husband, who is to a large extent responsible for her success.

ఆ విధంగా భార్యకు సంబంధించిన సక్సెస్‌లో భర్తకు కూడా ఎంతో కొంత బాధ్యత వున్నపుడు, ఆ సక్సెస్‌లో ఈయన తోడ్పాటు వున్నపుడు, మంచీ, చెడ్డా, కొన్ని రకాల ఇబ్బందులు ఆ హజ్బెండ్‌కు వచ్చే అవకాశం వుంది. కాబట్టి ఆ భర్తకు తగు రక్షణ కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వం పైన వుంది. సెక్యూరిటీ థ్రెట్ వుందని ప్రభుత్వం కాని, డిపార్ట్‌మెంట్ కాని ఖచ్చితంగా భావించినపుడు Let us not go into technicalities. ఆవిడే నా మాంగల్యాన్ని కాపాడమని అడుగుతోంటే, Sir, she is a colleague of ours. అటువంటి కొలీగ్ నా మాంగల్యాన్ని రక్షించమని అడిగినపుడు టెక్నికాలిటీస్‌కు కాని, మరొక విధంగా కాని పోవద్దని నేను కోరుతున్నాను.

నేను మొన్న వారం రోజుల క్రితం కాకుండా అంతకు ముందు మాట్లాడినపుడు దాదాపు 20 రోజుల క్రితం మంత్రిగారికి చెప్పడం జరిగింది. ఇంతకు ముందు ఏవో కొన్ని కొన్ని ఇన్‌సిడెంట్స్ జరిగాయి, కొన్ని కేసులలో మురళి గారు ఇరుక్కున్నారు, మీరు ఖచ్చితంగా చెప్పండి, రాజకీయాలలో ఒక లెవెల్‌కు వచ్చిన తరువాత ఎట్టి పరిస్థితులలో కూడా కేసులలో పొరపాటున కూడా ఇరుక్కోకుండా వుండాలని గట్టిగా చెప్పడం జరిగింది. ఆ రోజున కొండా మురళికి ఎట్టి పరిస్థితులలోనూ మళ్లీ మళ్లీ పొరపాటున కూడా కేసులలో ఇరుక్కోవద్దని చెప్పడం జరిగింది.

అధ్యక్షా, మనకు తెలుసు, ఒక ఇష్యూలో సంబంధం వున్నా, లేకపోయినా, ఎంత రిమోటెస్ట్ సంబంధాలు వున్నా, మన పార్టీకి సంబంధించిన వారికి సంబంధాలు వున్నా తప్పుడు కేసులను కొన్ని సందర్భాలలో పెట్టిన ఉదంతాలు చూస్తున్నాము. అటువంటి చోట్ల, పొరపాటున కూడా ఇరుక్కో కూడదని కూడా గట్టిగా చెప్పడం జరిగింది. కేవలం మురళికి చెప్పడమే కాదు. ఆ

రోజున ఇదే సీట్‌లో మురళికి సంబంధించిన ఆపోజిట్ ఫాక్షన్‌లో వుండే మరొక శాసన సభ్యుడిని నా ప్రక్కన కూర్చోపెట్టుకుని మురళికి ఏ విషయాలు చెప్పానో, అవే వారికీ చెప్పడం జరిగింది. అటువంటి పరిస్థితులలో, మనం ఒక లెవెల్‌కు వచ్చాము, పొరపాటున కూడా ఏ ఒక్క కేసులో కూడా ఇరుక్కోకూడదు, మనం పోలీసుల నుంచి సెక్యూరిటీని తీసుకుంటున్నపుడు ఎటువంటి పరిస్థితులలోనూ ఒక్క చోట కూడా ఇరుక్కో కూడదని చెప్పడం, ఆయన దగ్గర, వీరి దగ్గర మాటలు తీసుకోవడం జరిగింది. ఏ ఒక్కరి వల్ల, ఏ ఒక్క చోట, ఏ పొరపాట్లు జరగ కూడదని చెప్పడం జరిగింది.

వారి దగ్గర తీసుకున్న మాటను కూడా హోమ్ మినిస్టర్ గారికి చెప్పడం జరిగింది. నేను చాలా గట్టిగా మనవి చేస్తున్నాను. హోమ్ మినిస్టర్ గారూ, మీరు మిగిలిన టెక్నికాలిటీలను అన్నిటినీ ప్రక్కన పెట్టండి. మహిళా శాసన సభ్యురాలికి ఇచ్చిన రక్షణను ఆమె భర్తకు ఇవ్వమని చెప్పండి. మహిళా శాసన సభ్యురాలికి రక్షణ అవసరమా అనేది తరువాత చూడవచ్చు కాని, ఆమె భర్తకు ఇవ్వవలసిన సెక్యూరిటీ గురించి ఇప్పటికిప్పుడే రెస్పాండ్ కావాలని మరొకసారి మీ ద్వారా సవినయంగా కోరుకుంటున్నాను.

SRI T. DEVENDER GOUD : Sir, it is not a question of technicalities. సురేఖ గారు ఈ శాసన సభలో ఒక గౌరవ శాసన సభ్యురాలిగా వున్నారు. ఇక్కడ వున్న గౌరవ శాసన సభ్యులందరికీ కూడా సెక్యూరిటీని ప్రొవైడ్ చేసాము. మీరు చూస్తున్నారు, రాష్ట్రంలో ఎక్స్‌ట్రీమిస్ట్స్ ప్రాబ్లమ్ వుంది. దాని మూలంగా ప్రజా ప్రతినిధులను టార్గెట్‌గా చేసి ఇబ్బంది పెడుతున్నారు. ఎందుకంటే ప్రజా ప్రతినిధులుగా మనం ఫ్రీగా ప్రజలలో తిరుగుతున్నాము, తిరగవలసిన అవసరం కూడా వుంది. కనుక ప్రజా ప్రతినిధులకు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో అందరికీ కూడా సెక్యూరిటీ ప్రొవైడ్ చేయడం జరిగింది. ఇక్కడకు వచ్చేసరికి, ఆమె భర్త గారికి ఇంతకు ముందు నుంచీ వున్న కొన్ని కేసులు, మిగతా సంబంధాల గురించి డిపార్ట్‌మెంట్ ఒక వ్యూ తీసుకుంది. దానిని గురించి నేను ఇంతకు ముందు కూడా చెప్పాను.

సురేఖ గారికి సెక్యూరిటీ విత్‌డ్రా చేసి ఆయనకు ఇవ్వడమనేది క్వశ్చన్ కాదు. వారి భర్తను తీసుకుని నా దగ్గరకు వచ్చినపుడు అతనితో నేను ఆమె ముందరే చెప్పాను. ఆమె అంటే నాకు గౌరవం వుంది కనుక నిన్ను కనీసం అలా చేసాను, నువ్వు తప్పుడు పనులు చేయవద్దు, మానుకోండని గట్టిగా చెప్పాను. తరువాత ఆ విషయాలను రాజశేఖర రెడ్డి గారికి కూడా చెప్పాను. ఆ విధంగా వుండడంవల్లనే ఇబ్బందులు ఏర్పడుతున్నాయి, మంచిగా వుంటే ఎవరికీ అవసరం లేదు. ఇక్కడ గౌరవ మహిళా శాసన సభ్యులు చాలా మంది వున్నారు. వారి ఫామిలీ మెంబర్స్ వున్నారు. వారి భర్తలకు కాని, మరెవరికి కాని మేము సెక్యూరిటీని ఇవ్వలేదు. కాకపోతే వారికి సెపరేట్‌గా ఇష్యూస్ వుండడంవల్ల వారు తెచ్చుకున్నారు. కేసు డిపార్ట్‌మెంట్ నుంచి హై కోర్టుకు వెళ్లింది.

డిపార్ట్‌మెంట్ వారు ఇప్పటికీ అదే వ్యూ పాయింట్‌లో వున్నారు. గన్‌మెన్‌ను ఇచ్చినపుడు వారు మిస్-యూజ్ చేస్తున్నారు. అతనికి వున్న చరిత్ర అట్లా వుంది. కావాలంటే, ఎటువంటి కేసులూ లేని శాసన సభ్యులు ఇద్దరినో, ముగ్గురినో వెళ్లి కనుక్కొని రమ్మనండి, మేము శాటిస్‌ఫై అవుతాము. నూటికి నూరుపాళ్లు ఎటువంటి కేసులతో సంబంధం లేని, ఎటువంటి ముఠాలతో సంబంధం లేని వారు మీ పార్టీ నుంచి నలుగురైదుగురు వెళతారు. వారిని వెళ్లమని చెప్పండి.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

నేను 50 మందినీ అనడం లేదు. నలుగురైదుగురుని వెళ్లమని చెబుతున్నాను. ఎటువంటి మిస్-యూజ్ కాదు, అతను అందరిలాగా ఫెయిర్‌గా వుంటాడు అని చెప్పమనండి. డిపార్ట్‌మెంట్ చెబుతోంది. డిపార్ట్‌మెంట్ ఒక వ్యూ తీసుకుంది. మిస్-యూజ్ చేస్తాడు, ఇది అతని అలవాటు, మొదటి నుంచి ప్రాబ్లమ్స్ వస్తున్నాయని వారు చెబుతున్నారు. ఎక్కడా పొరపాటు

జరగదని మీ వారినే చెప్పమనండి. మేము రెస్పాన్సిబిలిటీ తీసుకుంటాము, అతను మిస్–యూజ్ చేయడు, ఎటువంటి తప్పుడు పనులూ అతని ద్వారా జరగవని చెప్పమనండి. గన్‌మెన్‌ను పెట్టుకున్నపుడు వారు కూడా కొంచం గౌరవంగా వుండాలి కదా.

ఒక వైపున గవర్నమెంట్ ప్రొటెక్షన్ ఇస్తున్నపుడు, అతను తప్పుడు పనులమ చేస్తూ వుంటే, గవర్నమెంట్ పరువు ఏమి కావాలి, మనందరి పరువూ ఏమి కావాలి? ఇది కూడా ఆలోచన చేయమని కోరుతున్నాను. That is the view point of the Department. డిపార్ట్‌మెంట్‌ని కూడా అందుకే అడిగాను. Let them give their reply. మీరు ఎందుకు రెఫ్యూజ్ చేసారని అడిగాను. టోటల్‌గా నాకు కూడా డిటెయిల్స్ తెలియవు, మీరు మాట్లాడినపుడు నేను ఫోన్‌లో మాట్లాడడం తప్ప దీనికి సంబంధించి ఆ అఫిడవిట్‌లో ఏమి వ్రాసారు, హైకోర్టు లో ఏమి జరిగింది, డిపార్ట్‌మెంట్ వ్యూ ఏమిటి అనేది చూడాలి. మీరు ఫోన్‌లో మాట్లాడిన తరువాత నేను మాట్లాడాను. మీరు రెఫ్యూజ్ చేయదలచుకుంటే ఇన్ రైటింగ్ ఎందుకు రెఫ్యూజ్ చేస్తున్నారని అడిగాను. They are also reviewing. ఆ విధంగా డిపార్ట్‌మెంటల్‌గా మేము ఏ వ్యూ తీసుకున్నాము, హై కోర్టులో ఏ విధంగా విత్‌డ్రా చేయమని చెప్పాము, హైకోర్టులో ఏ విధంగా అగ్రీ అవడం జరిగింది అనేది డిపార్ట్‌మెంట్ వారు చూస్తున్నారు, వారు రిటెన్‌గా ఇచ్చిన తరువాత మేము ఎగ్జామిన్ చేస్తాము. మీరు కూడా మీ అభిప్రాయాలను చెబుతామని అంటున్నారు. తప్పనిసరిగా మేము దాని మీద చర్య తీసుకుంటామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

**మ.12.20**

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి:– అధ్యక్షా, సమస్యని కొంచెం సీరియస్‌గా అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. మంత్రి గారు ఏదో డిబేట్ కోసం వచ్చినట్లు మాట్లాడుతున్నారు.ఈ విషయంలో డిబేట్ అక్కరలేదు. మంత్రిగారు ఏమేమో మాట్లాడుతున్నారు. మా పార్టీలో,91 మంది సభ్యుల్లో, నలుగురో, ఐదుగురో మంచి వాళ్లు వెళ్లున్నారుట. ఏమి మాటలండి ఇవి. It is not proper. నలుగురో, ఐదుగురో మంచి వాళ్లా. మీ 180 మందిలో నలుగురైదుగురు కూడా ఉండరేమో. ఏమి మాటలండి అవి. మా 90 మందిలో నలుగురైదుగురు మంచి వాళ్లు వెళతారు. మీ 180 మందిలో నలుగురైదుగురు కూడా వెళ్లరని ఒప్పుకొంటారా? ఏమి మాటలండి ఇవి. సమస్య కొండా మురళిపైన ఆల్‌రెడీ మర్డర్ అటెంప్ట్స్ ఉన్నాయి. ఆయన వంట్లో బుల్లెట్స్ ఉన్నాయి. ఆయనకు సెక్యూరిటీ త్రెట్ ఉంది. త్రెట్ ఎక్స్‌ట్రిమిస్టుల నుండి, రాజకీయనాయకుల నుండి ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో ఆయనకి మూడు, నాలుగు మాసాల క్రితం ఎందుకు సెక్యూరిటీని తీసివేయడం జరిగిందో గమనించాలి. ఒక మాజీ నక్సలైట్ ఒక క్రిమినల్ కేసులో అక్యూజ్డ్ యొక్క కన్‌ఫెషనల్ స్టేట్‌మెంట్ ఆధారంగా కొండ మురళి ఒక లైసెన్స్ లేని వెపన్‌ని పెట్టుకొన్నాడని....

(అంతరాయం )

కాగిత వెంకటరావు గారు, మీరు తొందర ఎందుకు పడుతున్నారు. చీఫ్ విప్‌గా ఉండి మీరు ఈ విధంగా బిహేవ్ చేయడం మర్యాదగా లేదు. వెంకటరావు గారు, జీరో అవర్‌లో అందరు సభ్యులకు సంబంధించిన సమస్యలను మెన్షన్ చేయాలి. వీలైనంత త్వరగా ఈ సమస్య పూర్తి కావాలని మాకు ఉంది. ఒక సభ్యురాలి మాంగల్యం పోతుందేమో అనే భయం ఉందయ్యా. ఆమె మాంగల్యం పోయె పరిస్థితి ఉంది స్వామి. కొంచెం ఓపిక పట్టండి. దీనికి సబంధించి ఒక పర్టిక్యులర్ కేసులో అక్యూజ్డ్ యొక్క ఒక ముద్దాయికి సంబంధించిన కన్‌ఫెషన్‌ని ఆధారంగా చేసుకొని కొండా మురళి దగ్గర ఇల్లీగల్ వెపన్ ఉందని కేసు పెడితే ఆ కేసులో ఏ కొంచెం ఋజువులు లేకపోయినా, ఆ వెపన్ ఎక్కడ ఉందో, రికవరి కాకపోయినా కేసులు పెట్టారు. అరస్టు చేశారు. అరెస్టు చేసి అతనికి ఉన్న సెక్యూరిటీని విత్‌డ్రా చేశారు. ఆన్ పెమెంట్ పై కూడా సెక్యూరిటీని ఇవ్వడం లేదు. సంవత్సరానికి రెండున్నర లక్షల రూపాయలు కడుతున్నా, అతనిపై ఒక ఫాల్స్ కేసుని పెట్టి, అతని సెక్యూరిటీని విత్‌డ్రా చేయడమన్నది ఒక కుట్రగా కనిపిస్తోంది. ఏదో రకంగా అతని సెక్యూరిటీని విత్‌డ్రా చేసి, ఆయన్ని చంపే కుట్ర తేట తెల్లంగా, బట్టబయలుగా కనిపిస్తోంది. కాబట్టి, ప్రభుత్వం పెద్ద మనసు చేసుకొని ఆలోచించండి. కుట్ర జరుగుతోంది. కుట్ర ప్రభుత్వానికి తెలిసి జరుగుతోందని నేను

అనడం లేదు. ఏదో ఒక పక్క నుండి జరుగుతోంది. కాబట్టి, మీరు పెద్ద మనసు చేసుకొంటే, ఈ సభ నుండి ఇదే నిమిషంలో ఆమెకు ఉన్న సెక్యూరిటీని తీసి ఆయనకు ఇవ్వండి. ప్రభుత్వం పై అదనంగా ఒక్క రూపాయి కూడా ఖర్చు రాదు. మీ జస్టిఫికేషన్ ఎట్లా ఉందని అడుగుతున్నాను. ఆయనకు త్రెట్ ఉందని మంత్రి గారు కూడా ఒప్పుకొన్నారు. ఈ రోజు ఆమె భర్త చనిపోతే, చంపబడితే హోం మంత్రి బాధ్యత వహిస్తారా ? అని అడుగుతున్నాను. ఎన్ని సార్లు అడిగినా మంత్రి గారు కాదు, కూడదు అంటే ఎట్లా ? కుట్ర జరుగుతోంది, దీంట్లో అనుమానము లేదు. కుట్రకి ఈ ప్రభుత్వము కూడా మద్దతు ఇస్తోందా? లేక ఆమె భర్తని కాపాడడానికి ఖచ్చితమైన పద్ధతిలో ప్రయత్నం చేస్తోందా? ఈమె మన సహచర శాసనసభ్యురాలు. మనందరికి చెల్లెలు లాంటిది. ఆమె మాంగల్యాన్ని కాపాడాలని ఈ ప్రభుత్వానికి మీ ద్వారా విజ్ఞప్తి చేస్తే ప్రభుత్వం స్పందించకపోతే ఎట్లా ? ఇదెక్కడి న్యాయమని అడుగుతున్నాను.

ఛైర్మన్ :- రాజశేఖరరెడ్డి గారు, ఆవిడ సెక్యూరిటీని ఆమెకు ఇవ్వమంటున్నారు. ఆయన ఎక్కడో ఉండడం ఎందుకు, ఇక్కడే ఈమెతోనే ఉండమనండి. ఇద్దరికీ సెక్యూరిటి పనికి వస్తుంది. మీన్ఫైల్ పిటీషన్ వేయమని అంటున్నారు. ఆ పిటీషన్ వేయనీయండి. కోర్టుని అప్రోచ్ కండి.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్ :- అధ్యక్షా, మేము సీరియస్‌గానే చెపుతున్నాము. శాసనసభ్యురాలిగా వారికున్న సెక్యూరిటీని ఎట్లా విత్‌డ్రా చేస్తాము. కొంత మంది శాసనసభ్యులు మాకు సెక్యూరిటీ అవసరం లేదని వ్రాసి ఇచ్చారు. అది వేరే విషయం. still we insisted. ఖచ్చితంగా పెట్టుకోవాలని చెప్పాను. ఎందుకంటే మొన్న జరిగిన సంఘటనలో మీ పార్టీ శాసన సభ్యులను ఎట్లా పోగొట్టుకొన్నామో మీకు తెలుసు. ఆ విధమైన సమస్యలు వస్తాయి. కనుక శాసనసభ్యులకు ప్రొటెక్షన్ ఇచ్చాము. వారికి ఇచ్చాము. ఆమె సెక్యూరిటీని తీసి, ఆమె భర్తకు ఇవ్వడమన్నది మంచి పద్ధతి కాదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇది హై కోర్టు వరకు వెళ్లిందని రాజశేఖర రెడ్డి గార్కి తెలియజేస్తున్నాను. let me see. హై కోర్టులో కూడా చాలా ఆర్గ్యుమెంట్స్ జరిగాయి. వారు చాలా ప్రొడ్యూస్ చేశారు. ఆ తరువాత ఆన్ పేమెంట్ ఉన్నా ఆ సెక్యూరిటీని విత్‌డ్రా చేసుకొన్నాము. ఇప్పుడు ఫ్రీ అప్లికేషన్ వారు పెట్టుకొన్నారు. లెటర్ ఇచ్చారు. వారి లెటర్‌తోబాటు అపోజిషన్ లీడర్ గారిచ్చిన లెటర్ కూడా జత చేసి ఫైల్ మూవ్ చేస్తే బాగుంటుందని వారికి చెప్పాను. అ విధంగా ఫైల్ మూవ్ ఔంతోంది. They will give reply. సింపథెటిక్‌గా ఖచ్చితంగా దీని పైన వ్యూ తీసుకొంటామని తెలియజేస్తున్నాను. ఒక విషయం మాత్రం మళ్లీ మళ్లీ చెపుతున్నాను. మీరు గానీ, మీ శాసనసభ్యులు గాని ఒకసారి వారు మళ్లీ ఎటువంటి తప్పుడు పనులు చేయకుండా, టెండర్లని కోరకంగా అని రకరకాల సమస్యలు ఉన్నాయి. వాటిలో ఇన్‌వాల్వ్ కాకుండా ఇష్యూరెన్స్ ఇవ్వండి. అందుక ని మీ లెటర్ తీసుకొన్నాను. ఎటువంటి తప్పుడు వ్యవహారం చేయకుండా ఏదైతే పోలీసు వారు చెపుతున్నారో, వారు మేము నార్మల్ సిటిజన్‌లాగా ఉంటామంటే ఇవ్వడానికి ఎటువంటి ఇబ్బంది ఉండదు. ఆ విధంగా, ask them దీనిపైన సింపథెటిక్ వ్యూ తీసుకొంటాము. వారి తరఫున ఎటువంటి పొరపాట్లు జరగకుండా చూడాలి. శాసనసభలో మీరు మాట్లాడారు. మా వారు చెప్పేది మరో రకంగా ఉంది. వారిపైన డిపార్ట్‌మెంట్‌కి ఒక స్ట్రాంగ్ వ్యూ ఉంది. మీరెంత చెప్పినా మిస్ యూజ్ అవుతుందన్న వ్యూ వారు తీసుకొంటున్నారు. అది దృష్టిలో పెట్టుకోవాలని రాజశేఖరరెడ్డి గార్కి, వారి పార్టీ శాసనసభ్యులకు తెలియజేస్తున్నాను. తప్పనిసరిగా దీని విషయమై ఒక వ్యూ తీసుకొంటాము.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- వ్యూ తీసుకోడానికి ఎన్ని రోజులు పడుతుంది. ఈ విధంగా మంత్రి గారు మాట్లాడితే ఎట్లా ? ఆయన ఏదో పూర్తిగా తప్పులు చేసే వాడు, అన్ని రకాల తప్పులు చేసే వారు అన్న విధంగా మాట్లాడుతున్నారు. అది తగదు. రాజకీయాల్లో ఉన్న వారికి పొరపాటున... something or the other may be attributed to them. మొన్ననే హోం మంత్రి కి సబంధించిన సొంత బంధువులే ఇల్లీగల్ ట్యాడీ షాప్‌లను నడుపుతున్నారని పేపర్స్‌లో రావడం జరిగింది. ఇదే హౌజ్‌లో మెన్షన్ కాబడింది. అంటే హోం మంత్రి గార్కి డైరెక్టుగా సంబంధం ఉందని మేము అన్నామా? పేపర్‌లో వచ్చిందని చెప్పాము. అలాగే

వారికి (కొండా మురళి) సంబంధించిన కార్యకర్త, ఎవరైనా ఏ కార్యకర్త చేసినా ఆయనపై వచ్చిందో ఏమో, ఆయనపై తప్పుడు కేసులు పెట్టారో ఎమో, that does not mean that he has done all that. Unless it is proved, we can not take a view point on this issue. He is not so far convicted in any case.
మ. 12.30

Dr. Y.S RAJASEKHARA REDDY: ఇంతకు ముందు మీరు ఒకసారి చెప్పారు. మీ మంత్రులను ప్రొటెక్ట్ చేస్తూ మీరు చెప్పారు. తప్పుడు తప్పుడు తప్పుడు అని మాటిమాటికి మాట్లాడటం పద్ధతా? He has not been convicted in any case. ఆయన మీద ఏవో కొన్ని కేసులు ఉన్నాయన్న విషయం తెలుసు. నేను కూడా చాలా ఖచ్చితంగా చెప్పాను. I put a word. పొరపాటున కూడా ఈయనను రిమోట్‌లో ఏ ఒక్క విషయంలో ఇరుక్కోకూడదని చెప్పాను. Not only for him ఆయనకు సోకాల్డ్ పొలిటికల్ గా వ్యతిరేకంగా వున్న మరొక శాసన సభ్యుడితో మాట్లాడితే ఆయనను నేను అడగకుండా అటువంటిమాట ఇచ్చాడు.

ఒక ఎక్స్‌ట్రీమిస్ట్ సంబంధించిన చట్టం ఉంది. కనీసం రాజకీయాలకు సంబంధించిన వైషమ్యాలు అయినా లేకుండా ఉండాలన్న ఉద్దేశ్యంతో నేను ప్రత్యేకంగా ప్రయత్నం చేశాను. ప్రయత్నం చేశానని చెప్పాను. ఇప్పుడు అంటారు. నేను దగ్గర వుండి లెటర్‌కూడా తీసుకున్నాను. ఆ విషయం చెప్పాను. లెటర్ తీసుకుని 15రోజులు, కాదు దాదాపు 20 రోజులు అయింది. ఇంకా చూస్తున్నాను. అయినా ఇంకో వ్యూతీసుకుంటాను. వ్యూ తీసుకుంటాను అంటే ఇంకొక గంటలో ఆయనకు ఏమైనా జరిగితే ఎవరు బాధ్యులు? ఎందుకు మఃంం చేయవలసిన కార్యక్రమాలు చేయడం లేదు. వారం రోజుల క్రితం మిమ్మల్ని నేను ఏమడిగాను, మీరు నాకు ఏమి చెప్పారు? రెండు రోజుల టైము ఇవ్వండి ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు వెళ్లి తప్పకుండా ఇస్తాము అన్నారు. ఇప్పుడు రెండు రోజులు కాదు, వారం రోజులు అయింది. రెండు వారాల నుంచి మీ దృష్టికి తీసుకు వచ్చాను . ఒక వేళ ఆమె మాంగల్యం పోతే ఎలా? ఆవిడ గాజులు పగిలి పోతే ఎలా? దానికి జవాబు చెప్పండి? లేకపోతే మీరు ఏమీ కాదని రాసి ఇవ్వండి. మీరు అష్యూరెన్స్ ఇవ్వండి . కొండా మురళికి సెక్యూరిటీ ఇచ్చేట్లు లేదు, ఏమైనా జరిగితే నేను బాధ్యుడిని అని చెప్పండి.

శ్రీమతి కొండా సురేఖ ః- అధ్యక్షా, హోం మినిస్టర్ గారు మాట్లాడుతూ, మీరు మిస్ యూజ్ చేస్తున్నారు అని చెప్పారు. నేను ఒకటే అడుగుతున్నాను. వరంగల్ జిల్లా లిస్ట్ ఒకటి సభాముందు పెట్టాలని అడుగుతున్నాను. మీరు ఎంతమందికి గన్ మెన్‌ను ప్రొవైడ్ చేశారు? ఎంత మంది మిస్ యూజ్ చేయకుండా ఉన్నారు? టెండర్ల కాడికి వాళ్ల శాసన సభ్యులు ఎవరూ పోకుండా ఉంటున్నారా? నిన్న గాక మొన్న కూడా రింగ్ చేసి వచ్చారు. వాళ్లు గవర్నమెంటును లాస్ చేస్తున్నారు. మేము కాదు. మేము సెక్యూరిటీ మా సొంత డబ్బులతో పెట్టుకున్నాము. Wantedly కోర్టుకు అపీలు చేసి మళ్లీ కాన్సిల్ చేసిన ఉద్దేశ్యమేమిటో చెప్పండి, చెప్పరు. పోనీ రాసి ఇవ్వమనండి . రిటెన్‌లో మీ భ□ర్తకు గవర్నమెంటు బాధ్యత అని రాసి ఇవ్వండి . మే ఎము అడిగాము . పోనీ అదైనా చేయమనండి. వాళ్లకు ఏమవసరం? కోర్టుకు అపీలు చేసుకుని క్యాన్సిల్ చేసుకోవలసిన అవసరం ఏమిటి? అసలు అలా ఎందుకు చేయవలసి వచ్చింది? దీనిలో వాళ్లకు, వాళ్ల చుట్టాలకు పక్కాలకుచితమ్ముళ్లకు, తమ్ముళ్ల బావమరుదులకు, బావలకు, బావతమ్ముళ్లకు వరుసలు లేకుండా ఎవరికి పడితే వారికి, పార్టీతో సంబంధం లేకుండా గన్‌మెన్‌లను ఇచ్చారు. ఒక శాసనసభ్యురాలి కుటుంబానికి అడిగితే ఇవ్వకపోతే ఇది ఏమి గవర్నమెంట్? చెప్పమనండి, ఆయనకు ప్రాణభయం లేదని చెప్పమనండి. వాళ్లు ఆ మాట చెప్పలేరు. ఎందుకంటే నా భర్తకు ప్రాణ భయం వుంది. అది వాళ్లకు తెలుసు. ఈ మాట నిజం కరెక్ట్ . నా భర్తకు గన్‌మెన్ అయినా ఇస్తామని చెప్పండి . అదైనా చేయండి లేకపోతే తామే ఆయన ప్రాణం పోకుండా బాధ్యత వహిస్తామని అయినా చెప్పండి. అదైనా చేయండి లేకపోతే ఇదైనా చేయండి.

( పోడియం లోనికి  శ్రీమతి కె . సురేఖ, శ్రీమతి  జి. కుతూహలమ్మ, శ్రీమతి  సునీతా లక్ష్మా రెడ్డి వచ్చి అంతరాయం కలిగించారు. )

(అంతరాయం)

ఛైర్మన్ ః- అన్యాయం ఏమీలేదు. ఆమెకు సెక్యూరిటీ ఇచ్చారు. కావాలంటే ఇంకొక గన్ మెన్ ను అడిషనల్‌గా సెక్యూరిటీ ఇస్తారు. ఆమె దగ్గరే ఆయనను ఉండమనండి. ఆయన సెక్యూరిటీని పెట్టుకుని బజారు అంతా తిరుగుతాము అంటే ఎలా?

శ్రీ నోముల నర్సింహయ్య ః-అధ్యక్షా, నేను గౌరవ హోం మంత్రి గారికి ఒక అపీలుచేస్తున్నాను. ఎందుకంటే మీరు ఎలాగూ ఆయన ప్రాణాలకు అండర్ టేకింగ్ ఇవ్వలేరు. సార్ , మీరు పేమెంట్ మీద గన్‌మెన్ ఇచ్చేది కాదు. దయచేసి ఇప్పించండి. అలా ఇచ్చేందుకు మీరు ఫ్రెష్ అప్లికేషన్స్ పరిశీలించండానికి నోబార్.

ఇంకొక విషయం . అండర్ టేకింగ్ ఇస్తున్నారు కదా? ఆ విధంగా ఆయన ఎక్కడపడితే అక్కడకి పోతే మిమ్మల్ని యాక్షన్ తీసుకోవద్దు అన్నారా ? పేమెంట్ గన్‌మెన్ ఇవ్వడానికి ఏమిటి? అందువల్ల మీరు ఆయన ప్రాణానికి హామీ ఇవ్వలేరు. కనుక సెక్యూరిటీ ఇవ్వండి. అందుకు మీకు ఇబ్బంది ఏమీ లేదు. కోర్టులో ఉన్న విషయాలు కూడా మీకు ఏమీ అడ్డం కాదు. కాబట్టి దీనిని మీరు మరొక రకంగా మలచ వద్దని తెలియజేస్తున్నాను. రిక్వెస్ట్ చేస్తున్నాను.

శ్రీ కాగిత వెంకట రావు(మల్లేశ్వరం)ః- అధ్యక్షా,నేను ఇరిగేషన్ మంత్రి గారిని స్పెషల్ మెన్షన్‌లో నా నియోజక వర్గానికి చెందిన విషయమై పర్మిషను అడిగాను. అది తెలియజేస్తున్నాను. నా హక్కును కాపాడాలి. ఇంకా చాలామంది మాట్లాడ వలసిన వారు ఉన్నారు. నా నియోజక వర్గంలో చిన్న గొర్లపాలెం అనే విలేజ్ వుంది. దానికి రహదారి మార్గం లేదు. కమ్యూనికేషన్ లేని పరిస్థితి వుంది. గతంలో కూడా డ్రైన్స్‌వద్ద క్రాస్‌బండ్ వేయడానికి రూ. 40 లక్షలు ఎస్టిమేట్ వేయడం జరిగింది . టెండర్స్ కూడా కాల్ ఫర్ చేశారు. తరువాత టెండర్స్ రెయిజ్ చేస్తూ ఎస్టిమేషన్ తయారు చేశారు. ఇప్పటికి కూడా దానిని ఇంకా పంపించకుండా వున్నారు. ఈ విషయాన్ని గురించి మంత్రి గారికి గతంలో చెప్పడం జరిగింది. అప్పటి ఇరిగేషన్ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు గారు అక్కడకు వచ్చారు . రహదారి లేదని చూడటం జరిగింది.

( అంతరాయం )

ఛైర్మన్ ః- అది అయిపోనీయండి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ ః- నేను ఇంతకు ముందు కూడా చెప్పాను. ఇప్పుడు కూడా సింపతిటిక్‌గా ఒకసారి సిఎమ్ గారితో డిస్కస్‌చేస్తాను. మేము ఐజి సెక్యూరిటీస్‌ను పిలిపిస్తాను . పిలిపించి They have very strong objection. కావాలంటే పిలిపిస్తాను. మీరు కూడా 5 నిమిషాలు కూర్చుని వినండి. You are also responsible person.ఇంతకు ముందు కొన్ని కేసులలో ఉన్న గన్‌మెన్‌లు సస్పెండ్ అయ్యారు. వాళ్లు ముందు కొన్ని కేసులు చేసినందుకు They have to dismiss them. ఇవన్నీ జరుగుతున్నాయి. కాబట్టి వాళ్లు అంటారు. వీరి వెంబడి ఉన్నపుడు వాళ్లు తప్పుడు పనులు చేస్తే మేము వాళ్లను డిస్‌మిస్ చేయవలసి వస్తుంది. అలాంటివి వీళ్ల మీద 4, 5 కేసులు అయ్యాయి. ఒకటి , రెండు కాదు . వాళ్లు చాలా స్ట్రాంగ్ వ్యూస్ తీసుకుంటున్నారు. మీరందరూ అడుగుతున్నారని నేను ఖచ్చితంగా ఏదో విధంగా కన్విన్స్ చేస్తాను. నేను మాట్లాడుతాను సింపతిటిక్ వ్యూస్ తీసుకుంటానని చెబుతున్నాను. మీకు వేరే విషయంలో ఇంత పట్టింపులేదు. మాకు వేరే

విషయంలో పట్టింపు లేదు. మేము ఇప్పుడు కూడా ఇలా పట్టింపు పెట్టుకోలేదు. Because of his past history the department is taking a strong view and we are trying to convince them and we are telling them also. Tomorrow or day after tomorrow, if you want I will let you know. .ఇప్పుడు ఈ ఆంధ్ర దేశంలో 7 కోట్ల మంది ఉన్నారు. అందరికీ గన్‌మెన్‌లు ఇస్తున్నామా? మిగతా వాళ్లకు చాలామందికి ఇచ్చాము. మేము అప్పుడు ఇంత ఆర్గ్యుమెంట్ చేయలేదు. ఎవరి విషయంలో కూడా మీ పార్టీకి సంబంధించి చాలా మంది వద్ద గన్‌మెన్‌లు ఉన్నారు. మేము ఈ కేసులో కూడా నేను చాలా ఖచ్చితంగా అతనిని మందలించాను. వారికి కూడాచెప్పాను.గట్టిగా చెప్పండి మళ్లీ పొరపాట్లు చేయవద్దని చెప్పాను. I will call all of them to listen to their point of view మీరు సర్క్యులేట్ చేయండి. ఒకసారి మాట్లాడి దాని మీద వ్యూ తీసుకుందాము అంటున్నాను. కావాలంటే ఒక ఛాన్స్ ఇవ్వడానికి మేము ఏమి చేయాలన్నది ఆలోచన చేస్తాము. దాని మీద if you want we will sit. అక్కడ కూర్చుందాము. I have no objection.

( అంతరాయం )

ఛైర్మన్ :- (శ్రీమతి కె. సురేఖను ఉద్దేశించి) మీ వద్ద కూర్చోబెట్టుకోండి. మీకు సెక్యూరిటీ ఇవ్వాలి. అడిషినల్ సెక్యూరిటీ తీసుకోండి. ఆయనకు ఇవ్వలేదు. ఇచ్చిన చోట్ల కొన్ని సందర్భాలలో గన్‌మెన్‌లను సస్పెండు చేయవలసి వచ్చింది. అలా ఇచ్చిన వాళ్లంతా సస్పెండ్ అయితే వాళ్ల బ్రతుకులు ఏమికావాలి? మీకు ఎడిషినల్ సెక్యూరిటీ ఇస్తాము. మీ భర్తను మీ వద్ద ఉంచుకోండి. ఆయన సెక్యూరిటీని పెట్టుకుని ఎక్కడపడితే అక్కడ తిరుగుతారా? దాని మీద No. I cannot allow anybody to speak. ముందు మీరు కూర్చోండి.

( అంతరాయం )

శ్రీ కాగిల వెంకట రావు :- అధ్యక్షా, మా గొల్లపల్లిలో పూర్తిగా రహదారి మార్గం లేని విలేజ్. అక్కడ సైక్లోన్ ఎఫెక్ట్ అయినపుడు కూడా వారిని ఇబ్బంది పడి బయటకు తీసుకు రావడం జరుగుతోంది. అక్కడ ఇప్పటికే టెండర్స్ పిలవడం జరిగింది. అక్కడ ఎస్టిమేషన్ చేసి రెడీగా ఉంది. దానికి ఇరిగేషన్ మంత్రి గారు వెంటనే పిలిపించి రహదారి మార్గాన్ని ఏర్పాటు చేయడానికి నిర్ణయం తీసుకోవాలి. ఇది ఒక స్టార్ టివిలో చూపించే పరిస్థితి వుంది. చాలా బర్నింగ్ ఇష్యూ . అక్కడ సుమారు 10 వేల జనాభా ఉన్న పంచాయతీ. చినగొర్లపాలెం ఈ ఉప్పుటేరు వాటర్ అంతా సముద్రంలో కలవడానికి రెండు డ్రైన్స్ స్ట్రైట్ డ్రైన్, మరొక డ్రైన్ చేయడం జరిగింది . దీనివల్ల అది ఉండటంతో వేస్ట్ ల్యాండ్ మిగిలిపోయింది. ఎప్పటికప్పుడు మెయిన్టేన్ చేసుకోవలసిన పరిస్థితి వస్తున్నది . కాబట్టి వెంటనే టెండర్స్ పిలిపించి రివైజ్ చేసి కాల్ చేయాలని , పని చేపట్టడానికి అవకాశం కల్పించాలని ఇరిగేషన్ మంత్రి గారిని తమ ద్వారా కోరుతున్నాను.

ఛైర్మన్ :- మీకు ఇవ్వమని చెబుతున్నాను. కాదు అనడం లేదు.

మ.12.40

(అంతరాయం)

చైర్మన్: ఇట్లా స్టాల్ చేయడం మంచిది కాదు. మీకు ప్రొటక్షన్ ఇవ్వమంటున్నాము ( శ్రీమతి కె. సురేఖను ఉద్దేశించి) I am appealing to the Members. సురేఖగారు కావాలంటే అడిషనల్ సెక్యూరిటీ తీసుకోండి. మురళిగారిని తీసుకొచ్చి ఎంఎల్ఏ క్వార్టర్సులో ఉంచుకోండి. అంతే కాని , సెక్యూరిటీ ఇవ్వండి, ఆయన బజార్ల వెంబడే తిరుగుతామంటే ప్రొటక్షన్ ఎవరు ఇస్తారండి? అది ధర్మం కాదు, మీరు జాగ్రత్తగా ఆలోచించండి నేను చెబుతున్నాను. మీరు కావాలంటే 4గురు గన్‌మెన్‌లను సెక్యూరిటీగా తీసుకోండి . I will ask them to provide gunmen. కోర్టులో పిటిషన్ వేశారు, ఆ నిర్ణయం వచ్చే వరకు ఆగండి (శ్రీమతి కె.సురేఖను ఉద్దేశించి) ఆయన్ను ఇక్కడే ఉంచండి ఊరికి తీసుకొని వెళ్లి అక్కడ వదిలివేస్తే , ఆయన ప్రాణాలు కాపాడడానికి 4గురు గన్‌మెన్‌లు సరిపోతారా? మీరు అనుకుంటున్నారు, కాదు అమ్మా కాదు.

(అంతరాయం)

సపరేట్‌గా గన్‌మెన్‌లు ప్రొవైడ్‌చేసే వరకు ఆయనకు ప్రొటక్షన్ ఇవ్వండి, అడిషనల్ గన్‌మెన్‌లు మీరు తీసుకోండి. How long do you prolong the issue? Please resume your seats.

(కాంగ్రెస్ మహిళా శాసనసభ్యులు పోడియం వదలి తమ, తమ స్థానాలలో ఆసీనులు అయినారు)

Dr. Y.S. RAJASEKHARA REDDY: The Constitution basically provides right to live. అధ్యక్షా, సామాన్య ప్రజలయొక్క రక్షణ సంగతి దేవుడు ఎరుగు గాని కనీసం ఈ హౌస్‌లో ఒక గౌరవ శాసన సభ్యురాలు తన మాంగల్యాన్ని కాపాడమని అడుగుతుంది. దయచేసి ఇంకా ఏమి పట్టించుకోవద్దు. ఆ మాంగల్యాన్ని కాపాడే బాధ్యత ప్రభుత్వానిది.

(అంతరాయం)

ఆయనకు సంబంధించి, ఒకవేళ రెమోటిస్‌గా తనకు కాని తనకు సంబంధించిన వాళ్లకుకాని మరొకరు కాని ఒక్క రిమోటిస్‌గా పొరపాటును కూడా ఏ ఒక్క చోటు అటువంటి దాదాపులకు పోవద్దు అని చాలా ఖచ్చితంగా చెప్పడం జరిగింది. ఇంతకుముందు ఆయన పైన కేసులు ఉన్నా కూడా, నాకు తెలుసు ఆ కేసులో సంబంధం లేకపోయినా , అతను నేరస్థుడా ? కాదా ? అనే విషయాన్ని కోర్టులు చెబుతాయి ఐ జ్పిర్ఫి జ్టొ జఊజ్పొట్ట ఛ్ొఙజఙీఛ్ఛీఛ్ఛి. ఇప్పటికి అయితే ప్రభుత్వంపైన కనీస బాధ్యత వుంది. అతనికి తప్పనిసరిగా ప్రొటక్షన్ ఇవ్వాలి, ప్రొటక్షన్ ఇవ్వండి , ప్రభుత్వానికి అతని వల్ల తప్పు జరుగుతే ప్రొటక్షన్ విత్‌డ్రా చేసుకోండి అంతే కాని వారికి ఆన్ పేమెంటు మీద ఇస్తున్న ప్రొటక్షను ఒక ఎక్స్యూజు స్టేటుమెంటుకు సంబంధించి ఒక తప్పుడు కేసువల్ల విత్‌డ్రా చేయడం జరిగింది తప్పా మరొకటి కాదు. ఆ తప్పుడు కేసులో కనీసం వెప్పన్ రికవరీ కూడా జరగలేదు. అటువంటి పరిస్థితుల్లో అతనికి ఉన్న సెక్యూరిటి విత్‌డ్రా చేయడం తప్పు . మీరు వెంటనే అతనికి ఉన్న సెక్యూరిటిని మళ్లీ రిఇన్‌స్టేట్ చేయండి. అతని వల్ల ఏదన్నా తప్పు జరిగిందని రుజువు అయితే తప్పనిసరిగా తీసివేయండి. నేను కాదనడం లేదు. రుజువులు కాకుండా ఏమి కాకుండా సభాసమయాన్ని వృధాగా వేస్టు చేయడం తప్పు . ఒక గౌరవ శాసన సభ్యురాలు తన మాంగల్యాన్ని కాపాడమంటే కాపాడలేమని ప్రభుత్వం అనడం భావ్యం కాదు, అది, ఈ హౌస్‌లో ఇప్పటికైనా కూడా అతనికి అనవసరంగా ప్రొటక్షన్ ఇవ్వమని మేము అనడం లేదు. ప్రభుత్వం అతనికి ఏ విధమైన త్రెట్ లేదని , ప్రాణానికి ఏ విధమైన భయం లేదని గ్యారెంటీ అని చెప్పి వారు అంటారా సెక్యూరిటి ఇవ్వవద్దు అండీ లేదా సెక్యూరిటి ఇవ్వండి, దయచేసి ఇది కాని, అది కాని ఏదో ఒకటి చెప్పండి.

SRI T. DEVENDER GOUD: I do not want to waste the time of the House. అసలు ఇంతకుముందే చెప్పినట్టు 4గురు సభ్యులను స్పీకర్‌గారి చాంబర్సుకు రమ్మనమనండి , మా ఐ.జి. ఇంటల్‌జెన్సు ఇక్కడే ఉన్నారు. ఒక 5 నిముషాలు వారి మాటలు విన్న తరువాత ఆ నల్గురు మెంబర్సు ఫర్వాలేదు అంటే Still, after listening the Officers' view point and still if you want gunmen నేను ప్రొవైడ్ చేస్తాను. మీరు ఈజీగా చెప్పివేస్తున్నారు. ఇప్పుడు ఎక్కడ ఉన్నాడో ఏపనిలో ఉన్నాడో అధికారులు సమాచారం ఇస్తున్నారు. వాళ్లను స్పీకర్‌గారికి చాంబర్సుకు రమ్మనమనండి, You come and listen as to what are the cases. Inspite of all, if you want gunmen to be given, మా ఆఫీసర్సును అక్కడకు రమ్మంటాను , రెండు నిముషాలు వినండి, అది విన్న తరువాత కూడా లేదు ఖచ్చితంగా మీరు ఎట్టి పరిస్థితిలోను ఇవ్వాలని మీరు అంటే అప్పుడు తప్పనిసరిగా దాని మీద సింపతిటిక్ వ్యూలో తీసుకొంటాము.

మ.12.50

శ్రీ టి. వెంకటేశ్వరరావు: అధ్యక్షా, మా నియోజకవర్గంలోని గిరిజనులు తమ సమస్యలను ఈ సభద్వారా తీర్చమని మాకు ఓట్లు వేసి పంపారు. శాసనసభ్యులు సభా సమయాన్ని సక్రమంగా వినియోగించుకుని వారి సమస్యల పరిష్కారంపై దృష్టి సారించి వారికి న్యాయంచేయవలసిన అవసరం ఉన్నది. మా ఖమ్మం జిల్లా గిరిజన ప్రాంతం. కొండల్లో కోనల్లో, పాపికొండల్లో బూర్గంపహాడ్ నియోజకవర్గం ఉన్నది. అక్కడ ఉన్నటువంటి వారందరూ గిరిజనులే. మణుగూరు మా నియోజకవర్గంలోనే ఉన్నది. మాకు ఉన్న అతి పెద్ద పట్టణం అది. మణుగూరులో తీవ్ర మైన మంచినీటి ఇబ్బంది ఉన్నది. అదేవిధంగా పినపాక మండలంలో ఉన్న ఇ.బయ్యారం గ్రామంలో 15,000 నుండి 20,000 మంది ప్రజలు ఉన్నారు. రాబోయేది ఎండాకాలం. మంచినీటి కొరత తీవ్రంగా ఉంది. ఈ రెండుచోట్ల మంచినీటి సౌకర్యం కల్పించాలని మంత్రివర్యులను కోరుతున్నాను. గతంలో ఈ అంశాన్ని ప్రభుత్వం దృ ష్టికి తీసుకువచ్చినప్పుడు మణుగూరులో రాజీవ్ టెక్నాలజి మిషన్‌ద్వారా సర్వే జరపటం జరిగింది. సుమారు రూ.6 కోట్లు ఖర్చవుతుందని అన్నారు. దీనిని పైలెట్ ప్రాజెక్ట్ క్రింద కాకుండా ప్రభుత్వం స్పెషల్‌గా ఈ స్కీమ్‌ను టేకప్ చేసి మణుగూరు ప్రజానీకానికి మంచినీటి సౌకర్యం కల్పించేట్లు చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు నా హృదయపూర్వక ధన్యవాదాలు.

శ్రీమతి జె. లక్ష్మీపద్మావతి(పర్చూరు): ఈ సబ్జక్ట్ మేజర్ ఇరిగేషన్ మంత్రిగారికి సంబంధించినది. పర్చూరు నియోజకవర్గంలోని భూములు నాగార్జునసాగర్ కుడికాల్వ క్రిందకు వస్తాయి. చివరి భూములకు ఇప్పటివరకు సరిగా నీరు అందటంలేదు. మార్చ్ నెలాఖరుకల్లా నీరు ఆపేస్తామని అంటున్నారు. ఆ ప్రాంతంలో నాగార్జునసాగర్‌నుండి వచ్చే నీటిద్వారానే మంచినీటి చెరువులను నింపుకుంటారు. కనుక ఏప్రెల్ నెలాఖరువరకు కుడికాల్వకు, అద్దంకి బ్రాంచ్ కెనాల్‌కు నీరు ఇప్పించవలసినదిగా మేజర్ ఇరిగేషన్ మినిస్టర్‌గారిని రిక్వెస్ట్ చేస్తున్నాను.

డా. పి.వి. రత్నయ్య(సూళ్లూరుపేట): నెల్లూరు జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గంలోని పులికాట్ సరస్సు దేశంలోనే రెండవ అతిపెద్ద సరస్సు. దాదాపు 50,000 మంది మత్స్యకారులు అక్కడ ఫిషింగ్ చేసుకుంటు జీవిస్తున్నారు. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ మత్స్యకారులు తరచుగా గొడవలుపడుతూ ప్రాణాలు కోల్పోయే పరిస్థితి కూడా వచ్చింది. కనుక తమిళనాడు

గవర్నమెంట్‌తో మాట్లాడి పులికాట్ లేక్‌ను ఫ్రీ జోన్‌గా ప్రకటించాలని కోరుతున్నాను. పులికాట్ ముఖద్వారం పూడిపోతుంది. కనుక దీనికి dredging చేయించి 50,000 మందికి జీవనోపాధి కల్పించవలసినదిగా కోరుతున్నాను. తెలుగుగంగ ఏడవ బ్రాంచ్ కెనాల్ దాదాపు పూర్తికావలసి వచ్చింది. ఇంకొక 7 కిలోమీటర్లు పూర్తిచేస్తే 16 మండలాలకు నీరందుతుంది. సూళ్ళూరుపేట నియోజకవర్గమే కాకుండా సత్యవేడు నియోజకవర్గం మరియు గూడూరు నియోజకవర్గంలోని కొంత భాగంలలోని భూమి సస్యశ్యామలం అవుతుంది. అక్కడి రైతులందరూ పంటలు పండించుకోవచ్చు. ఏడవ బ్రాంచ్ కెనాల్ ఈ ఫైనాన్షియల్ ఇయర్‌లోనే తప్పనిసరిగా పూర్తిచేయించాలని కోరుతున్నాను. సూళ్ళూరుపేటవద్ద షార్ సెంటర్ ఉన్నది. సూళ్ళూరుపేట టౌన్‌కు, షార్ సెంటర్‌కు నీటి వసతి లేక దాహంతో ప్రజలు చనిపోతున్నారు. ఎదురుబొట్లువద్ద సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. యానాది, ఎరుకలలో ఇప్పటివరకు బాహ్య ప్రపంచాన్ని చూడని ప్రజానీకం ఉన్నారు. నేను ఎమ్.ఎల్.ఎ.గా అయినప్పటినుండి యానాదివారి వీధులకు రోడ్లు వేయించాలని చెబుతూవచ్చాను. బాహ్య ప్రపంచాన్ని చూడని ప్రజానీకానికి రోడ్లు వేసి ప్రపంచాన్ని చూపించే అవకాశం కల్పించాలని కోరుతూ ఈ అవకాశం ఇచ్చిన తమకు ధన్యవాదాలు తెలియచేస్తూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ కె. సత్యనారాయణ(సంగారెడ్డి): మీద్వారా పరిశ్రమలశాఖామంత్రిగారిని కోరుతున్నాను. సంగారెడ్డి కాన్‌స్టిట్యుయెన్సీ కాలుష్యంతో అనేకవిధాలుగా సతమతమవుతున్నది. ఈ పరిస్థితుల్లో కాలుష్యాన్ని అరికట్టడానికి అనేక ఉద్యమాలు జరుగుతున్నా ఇంకా ఆల్‌కబీర్ అనే పశువధశాల, అల్లానా అనే పశువధశాలలను ఇంకా నడుపుతున్నారు. కాలుష్యంవల్ల పంటలు ఎండిపోయి రైతాంగం అనేకరకాలుగా ఇబ్బందులుపడుతున్నారు. పాలశీతలీకరణ కేంద్రాలు ఏర్పాటుచేసి ఉపాధి కల్పించేటువంటి కార్యక్రమాలు తీసుకోకుండా పశువధశాలలను డెవలప్‌చేయటం చాలా అన్యాయం. ఏ రకమైన ఉపాధి అవకాశాలు లేని సంగారెడ్డిలో అనేక విజ్ఞప్తులు మీకు వస్తున్నాయి. వాటిని పరిశీలించి వాటిపై చర్యలు తీసుకుని ఆ ప్రాంత అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని మీ ద్వారా మంత్రులను కోరుతున్నాను. రోడ్లు అనేకం అధ్వాన్నావస్థలో ఉన్నాయి. వాటిని బాగుచేయించటానికి నిధులు ఇవ్వాలని ఆర్ అండ్ బి మినిస్టర్‌గారిని కోరుతున్నాను.

శ్రీ వై. రాజారాంచందర్(కైకలూరు): ఇది భారీ ఇరిగేషన్ శాఖామాత్యులకు సంబంధించినది. కైకలూరు మండలంలో పులవాడ డ్రైన్ త్రవ్వటానికి నవంబర్‌లో తీర్మానం చేశారు. ఎస్టిమేషన్ వేశామని చెబుతున్నారు. అయినప్పటికీ ఇప్పటివరకు గవర్నమెంట్ శాంక్షన్స్ ఇవ్వలేదని చెబుతున్నారు. టెండర్స్ పిలవలేదు. తప్పనిసరిగా వెంటనే చర్యలు తీసుకుని త్రవ్వించాలని కోరుతున్నాను. కొల్లేరును కూడా త్రవ్వుతున్నారు. దీనికి సంబంధించి ఫారెస్ట్ మినిస్టర్‌గారు ఆలోచించి తగు కార్యక్రమం తీసుకోవాలని కోరుతున్నాము. కొల్లేరు బ్రిడ్జ్‌కు గత 10 సంవత్సరాల క్రితం శంఖుస్థాపన చేశారు. ఇప్పటికైనా దానిని పూర్తిచేయవలసినదిగా ఆర్ అండ్ బి మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. అచ్చంనాయుడు(హరిశ్చంద్రాపురం): అధ్యక్షా, ఇది ట్రైబల్ వెల్ఫేర్ మినిస్టర్‌గారికి సంబంధించినది. 1998వ సంవత్సరంలో నా నియోజకవర్గంలోని పాతపట్నం మండలంలో గిరిజన ఆశ్రమ పాఠశాల ఒకటి మంజూరుచేసి ప్రారంభించారు. కాని ఇప్పటివరకు అక్కడ ఎటువంటి భవన సముదాయంగాని, ఉపాధ్యాయులుగాని లేకపోవటంవల్ల ఆ ప్రాంతాల్లో ఉన్న గిరిజనులు ఇబ్బందులుపడుతున్నారు. పి.ఓ., ఐ.టి.డి.ఎ. రూ.45 లక్షలు భవనాలకు అవసరమౌతుందని ప్రభుత్వానికి ఒక ప్రతిపాదన పంపించటం జరిగింది. వీలైనంత తొందరలో అక్కడ భవనాలు మంజూరుచేసి కావలసిన ఉపాధ్యాయులను ఇవ్వాలని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

మ.1.00

శ్రీ జి.రామకృష్ణా రెడ్డి(పెద్దపల్లి): అధ్యక్షా, నేను ప్రస్తావించే అంశం పంచాయతిరాజ్ శాఖ మంత్రి గారికి సంబంధించింది. పనికి ఆహారం పథకం క్రింద 71 రూపాయలు పర్ మ్యాన్ డే ప్రకారం చెల్లించే ఒక పద్ధతి వుంది. కాని పది కిలోల బియ్యం మాత్రమే చెల్లిండం వల్ల కూలికి దాదాపు రు.56.50 పైసలు మాత్రమే చెల్లించినట్లవుతుంది. దాని వల్ల పది వేల రూపాయల పని చేస్తే ప్రస్తుత ఎస్ ఎస్ ఆర్ ప్రకారం 141 పనిదినాలు మాత్రమే వస్తున్నాయి. అదే పది వేల రూపాయల పనికి మనిషికి పది కిలోల బియ్యం చొప్పున చెల్లిస్తే 176 పనిదినాలు వస్తున్నాయి. అంటే దాదాపు 35 పనిదినాలు వాళ్లు నష్టపోతున్నారు. దీనివల్ల పని చేస్తున్న కూలీకి రోజుకు పది కిలోలకు బదులుగా ఏడున్నర కిలోల బియ్యం మాత్రమే అందుతున్నాయి. ఈ తేడాల వల్ల విజలెన్స్ డిపార్ట్‌మెంట్ వారు మా కరీంనగర్ జిల్లాలో కోటి రూపాయల మేరకు అవినీతి జరిగిందని తప్పు పట్టడం జరిగింది. కాబట్టి ఇటువంటి వ్యత్యాసాల వల్ల కూలీలకు నష్టం జరక్కుండా ఉండడం కోసం ఈ పనికి ఆహారం పథకం క్రింద వాళ్లకు రోజు రోజుకు లేదా వారానికి ఒకసారైనా చెల్లింపు జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిన అవసరముందని నేను కోరుతున్నాను. ఎస్ ఎస్ ఆర్ ప్రకారం పన్నెండు కిలోల బియ్యం ఒక కూలీకి రావలసి వుంది. కాని పది కిలోలు మాత్రమే ఇవ్వడం జరుగుతున్నది. అందులో కూడా ఏడున్నర కిలోలు మాత్రమే కూలీకి అందుతున్నది. ఇటువంటి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం కాకుండా ఉండడం కోసం ఈ వ్యత్యాసాన్ని సవరించవలసిన అవసరముందని మంత్రి గారిని కోరుతూ ఈ విషయంలో వెంటనే తగిన ఆదేశాలివ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి. ప్రసాద రావు(నర్సన్నపేట): అధ్యక్షా, నేను ప్రస్తావించే అంశం గౌరవ మత్స్యశాఖామాత్యులకు సంబంధించింది. మన రాష్ట్రంలో సుదీర్ఘమైన తీర ప్రాంతముంది. కొన్ని వందల సంవత్సరాలుగా ఆ తీర ప్రాంతాలలో నివసిస్తున్న సాంప్రదాయికమైన మత్స్యకార్మికులు నాటుపడవల ద్వారా ఫిషింగ్ చేస్తూ జీవనోపాధి పొందుతున్నారు. నేడు మెకనైజ్డ్ బోట్లు వచ్చి ఆ వృత్తి కాస్తా పెద్దవాళ్ల చేతుల్లోకి వెళ్లిపోయి వారి జీవనోపాధికి గండిపడింది. మన రాష్ట్రంలో సుమారు 50 వేల మంది మత్స్య కార్మికులు ప్రతి సంవత్సరం మే నెల నుండి సెప్టెంబర్ వరకు ఇక్కడ జీవనోపాధికరవై ఇతర రాష్ట్రాలకు వెళ్లి అక్కడ సముద్రాలలో మెకనైజ్డ్ బోట్లలోనూ జట్టీలలోనూ పనిచేయడానికి వలస వెళుతుంటారు. ఆ సందర్భాలలో వాళ్లు సముద్రంలో జరిగే ప్రమాదాలలో కాని తుఫానులలో చిక్కుకుని కాని మరణించిడం కూడా జరుగుతుంటుంది. అలాంటివారి సంఖ్య గణనీయంగా ఉంటుంది. మేము ఇటీవల శ్రీకాకుళం జిల్లాలోని మత్స్యకార్మికుల స్థితిగతులను విచారించడానికి వెళ్లినప్పుడు వారు ఎంతో ఆవేదనతో తమబాధలను చెప్పుకోవడం జరిగింది. 1995 నుండి 2000 వరకు శ్రీకాకుళం జిల్లాలోని పొలాకి, గార, శ్రీకాకుళం, రణస్థలం, ఎచ్చర్ల ప్రాంతాలకు సంబంధించిన మత్స్యకార్మికులు 42 మంది గుజరాత్ ప్రాంతాలకు సముద్రంలో చేపల వేట కోసం వెళ్లిన వారు చనిపోవడం జరిగిందని తెలిసి మా మనసు కలచివేసింది. ఈ విషయం పేపర్లలో కూడాప్రముఖంగా వచ్చినప్పటికీ మృతుల కుటుంబాలను ఆదుకోవడంలో ప్రభుత్వం నుండి స్పందన కరవైందని వారు చెప్పడం జరిగింది. ఈ విషయంలో ఆయా కుటుంబాలకు చెందిన కొందరు మానవ హక్కుల కమీషన్ దృష్టికి కూడా విజ్ఞాపన చేయడం జరిగిన తరువాత మాత్రమే ప్రభుత్వం స్పందించినప్పటికీ ఏదో కొద్దిపాటి సహాయం మాత్రమే అందించడం జరిగిందని వారు చెప్పడం జరిగింది. కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వం మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ స్కీమ్ క్రింద వారిని ఆదుకోవాలని,ఒకవేళ అందులో గ్రూప్ ఇన్సూరెన్స్ పరిధి క్రిందకు రాని వారికి కనీసం ఆపద్బంధు పథకం క్రిందనైనా ఆదుకోవాలని కోరుతున్నాను.ప్రభుత్వం అనేక రకాల పథకాల ద్వారా అనేక మందిని పైకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నది కాబట్టి లక్షలాదిగా గల ఈ మత్స్యకారుల కటుంబాలకు సంబంధించి చనిపోయిన మత్స్యకారుల జాబితాను మరియు వారి మరణధృవపత్రాలను గుజరాత్ ప్రభుత్వం నుండి తెప్పించుకొని అగమ్య గోచరంగా వున్న ఆ మత్స్యకారుల కటుంబాల వారిని ఆదుకోవలసిన అవసరముందని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ సందర్భంగా వారి జీవితాలకు మరియు వారి జీవన పోరాటానికి సంబంధించి వార్తా పత్రికలలో వచ్చిన పేపర్ కటింగ్స్ ''వలసలు–అలలపై హామీ లేని జీవితాలు'' ''మత్స్యకారుల దీనగాథకు చలించని జిల్లా యంత్రాంగం '' ''వలస కుటుంబాలను ఆదుకోని అపద్బంధు పథకం'' ''బ్రతుకు భారం –భవిష్యత్తు శూన్యం'' లాంటి వార్తా కథనాలకు సంబంధించిన పేపర్

కటింగులను తమరికి పంపిస్తున్నాను. కాబట్టి మంత్రి గారు వెంటనే ఆ మృతుల కుటుంబాలను ఆదుకోడానికి ఎక్స్ గ్రేషియా చెల్లింపుకు, గ్రూప్ ఇన్సూరెన్స్ చెల్లింపుకు చర్యలు తీసుకోవలసిందిగా తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

డా. జి. కుతూహలమ్మ(వేపంజేరి): అధ్యక్షా, నేను చెప్పే అంశం దేశానికి సంబంధించిన సమస్య అనాదిగా అణగారిన వర్గాలుగా చెప్పబడుతున్న ఎస్సీ, ఎస్టీలు ప్రభుత్వోద్యోగులుగా వున్నవారికి ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించే అంశం గురించి 28.11.2001 నాడు లోక్‌సభలో ఏకగ్రీవంగా అప్పటి లోక్‌సభ స్పీకర్ స్వర్గీయ జి.ఎమ్.సి.బాలయోగి గారి ఆధ్వర్యంలో బిల్లు పాస్ అయ్యింది. రాజ్యాంగంలోని 92, 85, 16-4ఎ అనే ఆర్టికల్స్‌కు సవరణలు చేసి బిల్లును పాస్ చేసిన అనంతరం 15.1.2002 నాడు భారత రాష్ట్రపతి ఆమోదముద్రతో జి.ఓ.కూడా జారీ చేయడం జరిగింది. అయితే మన రాష్ట్రానికి సంబంధించి స్వర్గీయ దామోదరం సంజీవయ్య గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 1962వ సంవత్సరం జూన్ నెలలో దీనికి సంబంధించిన ఆదేశాలివ్వడం జరిగింది. అయితే వారి మరణానంతరం ఆ ఉత్తర్వులను నిలుపుదల చేయడం జరిగింది. అప్పటి నుండి ఈ అంశానికి సంబంధించి పోరాటం సాగుతూనే ఉంది. ఈ బిల్ లోక్ సభలో యునానిమస్‌గా పాస్ అయింది. దానికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు కూడా పంపించడం జరిగింది. ప్రతిదానికి ప్రక్కన ఉన్న కర్నాటక రాష్ట్రాన్ని ఉదాహరణగా తీసుకొనే ముఖ్యమంత్రి గారు, కర్నాటకలో అమలు చేస్తున్న ఈ ఉత్తర్వులను మన రాష్ట్రములో కూడా అమలు చేయడానికి చ ర్యలు తీసుకోవాల్సినదిగా కోరుతున్నాను. దీనికి సంబంధించిన ఉత్తర్వులను17.6.1995 నుండి రెట్రాస్పెక్టీవ్ ఎఫెక్ట్‌తో వర్తించే విధంగా ప్రభుత్వం జి.ఓ. తయారు చేసి ఎస్.సి. ఎస్.టి. ఉద్యోగులకు ప్రమోషన్స్‌లో రిజర్వేషన్స్ కల్పించేలా చర్యలు తీసుకొని మన స్వర్గీయ లోక్‌సభ స్పీకర్ బాలయోగి గారి ఆత్మకు శాంతి చేకూర్చే విధంగా, వీలైతే ఈ శాసనసభ సమావేశాల్లోనే చట్టం తీసుకురావడానికి చ ర్యలు చేపట్టాలని, లేదా, కనీసం రాబోయే ఏప్రియల్ 14వ తేదీన అంబేద్కర్ జయంతి నాటికైనా వ ర్తించే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

మ 1.10

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి: అధ్యక్షా, ఇది హైయర్ ఎడ్యుకేషన్ శాఖా మంత్రిగారికి సంబంధించిన విషయం . వెంకటగిరి పట్టణంలో గవర్నమెంటుచే తీసుకోబడిన విశ్వోదయ కాలేజీలో పని చేసే టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ ఉద్యోగుల సమస్య ఇది. వెంకటగిరి పట్టణంలో ప్రైవేటు కళాశాలగా వున్న విశ్వోదయ కాలేజీని ప్రభుత్వం జీ.ఓ సెం .866(ఎడ్యుకేషన్ శాఖ) తేది 20.8.1977 ను జారీ చేస్తూ తమ నిర్వహణలోకి తీసుకోవడం జరిగింది. ప్రభుత్వం వాస్తవంగా 26.11.1977 నుంచి ఈ కాలేజీ నిర్వహణ బాధ్యతను చేపట్టింది. క్రింద తెలుపబడిన అన్‌ఎయిడెడ్ ఉద్యోగులను 1978-79 సంవత్సరం వరకు కొనసాగిస్తూ, ఆ ఉద్యోగులకు జీతభత్యాలను చెల్లించేందుకు 5.5.78 తేదీ గల జీ.ఓ సెం . 641 లో ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. అప్పటి పోస్టులు లెక్చరర్స్-6, జూనియర్ లెక్చరర్స్-2, అసిస్టెంట్ లైబ్రేరియన్-1, లైబ్రరీ బాయ్-1 . ఆవిధంగా 1978-79 సంవత్సరానికి అనుమతి పొందిన ఈ అన్‌ఎయిడెడ్ పోస్టులు ప్రతి సంవత్సరం అనగా 11.2.2002 వరకు అదే విధమైన అనుమతితో కొనసాగడం జరిగింది. ఇలా వుండగా, అకస్మాత్తుగా 12.2.2002 నాడు ప్రభుత్వం ఒక మెమో ఇవ్వడం జరిగింది. పైన చెప్పబడిన అన్‌ఎయిడెడ్ ఉద్యోగాలలో పని చేసే వాళ్లను గవర్నమెంటు సర్వీసులో విలీనం చేసుకోవడానికి సాధ్యం కానందువల్ల వారికి జీతభత్యాలు వెంటనే నిలుపు జేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇది ఎంత అన్యాయంగా వుందో చూడండి. 25 సంవత్సరాలుగా అన్‌ఎయిడెడ్ ఉద్యోగాలలో పని చేస్తూ, ప్రభుత్వం నుంచే జీతభత్యాలు పొందుతున్న ఉద్యోగులు ఆకస్మికంగా, ఏ తప్పిదం లేకుండానే, వారు ఈరోజు నిరుద్యోగులై బాధ పడుతున్నారు. ఈ అన్‌ఎయిడెడ్ ఉద్యోగాలలో ఎన్నో సంవత్సరాలుగా పని చేస్తున్న వారు ప్రభుత్వం నుంచి జీతభత్యాలు పొందడమే గాకుండా, అన్ని విధాల ఇతర ప్రభుత్వ ఉద్యోగుల వలె గవర్నమెంటు రూల్స్‌కు బద్ధులై పని చేస్తున్నారు. వీరు కూడా అందరి వలె బదిలీలకు కూడా కట్టుబడ్డారు. నిజానికి 25 సంవత్సరాలుగా ప్రభుత్వ ఉద్యోగుల వలె పని చేశారు. ఇతర ప్రభుత్వ ఉద్యోగుల వలె తమకు కూడా సాధారణ పదవీ విరమణ వుంటుందని వారు భావించారు. అటువంటి ఉద్యోగులను ప్రభుత్వ సర్వీసులోకి విలీనం చేయడం సాధ్యం కాదని చెప్పడం వల్ల

అది వారికి గొడ్డలి పెట్టుగా వుంది. వీరిలో కొందరు త్వరలో రిటైర్ అయ్యే వాళ్లు కూడా వున్నారు. కాబట్టి ఈ మెమోను ఉపసంహరించుకోవాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. మోహన్‌రావు(పాతపట్నం): అధ్యక్షా, ఇది మైనర్ ఇరిగేషన్ శాఖా మంత్రి కె.ఇ. ప్రభాకర్ గారికి సంబంధించిన విషయం . ఎత్తి పోతల పథకాల గురించి నేను చెబుతున్నాను. శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గంలో పెద్ద పద్మాపురం, పాత పట్నం, రుకడ లలో ఎత్తిపోతల పథకాలను ప్రారంభించారు. అయితే ప్రారంభించిన నాటి నుండి ఈరోజు వరకు ఒక చుక్క నీరు కూడా రైతులకు అందే పరిస్థితి లేదు. రైతులేమో కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులో డబ్బులు వాడి మూడవ వంతు షేర్ కట్టారు. ఆ డబ్బుల గురించి ఈరోజు రైతుల మీద కేసులు బనాయించడం జరుగుతోంది. రైతులు నానా ఇబ్బందుకు గురవుతున్నారు కాబట్టి వెంటనే ప్రభుత్వం చొరవ తీసుకుని, ఈ ఎత్తిపోతల పథకాలు సజావుగా నడవడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. విజయరామారెడ్డి(ఉదయగిరి): అధ్యక్షా, నెల్లూరు జిల్లాలో గల ఉదయగిరి నియోజకవర్గం చాలా వెనుకబడిన ప్రాంతం . నెల్లూరు జిల్లాలో వుండే 11 నియోజకవర్గాలలో రమారమి పది నౌాజకవర్గాలకు సోమశిల నీరు వస్తుంది ఒక్క ఉదయగిరి తప్ప . అక్కడ ఎలాంటి చిన్న, మధ్య తరహా సాగునీటి స్కీములు లేవు. ఆ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేకంగా మైనర్ ఇరిగేషన్ స్కీములు చేపట్టవలసిన అవసరం చాలా వుంది. ఎన్నో ఏళ్లుగా రమారమి పది, పదిహేను సంవత్సరాల నుంచి స్కీములన్నీ ఇన్వెస్టిగేషన్ చేయబడి, గవర్నమెంటు నుంచి ఫండ్స్ లేక మంజూరుకు నోచుకోలేదు. వాటిల్లో ప్రధానంగా కేతంరిజర్వాయర్, జంగపల్లి స్కీము, చేపలపారు చెరవు, మోటుబండి చెరువు, ముద్రాసి చెరువు, ఇవన్నీ కూడా మైనర్ ఇరిగేషన్ క్రింద వున్నాయి. వెలిగొండ ప్రాజెక్టులో శివరామ్‌సాగర్ అంతర్భాగంగా వుండే పరిస్థితి వుంది. ....................................

శ్రీ డి. ఉమామహేశ్వరరావు(నందిగామ): అధ్యక్షా, నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాలు క్రింద వుండే ఖమ్మం, కృష్ణా జిల్లాల రైతాంగం యొక్క త్రాగునీరు, సాగునీరు అవసరాల కోసం సాగర్ జలాలను ఏప్రిల్ 15 వరకు విడుదల చేయాలని మేజర్ ఇరిగేషన్ మంత్రి కడియం శ్రీహరిగారిని కోరుతున్నాను. పొగాకు వేలం కేంద్రాలు తెరచి నెల రోజులైనా వ్యాపారస్తులు పొగాకును కొనడానికి ముందుకు రాకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి ఈవిషయానికి సంబంధించి ముఖ్యమంత్రి గారి సమక్షంలో వ్యాపారస్తులు, ఎక్స్‌పోర్టర్స్‌తో ఒక సమావేశం ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. అదే విధంగా అయిదు లక్షల క్వింటాళ్ల ప్రత్తి రైతాంగం దగ్గర మిగిలిపోయింది. అందువల్ల మార్కెట్ యార్డులలో మార్క్‌ఫెడ్, సిసిఐ ల ద్వారా ఈ పత్తిని కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

కుమారి అరుణ తార(జుక్కల్): అధ్యక్షా, నేను అడుగబోతున్నది పంచాయితీరాజ్ శాఖా మంత్రికి సంబంధించినది. ఇది ఇంటర్ డిస్ట్రిక్ట్ బ్రిడ్జి . ఇది 20, 25 సంవత్సరాల నుంచి ప్రపోజల్లో వుంది. అయితే గత సంవత్సరంలో దీనికి రూ.8కోట్లు మంజూరు చేయడం జరిగింది. ఇది ఆర్ అండ్ బి శాఖలో వుండేది. మొన్న ఫిబ్రవరి 26 న బిఓటి క్రింద టెండర్స్‌ను కాల్ ఫర్ చేయడం జరిగింది. దీన్ని ఆర్ అండ్ బి నుంచి పంచాయితీ రాజ్‌కు ఛేంజ్ చేయడం జరిగింది. ఈబ్రిడ్జిను మాడనిప్పల్ – కల్లూరు మధ్యన కన్‌స్ట్రక్ట్ చేసినట్లయితే మా నియోజకవర్గం మంచిగా డెవలప్ అయ్యే అవకాశం వుంటుంది. వేరే దగ్గర నిర్మిస్తే ఉపయోగకరంగా వుండదని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. రాజయ్య(పరకాల): అధ్యక్షా, పరకాల నియోజకవర్గం చాలా వెనుకబడిన ప్రాంతం . బలహీన వర్గాలు నివశిస్తున్న ఏరియా. ఆర్ అండ్ బి టేకోవర్ చేసిన గరిమెల్లపల్లి టు మోరంచపల్లి రోడ్డు 28 కిలోమీటర్లు వుంటుంది. నాబార్డు

వాళ్లు ఆరేడు విడతలలో అడ్వాన్స్ తెప్పించి దానికి ప్రతిపాదనలు తీసుకోవడం జరిగింది. కాని మంజూరు ఇవ్వలేదు. ఆర్ అండ్ బి డిపార్టుమెంటు వారు ఈ రోడ్డును మంజూరు చేసినట్లయితే ప్రయాణీకులకు ఇబ్బంది లేకుండా వుంటుంది. బస్సులు నడిచే పరిస్థితి ఏర్పడుతుంది. కాబట్టి తప్పకుండా నాబార్డు 8వ విడతలో దీన్ని మంజూరు చేయాలని మనవి చేస్తున్నాను. అదే విధంగా బ్రిడ్జి లెవెల్ తక్కువగా వుండడం వల్ల 1996-98 వ సంవత్సరాలలో వాగు రావడం వల్ల బస్సులు, లారీ బోల్తా పడి మనుష్యులు చనిపోవడం జరిగింది. కాబట్టి నాబార్డు నుంచి దీనికి నిధులు మంజూరు చేసి హైలెవెల్ బ్రిడ్జీని టేకప్ చేయాలని కోరుతున్నాను. అదే విధంగా పంచాయితీరాజ్ డిపార్టుమెంటు వాగులపై వంతెనలకు నాబార్డుచికు చెందిన వాళ్లు ప్రతిపాదనలు కూడా పంపడం జరిగింది. కనుపర్తి చలివాగు పై బ్రిడ్జీ, అదే విధంగా నువ్వులపల్లి నుంచి నవాబుపేట వరకు బ్రిడ్జీ , అదే విధంగా రాఘవరెడ్డి పేట నుంచి టేకుమెట్ల వరకు బ్రిడ్జీ నిర్మాణం చేయించినట్లయితే వర్షా కాలంలో ప్రయాణం చేయడానికి ఇబ్బంది వుండదు, అదే విధంగా మనుష్యుల ప్రాణాలకు కూడా హాని వుండదు కాబట్టి వెంటనే టేకప్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డా. కె. రేవతీపతి(టెక్కలి)ః అధ్యక్షా, నేను అడగబోయే విషయం పంచాయితీ రాజ్ శాఖా మంత్రికి సంబంధించినది. దయచేసి పంచాయితీ రాజ్ శాఖా మంత్రి దీనిపై తన దృష్టిని సారించవలసిందిగా కోరుతున్నాను.
మ.1.20

శ్రీకాకుళం జిల్లాలో టెక్కలి, సోంపేట నియోజక వర్గాలకు సంబంధించి ఫస్టు ఫేజ్‌లో పిఎమ్‌జిఎస్‌వై స్కీము క్రింద రోడ్సు మంజూరు కాబడ్డాయి. వాటికి టెండర్సు పిలిచి రెండు సంవత్సరాలు కావచ్చింది. పిఎమ్‌జిఎస్‌వై క్రింద శాంక్షన్ అయిన పనులు ఇంతవరకు ప్రారంభం కాలేదు. కాబట్టి అది ఎందుకు డిలే అవుతుందో పరిశీలన చేసి త్వరగా పనులు చేపట్టేట్టు చర్యలు తీసుకోవాలని, దీనికి సంబంధించి పంచాయితీరాజ్ శాఖామాత్యులు తగు విధంగా స్పందించాలని కోరుతున్నాను.

శ్రీ పి.రాజ్యలక్ష్మి(సిర్పూర్)ః అధ్యక్షా, ఇది సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన విషయము. గతంలో 1995వ సంవత్సరంలో నా నియోజక వర్గంలో ఎస్‌సి కార్పోరేషన్ ద్వారా భూమి కొనుగోలు పథకం క్రింద ఎస్‌సి నిరుపేదలకు భూమి కొనివ్వడం జరిగింది. కౌటాల మండలంలో రణవెల్లి, రంగాపురం అనే గ్రామాలలో 200 ఎకరాల భూమి కొనుగోలు చేసి ఇచ్చారు. దానిలో కొంతవరకు ప్రభుత్వం ఎస్‌సి కార్పోరేషన్ ద్వారా బోరు బావులు మంజూరు చేయడం జరిగింది. కాని విద్యుత్ లైన్లు లేక అవి నిరుపయోగంగా ఉన్నాయి. మిగతా వారికి కూడా బోరు బావులు కరెంటు మీటర్లు సౌకర్యం కల్పించాలని కోరుతున్నాను. ఆభూమిని ఉపయోగంలోకి తెచ్చి వారికి మేలు చేకూర్చాలని ఆ విధంగా చర్యలు తీసుకోవాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఆర్.చెంగారెడ్డి(నగరి)ః అధ్యక్షా, మన రాష్ట్రంలో వ్యవసాయం తరువాత ఉపాధి కల్పించేది చేనేత పరిశ్రమకే. ఈ రోజు చేనేత కార్మికులు దీనావస్థలో ఉన్నారు. వారు చాలా దుర్భర పరిస్థితులలో ఉన్నారని అందరికీ తెలిసిన విషయమే. ఇటీవల కేంద్ర బడ్జెట్‌లో సెంట్రల్ ఎక్సైజ్ టాక్సు 8 శాతం, సర్‌ఛార్జ్ 15 శాతం వేయడం వల్ల చేనేత కార్మికులు ఈ రోజు రోడ్డున పడే పరిస్థితి ఉంది. వారి పరిస్థితి అంత దారుణంగా ఉందని ఈ సభ దృష్టికి తెస్తున్నాను. రెండు వేల మంది డీలర్స్ ఈ చేనేత కార్మికులు వారి వద్దకు వెళ్లి నూలు తీసుకోవాలనుకుంటే యాభై శాతం డబ్బు వారికి డిపాజిట్ కట్టాలి. ఇటీవల ఆప్కో ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం, ఆప్కోలో ఆ నిర్ణీత టైమ్ ప్రకారం డబ్బు కట్టి నూలు తీసుకోవాలని నిబంధనలు ఏర్పాటు చేయడం చా ల శోచనీయమని సభ దృష్టికి తెస్తున్నాను. చేనేత పరిశ్రమ కుటీర పరిశ్రమ అని దానికి కరెంటు ఛార్జీలు యూనిట్‌కు రు.1.80 లు ఇండస్ట్రీస్‌కు వేస్తున్నారు. ఆ విధంగా ఛార్జీలు ఎక్కువగా వసూలు చేయడం చాలా దురదృష్టకరం . ప్రభుత్వం చేనేత కార్మికుల రెస్క్యూకు రావాలని కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వంతో ఒప్పించి ఎక్సైజ్ టాక్సు, సర్‌ఛార్జీలను విరమింపచేయాలని కోరుతున్నాను. సెంట్రల్ బ్యాంక్సు నుండి వన్ టైమ్ పేమెంట్‌ను అమలు పరచి చేనేత కార్మికుల వద్ద నుండి ఏ ఇబ్బంది లేకుండా వసూలు చేయాలని

కోరుతున్నాను. వారు ఇప్పటికే ఎక్కువ వడ్డీలతో , అపరాధ వడ్డీలతో బాధ పడుతున్నారు . వారి రెస్క్యూకు వచ్చిప్రభుత్వంఅన్నివిధాలసహాయంచేయాలని కోరుతున్నాను.

డా.ఎమ్.తిప్పేస్వామి(పలమనేరు)ః అధ్యక్షా, చిత్తూరు జిల్లాలో పలమనేరులో వంద ఏళ్ల హాస్పిటల్ కూలడానికి సిద్ధంగా ఉంది. ఆ హాస్పిటల్ కడతామని ప్రభుత్వం ఇంతకుముందు హామి ఇచ్చింది. ఇప్పటివరకు కొత్త హాస్పిటల్ పని ప్రారంభం కాలేదు. ప్రభుత్వం చొరవ తీసుకొని కట్టాలని కోరుతున్నాను. గర్ల్స్ జూనియర్ కాలేజి ప్రతిపాదన గురించి గవర్నమెంట్ వద్ద పెండింగులో ఉంది. పలమనేరులో గర్ల్స్ జూనియర్ కాలేజి స్టార్ట్ చేయమని కోరుతున్నాను. బరేడుపల్లి మండంలో కైగల్‌లో లిఫ్ట్ ఇరిగేషన్ ఇస్తామని ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు. ఆ లిఫ్ట్ ఇరిగేషన్ స్టార్ట్ చేసి వేలాది ఎకరాల భూమిని సాగులోనికి తెచ్చి రైతులను ఆదుకోమని కోరుతున్నాను. బంగారుపల్లి మండలంలో నాలుగు చెరువులకు కాలువలు పెండింగులో ఉన్నాయి. వాటి గురించి ఇంతకుముందు మంత్రిగారు హామీ ఇచ్చారు. నాలుగు చెరువులు కట్టి కాలువలు పూర్తి చేయమని కోరుతున్నాను. పలమనేరులో చాలా పెద్ద డిగ్రీ కాలేజి ఉంది. భవనాలు లేక కొత్త కోర్సులు బయో టెక్నాలజీ వంటి కోర్సులు పెట్టడం లేదు. కాబట్టి వెంటనే డిగ్రీ కాలేజికి కొత్త భవనాన్ని స్టార్ట్ చేయాలని కోరుతున్నాను.

డా.ఎస్.పిచ్చిరెడ్డిః అధ్యక్షా, నాగార్జున సాగర్ రైట్ కెనాల్‌లో రెండవ జోన్‌లో ఈ సంవత్సరం ఆలస్యంగా నీరు విడుదల చేయడం జరిగింది. నా నియోజకవర్గంలో 20 వేల ఎకరాలలో చాలా ఆలస్యంగా డిసెంబర్ నెలలో వరినాట్లు వేయడం జరిగింది. నీళ్లు లేక 20 వేల ఎకరాలలో ని పైరును రైతులు నష్టపోయే పరిస్థితి ఉంది. మేజర్ ఇరిగేషన్ మంత్రిగారు మే 15 వరకు తప్పకుండా నాగార్జున సాగర్ పరిధిలో రెండవ జోన్‌కు నీళ్లు ఇవ్వాలని కోరుతున్నాను. అలాగే ప్రకాశం జిల్లా పరిధిలో డ్రింకింగ్ వాటర్‌కు చెరువులు నింపలేదు. వాటికి కూడా తప్పకుండా నీళ్లు ఇవ్వాలని కోరుతున్నాను.

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలోఉన్నారు.)

శ్రీ ఎస్.వెంకటేశ్వరరావు(తుంగతుర్తి)ః అధ్యక్షా, నల్గొండ జిల్లా తుంగతుర్తి నియోజక వర్గం చాలా వెనుకబడినది. శ్రీరాంసాగర్ రెండవ దశ నాలుగు లక్షల నలభై వేల ఎకరాలు, 284 కిలోమీటర్ల నుండి 346 కిలోమీటర్ల వరకు అంటే 63 కిలోమీటర్లు ప్రధాన కాలువ. 244 కి.మీ. నుండి 88వ కి.మీ. వరకు టెండర్లు పిలవడం జరిగింది. 288 కి.మీ. నుండి 95 కిమీ. వరకు పరిపాలన విభాగం వారి ఆమోదానికి పంపడం జరిగింది. దీనికి రు.20కోట్లు బడ్జెట్‌లో పెట్టడం జరిగింది. వాస్తవంగా ఇది రు.1200కోట్లు చిల్లర ఖర్చు పెట్టవలసిన అవసరం ఉంది. వరంగల్ జిల్లాలో శ్రీరాంసాగర్ రెండవ దశ నుండి తుంగతుర్తి వరకు మూసి వరకు 63 కి.మీ. కాలువను పూర్తి చేయడానికి ఎఐబిపి నుండి కేంద్ర ప్రభుత్వం ద్వారా ఎక్కువ మొత్తంలో నిధులను రు.250కోట్లు ఖర్చు పెట్టినట్లయితే ఈరోజు అడ్జసెంట్ ఆయకట్టు సాధ్యం అయ్యే అవకాశం ఉంది. మీ ద్వారా మేజర్ ఇరిగేషన్ మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం నుండి ఎక్కువ నిధులు తెచ్చి, శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ రెండవ దశను పూర్తి చెయ్యాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

మ.1.30

## 2002–2003 సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

**అభ్యర్థన నెం . XVI (16) – ఇంటర్మీడియట్ విద్య**
**అభ్యర్థన నెం . XVII (17) – కళాశాల విద్య**
**అభ్యర్థన నెం . XVIII (18) – ఉన్నత విద్య**
**అభ్యర్థన నెం . XV (15) – పాఠశాల విద్య**

| | | |
|---|---|---|
| అభ్యర్థన నెం . **XIX** | **(19)** – | సాంకేతిక విద్య |
| అభ్యర్థన నెం . **XX** | **(20)** – | క్రీడలు, కళ, సంస్కృతి |
| అభ్యర్థన నెం . **V** | **(05)** – | రెవెన్యూ, జిల్లా పరిపాలన |
| అభ్యర్థన నెం . **VI** | **(06)** – | స్టాంపులు, రిజిస్ట్రేషను |
| అభ్యర్థన నెం . **XXXVI** | **(36)** – | ప్రకృతి వైపరీత్యాల కారణంగా సహాయం |
| అభ్యర్థన నెం . **LIII** | **(53)** – | ప్రణాళిక, సర్వేలు, గణాంకములు |
| అభ్యర్థన నెం . **VII** | **(07)** – | ఆబ్కారీ నిర్వహణ |
| అభ్యర్థన నెం . **XXXVII** | **(37)** – | మతసంబంధ దేవాదాయాల నిర్వహణ |
| అభ్యర్థన నెం . **VIII** | **(08)** – | వాణిజ్య పన్నుల నిర్వహణ |
| అభ్యర్థన నెం . **XXXIII** | **(33)** – | అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం |
| అభ్యర్థన నెం . **XXX** | **(30)** – | సాంఘిక సంక్షేమం |
| అభ్యర్థన నెం . **XXXI** | **(31)** – | గిరిజన సంక్షేమం |
| అభ్యర్థన నెం . **XXXIV** | **(34)** – | వికలాంగుల సంక్షేమం |
| అభ్యర్థన నెం . **XXXII** | **(32)** – | వెనుకబడిన తరగతుల సంక్షేమం |
| అభ్యర్థన నెం . **XXXV** | **(35)** – | మహిళా, శిశు సంక్షేమం |
| అభ్యర్థన నెం . **XXIV** | **(24)** – | ప్రజారోగ్యం |
| అభ్యర్థన నెం . **XXVI** | **(26)** – | పట్టణాభివృద్ధి |
| అభ్యర్థన నెం . **XXVII** | **(27)** – | పురపాలన |
| అభ్యర్థన నెం . **XXV** | **(25)** – | గృహనిర్మాణం |
| అభ్యర్థన నెం . **XVIV** | **(44)** – | పంచాయితీరాజ్ |
| అభ్యర్థన నెం . **XLV** | **(45)** – | గ్రామీణాభివృద్ధి |
| అభ్యర్థన నెం . **III** | **(03)** – | న్యాయపరిపాలన |
| అభ్యర్థన నెం . **XII** | **(12)** – | హోం శాఖ |
| అభ్యర్థన నెం . **XIII** | **(13)** – | జైళ్ల నిర్వహణ |
| అభ్యర్థన నెం . **X** | **(10)** – | విత్త నిర్వహణ |
| అభ్యర్థన నెం . **XLII** | **(42)** – | అడవులు |
| అభ్యర్థన నెం . **XLIII** | **(43)** – | సహకారం |
| అభ్యర్థన నెం . **LIV** | **(54)** – | పౌరసరఫరాల నిర్వహణ |
| అభ్యర్థన నెం . **XXXVIII** | **(38)** – | వ్యవసాయం |
| అభ్యర్థన నెం . **XL** | **(40)** – | పశుసంవర్థన, పాడిపరిశ్రమాభివృద్ధి |
| అభ్యర్థన నెం . **XLI** | **(41)** – | మత్స్యాగారములు |
| అభ్యర్థన నెం . **XXXIX** | **(39)** – | ఉద్యానవనాలు |
| అభ్యర్థన నెం . **XXI** | **(21)** – | వైద్య, ఆరోగ్యములు |
| అభ్యర్థన నెం . **XXII** | **(22)** – | ప్రాథమిక ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం |
| అభ్యర్థన నెం . **XXIII** | **(23)** – | వైద్య, విద్య |
| అభ్యర్థన నెం . **L** | **(50)** – | పరిశ్రమలు |
| అభ్యర్థన నెం . **LVI** | **(56)** – | పబ్లిక్ ఎంటర్ ప్రయిజస్ |

| | | | | |
|---|---|---|---|---|
| అభ్యర్థన నెం . | XXIX | (29) | – | కార్మిక ఉపాధికల్పన |
| అభ్యర్థన నెం . | IX | (9) | – | రవాణా శాఖ నిర్వహణ |
| అభ్యర్థన నెం . | XIV | (14) | – | రోడ్లు, భవనాలు మరియు ఓడరేవులు |
| అభ్యర్థన నెం . | II | (02) | – | గవర్నరు మరియు మంత్రిమండలి |
| అభ్యర్థన నెం . | VI | (04) | – | ఎన్నికలు |
| అభ్యర్థన నెం . | XI | (11) | – | సాధారణ పరిపాలన |
| అభ్యర్థన నెం . | XXVIII | (28) | – | సమాచారం మరియు ప్రచారం |
| అభ్యర్థన నెం . | LV | (55) | – | సమాచార సాంకేతిక విజ్ఞానము మరియు కమ్యూనికేషన్లు |
| అభ్యర్థన నెం . | I | (01) | – | రాష్ట్ర శాసనమండలి |

(ఆమోదించబడినవి)

MADAM SPEAKER: Now, I put the Demands for Grants to vote. The question is:

"That the Government be granted a sum not exceeding Rs.286, 45,34,000 under Demand No.XVI (16) – Intermediate Education."

"That the Government be granted a sum not exceeding Rs.375, 91,99,000 under Demand No.XVII (17) -- Collegiate Education."

"That the Government be granted a sum not exceeding Rs.216, 41,56,000 under Demand No.XVIII (18) -- Higher Education."

"That the Government be granted a sum not exceeding Rs.3482, 37,07,000 under Demand No.XV (15) -- School Education."

"That the Government be granted a sum not exceeding Rs.88, 27,31,000 under Demand No.XIX (19) -- Technical Education."

"That the Government be granted a sum not exceeding Rs.110, 56,37,000 under Demand No.XX (20) -- Sports, Art and Culture."

"That the Government be granted a sum not exceeding Rs.290, 37,38,000 under Demand No.V (5) -- Revenue and District Administration."

"That the Government be granted a sum not exceeding Rs.43, 75,70,000 under Demand No.VI (6) -- Stamps and Registration."

"That the Government be granted a sum not exceeding Rs.169, 93,00,000 under Demand No.XXXVI (36) -- Relief on Account of Natural Calamities."

"That the Government be granted a sum not exceeding Rs.244, 98,41,000 under Demand No.LIII(53) -- Planning, Surveys and Statistics."

"That the Government be granted a sum not exceeding Rs.106, 33,49,000 under Demand No.VII (7) -- Excise Administration."

“That the Government be granted a sum not exceeding Rs.17, 27,47,000 under Demand No.XXXVII (37) -- Administration of Religious Endowments.”

“That the Government be granted a sum not exceeding Rs.197, 88,95,000 under Demand No.VIII (8) -- Commercial Taxes Administration.”

“That the Government be granted a sum not exceeding Rs.36, 61,35,000 under Demand No.XXXIII (33) -- Minorities Welfare.”

“That the Government be granted a sum not exceeding Rs.642, 75,37,000 under Demand No.XXX (30) -- Social Welfare.”

“That the Government be granted a sum not exceeding Rs.412, 51,96,000 under Demand No.XXXI (31) -- Tribal Welfare.”

“That the Government be granted a sum not exceeding Rs.21, 68,35,000 under Demand No.XXXIV (34) -- Disabled Welfare.”

“That the Government be granted a sum not exceeding Rs.256, 86,32,000 under Demand No.XXXII (32) -- Backward Classes Welfare.”

“That the Government be granted a sum not exceeding Rs.394, 73,37,000 under Demand No.XXXV (35) -- Women and Child Welfare.”

“That the Government be granted a sum not exceeding Rs.163, 78,43,000 under Demand No.XXIV (24) -- Public Health.”

“That the Government be granted a sum not exceeding Rs.434, 30,13,000 under Demand No.XXVI (26) -- Urban Development.”

“That the Government be granted a sum not exceeding Rs.127, 80,46,000 under Demand No.XXVII (27) -- Municipal Administration.”

“That the Government be granted a sum not exceeding Rs.522, 54,29,000 under Demand No.XXV (25) -- Housing.”

“That the Government be granted a sum not exceeding Rs.2221, 78,38,000 under Demand No.XLIV (44) -- Panchayat Raj.”

“That the Government be granted a sum not exceeding Rs.319, 51,95,000 under Demand No.XLV (45) -- Rural Development.”

“That the Government be granted a sum not exceeding Rs.186, 80,77,000 under Demand No.III (3) -- Administration of Justice.”

“That the Government be granted a sum not exceeding Rs.1254, 34,73,000 under Demand No.XII (12) -- Home Department.”

“That the Government be granted a sum not exceeding Rs.78, 34,88,000 under Demand No.XIII (13) -- Jails Administration.”

“That the Government be granted a sum not exceeding Rs.3266, 30,51,000 under Demand No.X (10) -- Fiscal Administration.”

“That the Government be granted a sum not exceeding Rs.262, 16,09,000 under Demand No.XLII (42) -- Forests.”

“That the Government be granted a sum not exceeding Rs.92, 94,36,000 under Demand No.XLIII (43) -- Cooperation.”

“That the Government be granted a sum not exceeding Rs.591, 88,88,000 under Demand No.LIV (54) -- Civil Supplies Administration.”

“That the Government be granted a sum not exceeding Rs.448, 37,06,000 under Demand No.XXXVIII (38) -- Agriculture.”

“That the Government be granted a sum not exceeding Rs.171, 18,57,000 under Demand No.XL (40) -- Animal Husbandry and Dairy Development.”

“That the Government be granted a sum not exceeding Rs.26, 74,19,000 under Demand No.XLI (41) -- Fisheries.”

“That the Government be granted a sum not exceeding Rs.48, 78,06,000 under Demand No.XXXIX (39) -- Horticulture.”

“That the Government be granted a sum not exceeding Rs.296, 06,28,000 under Demand No.XXI (21) -- Medical and Health.”

“That the Government be granted a sum not exceeding Rs.970, 30,38,000 under Demand No.XXII (22) -- Primary Health and Family Welfare.”

“That the Government be granted a sum not exceeding Rs.282, 65,88,000 under Demand No.XXIII (23) -- Medical Education.”

“That the Government be granted a sum not exceeding Rs.237, 60,79,000 under Demand No.L (50) -- Industries.”

“That the Government be granted a sum not exceeding Rs.80, 72,49,000 under Demand No.LVI (56) -- Public Enterprises.”

“That the Government be granted a sum not exceeding Rs.74, 03,36,000 under Demand No.XXIX (29) -- Labour and Employment.”

“That the Government be granted a sum not exceeding Rs.126, 34,78,000 under Demand No.IX (9) -- Transport Administration.”

“That the Government be granted a sum not exceeding Rs.1697, 68,17,000 under Demand No.XIV (14) -- Roads, Buildings and Ports.”

“That the Government be granted a sum not exceeding Rs.9, 33,91,000 under Demand No.II (2) -- Governor and Council of Ministers.”

“That the Government be granted a sum not exceeding Rs.5, 96,46,000 under Demand No.IV (4) -- Elections.”

“That the Government be granted a sum not exceeding Rs.94, 91,67,000 under Demand No.XI (11) -- General Administration.”

“That the Government be granted a sum not exceeding Rs.45, 07,83,000 under Demand No.XXVIII (28) -- Information and Publicity.”

"That the Government be granted a sum not exceeding Rs.54, 83,22,000 under Demand No.LV (55) -- Information Technology and Communications."

"That the Government be granted a sum not exceeding Rs.29, 94,56,000 under Demand No.I (1) -- State Legislature.

(PAUSE)

The motion was adopted and the Demands were granted.

## 2001-2002 సం . నకు వ్యయపు అనుబంధ అంచనాలు

MADAM SPEAKER: The question is:

" That the Government be granted a sum not exceeding Rs.1183, 85,38,000 for further expenditure in the year 2001-2002 as per the Heads of Demands shown in the Notice dt.23rd March, 2002." (Annexure-1)

(PAUSE)

The motion was adopted and the Supplementary Estimates of expenditure were granted.
మ.1.40

## ప్రకటనలు

## 1. ప్రభుత్వ లెక్కల కమిటీకి (2002-2003) ఎన్నికైన సభ్యుల గురించి

MADAM SPEAKER: I am to announce to the House that the following Members are declared to have been duly elected as Members of the Committee on Public Accounts for the year 2002-2003:

01 Sri P. Kista Reddy
02 Sri G. Butchaiah Chowdary
03 Dr. (Smt.) S. Aruna
04 Sri G. Sambasiva Rao
05 Sri J. Babaji Rao
06 Sri J. Venkata Appa ao
07 Dr. (Smt.) P. Subhadra
08 Sri Sankineni Venkateswar Rao
09 Sri N. Prasanna Kumar Reddy
10 Sri R. Sainath Gowd
11 Sri Ponnala Laxmaiah
12 Dr. M.V. Mysoora Reddy
13 Sri Anam Vivekananda Reddy
14 Dr. M. Thippeswamy
15 Sri K. Hari Babu

Under Rule 178 (1) of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I hereby nominate Sri P. Kista Reddy to be the Chairman of the Committee on Public Accounts.

## 2. అంచనాల కమిటీకి (2002-2003) ఎన్నికైన సభ్యుల గురించి

MADAM SPEAKER: I am to announce to the House that the following Members are declared to have been duly elected as Members of the Committee on Estimates for the year 2002-2003:

01 Sri C. Muthyam Reddy
02 Sri K. Mohan Rao
03 Sri P. Chalapathi Rao
04 Sri Kondabala Koteswara Rao
05 Sri N. Swamy Das
06 Sri Boda Janardhan
07 Sri Sreeram Bhadraiah
08 Smt. R. Shoba
09 Sri S. Raghurami Reddy
10 Dr. S. Pitchi Reddy
11 Sri K. Satyanarayana Goud
12 Sri T. Sanyasi Appala Naidu
13 Sri B. Narayana Reddy
14 Sri D. Nagender
15 Sri M. Dharma Rao

Under Rule 178 (1) of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I hereby nominate Sri C. Muthyam Reddy to be the Chairman of the Committee on Estimates.

## 3.ప్రభుత్వ రంగసంస్థల కమిటీకి (2002-2003) ఎన్నికైన సభ్యుల గురించి

MADAM SPEAKER: I am to announce to the House that the following Members are declared to have been duly elected as Members of the Committee on Public Undertakings for the year 2002-2003:

01 Sri Reddi Satyanarayana
02 Smt. P. Bapanamma
03 Dr. P. Rama Rao
04 Sri Allu Venkata Satyanarayana
05 Sri P. Babumohan
06 Sri Y. Yella Reddy
07 Sri E. Peddi Reddy
08 Sri Byreddy Rajasekhara Reddy
09 Dr. D. Sivaram
10 Sri J. Rathnakar Rao
11 Sri Pinnamaneni Venkateswara Rao
12 Sri M. Hanumantha Rao
13 Sri Challa Ramakrishna Reddy
14 Sri Dospati Gopal
15 Sri G. Ramakrishna Reddy

Under Rule 178 (1) of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I hereby nominate Sri Reddi Satyanarayana to be the Chairman of the Committee on Public Undertakings.

The House is adjourned to meet at 8.30 a.m., on $30^{th}$ March, 2002.

(Then the House adjourned at 1.43 p.m. to meet again at 8.30 a.m., on Saturday, the $30^{th}$ March, 2002)

* * *